బుధవారం 4 నవంబరు 2026

https://www.telugudesam.org

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



ప్రజా నమ్మకానికి నిదర్శనమే..

**ఈ విజయం**

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా

- వివరాలు 4 లో..

## మున్సిపోల్స్‌లో కూటమికే పట్టం

### సంక్షేమ పాలనకు జైకొట్టిన రాష్ట్ర ప్రజలు

### కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో కూటమి అభ్యర్థుల విజయకేతనం - సంబరాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు



రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనకు ప్రజలు మరోసారి పట్టంకట్టారు. 'పుర' పోరులో టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు విజయధ్వంకా మోగించారు. 13 కార్పొరేషన్లు, 87 మున్సిపాలిటీలు/నగర పంచాయతీలకు ఈ నెల ఒకటో తేదీన ఎన్నికలు జరగ్గా మంగళవారం ఓట్ల కౌంటింగ్ ప్రక్రియ చేపట్టారు. తొలుత పోస్టల్ బ్యాలెట్‌లు లెక్కించగా తిరుగులేని ఆధిక్యం లభించింది. 90శాతం స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయబావుటా ఎగురవేశారు. ప్రజలు ప్రతిపక్ష వైసీపీని తుక్కు తుక్కు చేసి ఫ్యాన్ రెక్కలు విరగ్గొట్టారు.

అమరావతి (చైతన్యరథం): పురపాలక సంస్థల ఎన్నికల ఫలితాలు కూటమి ప్రభుత్వంపై ప్రజలకున్న అచంచలమైన విశ్వాసానికి ప్రతీకగా నిలిచాయి. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్ కలిసికట్టుగా చేస్తున్న నిరంతర కృషికి ప్రజలు జై కొట్టారు. కూటమి ప్రభుత్వ రెండున్నరేళ్ల పాలనను ప్రజలు 'హాఫ్ ఇయర్లీ పరీక్షలు'గా భావించి అపూర్వ తీర్పునిచ్చారు. పట్టణ సంస్థల ఎన్నికల్లో కూటమి తరపున బరిలో నిలిచిన అభ్యర్థులను గెలిపించి ఆశీర్వదించారు. ప్రతిపక్ష వైసీపీ అభ్యర్థులను చావుదెబ్బ కొట్టారు. కోస్తాంధ్రలో కూటమి ప్రభంజనం సృష్టించింది. అన్ని కార్పొరేషన్, మున్సిపాలిటీలను క్లీన్ స్వీప్ చేసింది. అత్యధిక డివిజన్లు, వార్డుల్లో కూటమి విజయధ్వంకా మోగించింది. వైసీపీ కనీస పోటీ ఇవ్వలేక పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. వైసీపీ అధినేత జగన్ అడ్డా అయిన కడప జిల్లాలో అధిక మున్సిపాలిటీలను టీడీపీ, బీజేపీ కైవసం చేసుకున్నాయి. ఆయన సొంత నియోజకవర్గం పులివెందుల మున్సిపల్ చైర్‌పర్సన్ పీఠాన్ని టీడీపీ దక్కించుకుంది. జగన్ పిన్ని వైఎస్ ప్రమీలపై టీడీపీ అభ్యర్థి గీతాకుమారి 13,875 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. రాష్ట్రంలోని 90శాతం పైగా స్థానాల్లో ఘన విజయం సాధించడంతో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు.




## తుఫాన్ల సహాయ చర్యల్లో టీమ్ స్పిరిట్‌తో పనిచేశాం

- దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను 4-5 రోజుల్లోనే గాడినపెట్టాం
- ప్రకృతి విపత్తులను తట్టుకునేలా శాశ్వత పరిష్కారాలపై అధ్యయనం
- తుఫాన్లలో ప్రజల ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేశాం
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- అర్నబ్, మురసు తుఫాన్ల సహాయక చర్యలపై ఆర్టీజీఎస్‌లో మీడియా సమావేశం

2

*వరుసగా విరుచుకుపడిన 'అర్నబ్', 'మురసు' తుఫాన్ల సహాయ చర్యల్లో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం టీమ్ స్పిరిట్‌తో పని చేసిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. మంగళవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకుంటూ క్షేత్రస్థాయి సిబ్బంది అంకితభావంతో పనిచేయడం వల్లే పెద్ద ఎత్తున ప్రాణ నష్టాన్ని నివారించగలిగామని తెలిపారు. దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను 4-5 రోజుల్లోనే గాడినపెట్టామన్నారు. ప్రకృతి విపత్తులను తట్టుకునేలా శాశ్వత పరిష్కారాలపై అధ్యయనం చేస్తున్నామన్నారు. తీవ్ర తుఫాను వేళ ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచిన అధికారులు, సిబ్బంది కృషిని సీఎం కొనియాడారు.*




## జగన్ విధ్వంసానికి ప్రజలు ఓటుతో సమాధానం

- స్థానిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి ప్రజల బ్రహ్మరథం
- 90 శాతానికి పైగా మున్సిపాలిటీల్లో కూటమి అభ్యర్థుల విజయం
- అరాచక పాలనకు, ప్రజాస్వామ్య పాలనకు ఇదే తేడా
- ఈవీఎంలపై నెపం వేయడం మాని ప్రజాతీర్పును అంగీకరించాలి

5

- వైసీపీకి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హితవు



## మరింత అంకితభావంతో పనిచేస్తాం

### మున్సిపల్ ఎన్నికల్లో విజయంపై మంత్రి లోకేష్

### విజేతలకు 'ఎక్స్' వేదికగా అభినందనలు



అమరావతి (చైతన్యరథం): 'మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గెలుపుగా మాత్రమే కాకుండా మాపై ఉంచిన మరింత పెద్ద బాధ్యతగా భావిస్తున్నాం. రెండున్నరేళ్లుగా ప్రజా ప్రభుత్వం సుపరిపాలనకు ప్రజలు అందించిన ఆశీర్వాదంగా ఈ తీర్పును స్వీకరిస్తున్నాం. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన తెలుగు దేశం, జనసేన, బీజేపీ అభ్యర్థులందరికీ హృదయపూర్వక అభినందనలు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమష్టిగా చేసిన కృషికి ప్రత్యేక ధన్యవాదాలు. మున్సిపల్ ఎన్నికలు ముగిశాయి. ఇక అందరి దృష్టి ప్రజా సేవపైనే ఉండాలి. గెలిచిన ప్రతి ప్రజాప్రతినిధి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సేవలందించాలి. ప్రజలు మనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే మన ముందున్న అసలైన బాధ్యత. ఈ తీర్పు మరింత వినయంతో, మరింత బాధ్యతతో పని చేయాలనే సంకల్పాన్ని ఇచ్చింది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరింత అంకితభావంతో పనిచేస్తాం. ప్రజా సేవ, రాష్ట్ర ప్రగతి ప్రజా ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం.' అని మున్సిపల్ ఎన్నికల్లో కూటమి విజయం వేళ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 'ఎక్స్' వేదికగా స్పందించారు.



## తుఫాన్ల సహాయ చర్యల్లో

# టీమ్ స్పిరిట్‌తో పనిచేశాం

- దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను 4-5 రోజుల్లోనే గాడినపెట్టాం
- తుఫాన్లు, కరవుపై ఒకేసారి కేంద్ర బృందాలు రాష్ట్రంలో పర్యటిస్తున్నాయి
- ప్రకృతి విపత్తులను తట్టుకునేలా శాశ్వత పరిష్కారాలపై అధ్యయనం
- తుఫాన్లలో ప్రజల ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేశాం
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- అర్నబ్, మురసు తుఫాన్ల సహాయక చర్యలపై ఆర్టీజీఎస్‌లో మీడియా సమావేశం



అమరావతి (చైతన్యరథం): వరుసగా విరుచుకుపడిన అర్నబ్, మురసు తుఫాన్లలో ప్రాణనష్టాన్ని నివారిస్తూ ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంతగా తగ్గించేందుకు ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పని చేసిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మంగళవారం ఆయన సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు. వరుస తుఫాన్లపై ప్రభుత్వ యంత్రాంగం చేపట్టిన చర్యలను మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... తుఫాన్ల సమయంలో ప్రభుత్వంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది రాత్రిపగలు అలుపు లేకుండా పని చేశారని ప్రశంసించారు. ముఖ్యంగా ప్రభావిత జిల్లాల కలెక్టర్లు టీమ్ లీడర్లుగా వ్యవహరించి సహాయక చర్యలను సమర్థంగా సమన్వయం చేశారని కొనియాడారు. ముఖ్యమంత్రి మొదలుకుని స్వర్ణ వార్డు, స్వర్ణ గ్రామ సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ టీమ్ స్పిరిట్‌తో పని చేశారని పేర్కొన్నారు. అధికార యంత్రాంగం, ప్రజల సహకారంతోనే సహాయక చర్యలను సమర్థంగా నిర్వహించగలిగామని సీఎం చెప్పారు. ప్రజల ప్రాణాలను కాపాడటం, ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులను త్వరగా పునరుద్ధరించడమే లక్ష్యంగా అందరం సమష్టిగా కృషి చేశామని తెలిపారు. విపత్తు సమయంలో ప్రజల కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. విపత్తు నిర్వహణలో రక్షణ, సహాయక చర్యలు, పునరావాసం అనే మూడు అంశాలకు అత్యంత ప్రాధాన్యమిచ్చామని చెప్పారు. తుఫాన్ల గమనాన్ని, గాలుల వేగాన్ని, వర్షపాత అంచనాలను నిరంతరం విశ్లేషిస్తూ ముందస్తు ప్రణాళికతో వ్యవహరించామని వెల్లడించారు. ఆర్టీజీఎస్ ద్వారా క్షేత్ర స్థాయిలో యంత్రాంగానికి ఎప్పటికప్పుడు కచ్చితమైన సమాచారాన్ని చేరవేశామని, అవేర్ వ్యవస్థ ద్వారా అందిన డేటాను విశ్లేషించి నిర్ణయాలు తీసుకున్నామని ముఖ్యమంత్రి వివరించారు. గాలుల వేగం, వర్షపాతం, వరద నిర్వహణ, నీటి మళ్లింపు తదితర అంశాలపై చేసిన అంచనాలు క్షేత్రస్థాయి వాస్తవాలతో పోల్చినప్పుడు 90శాతం వరకు సరైనవిగా తేలాయని పేర్కొన్నారు. ముంపు గ్రామాలు, తుఫాను ప్రభావిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైన సహాయక సిబ్బంది, పరికరాలను అక్కడ మోహరించడంతో సహాయక చర్యలను వేగంగా చేపట్టగలిగామని సీఎం చంద్రబాబు తెలిపారు.

### 20 రోజులు పట్టే పనిని నాలుగైదు రోజుల్లోనే పూర్తి చేశాం

తుఫాన్ల కారణంగా వివిధ జిల్లాల్లో విద్యుత్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టి కేవలం 4-5 రోజుల్లోనే సరఫరాను చాలా వరకు పునరుద్ధరించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. సుమారు 31 వేల విద్యుత్ స్తంభాలు కూలిపోగా 4,095 గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని, 548 సబ్‌స్టేషన్ల పరిధిలో సరఫరా నిలిచిపోయిందని తెలిపారు. ఇంత భారీగా దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను పూర్తిస్థాయిలో గాడిలో పెట్టేందుకు సాధారణంగా కనీసం 20 రోజుల సమయం పట్టేదని, అయితే పక్కా ప్రణాళిక, సమన్వయం, సిబ్బంది అంకితభావంతో నాలుగైదు రోజుల్లోనే పునరుద్ధరణ సాధ్యమైందని సీఎం చంద్రబాబు వివరించారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల నుంచి క్షేత్ర స్థాయి సిబ్బంది వరకు అందరూ నిరంతరం పని చేశారని చెప్పారు. భారీ వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా చెట్లను తొలగిస్తూ, కూలిన స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారని, స్తంభాలు పాతేందుకు పెద్ద సంఖ్యలో డ్రిల్లింగ్ యంత్రాలను వినియోగించామని తెలిపారు. ఆక్వా చెరువుల్లోనూ విద్యుత్ స్తంభాలు కూలిపోయాయని, వేలాది చెట్లు నేలకొరిగినా సిబ్బంది వర్షంలోనే వాటిని తొలగించి పునరుద్ధరణ పనులు కొనసాగించారని పేర్కొన్నారు. విద్యుత్ సిబ్బంది ప్రాణాలకు తెగించి పనిచేసి సరఫరాను త్వరగా పునరుద్ధరించారని ముఖ్యమంత్రి అభినందించారు.

### 5వేల మంది గర్భిణుల తరలింపు... 1,029 కాన్పులు

తుఫాన్ల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడటంతో పాటు వారికి అవసరమైన నిత్యావసర వస్తువులు, వైద్య సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టామని సీఎం చంద్రబాబు తెలిపారు. తుఫాను ప్రభావిత ప్రాంతాలకు చెందిన సుమారు 5 వేల మంది గర్భిణులను ముందుగానే గుర్తించి ఆస్పత్రులకు తరలించామని వెల్లడించారు. ఈ వారం రోజుల్లోనే 1,029 మంది గర్భిణులకు ప్రసవాలు జరిగాయని వివరించారు. గర్భిణులు, నవజాత శిశువుల ఆరోగ్య భద్రతకు అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించామని చెప్పారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు అంబులెన్సులు, అత్యవసర మందులు, పాము కాటు నివారణకు అవసరమైన యాంటీ స్నేక్ వెనమ్‌ను అందుబాటులో ఉంచామని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరాకు చర్యలు చేపట్టామని, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు. 17 జిల్లాల్లోని 19,265 రేషన్ దుకాణాల్లో రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందుబాటులో ఉంచినట్టు సీఎం చంద్రబాబు తెలిపారు.

### పొరుగు రాష్ట్రాలు, కేంద్రం సహకారం తీసుకున్నాం

విద్యుత్ పునరుద్ధరణతో పాటు ఇతర సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు పొరుగు రాష్ట్రాల సహకారం తీసుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. గతంలో ఒడిశాలో తుఫాను సహాయక చర్యల కోసం మన రాష్ట్రం నుంచి సిబ్బందిని పంపిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో తమిళనాడు, కర్ణాటక ముఖ్యమంత్రులతో పాటు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో మాట్లాడి అదనపు సిబ్బందిని పంపాలని కోరినట్టు వెల్లడించారు. రాష్ట్రంలో పరిస్థితిని కేంద్రానికి ఎప్పటికప్పుడు వివరించామని... కేంద్ర హోం మంత్రి అమిత్ షాతోనూ మాట్లాడగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారని సీఎం చంద్రబాబు తెలిపారు. కేంద్ర బృందాలు రాష్ట్రానికి వచ్చి నష్టాన్ని అంచనా వేశాయని... అర్నబ్ తుఫాను నష్టంపై రూ.4,526 కోట్లతో మధ్యంతర నివేదికను కేంద్రానికి పంపినట్టు చెప్పారు. పూర్తిస్థాయి నివేదికను త్వరలో అందజేస్తామని వెల్లడించారు. అర్నబ్ తుఫాను కారణంగా 3.52 లక్షల హెక్టార్లలో వ్యవసాయ పంటలు, 23,211 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని వివరించారు. మురసు తుఫాను నష్టంపై కూడా ప్రాథమిక అంచనాలు సిద్ధం చేస్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు.

### 11 టీఎంసీల నీరు రిజర్వాయర్లకు, 25 టీఎంసీలు చెరువుల్లోకి...

ఒకవైపు తుఫాన్లు, మరోవైపు ఎల్‌నినో ప్రభావం రాష్ట్రాన్ని ఇబ్బంది పెడుతున్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. తుఫాన్ల ద్వారా వచ్చిన నీటిని వృథా కాకుండా భద్రపరిచేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. చెరువులకు గండ్లు పడకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, వచ్చిన నీటిని అవసరమైన ప్రాంతాలకు మళ్లించామని చెప్పారు. ఈ రెండు తుఫాన్ల ద్వారా వచ్చిన నీటిలో 11 టీఎంసీలను రిజర్వాయర్లకు మళ్లించగలిగామని, మైనర్ ఇరిగేషన్ చెరువుల్లో మరో 25 టీఎంసీల నీటిని నిల్వ చేయగలిగామని సీఎం వెల్లడించారు. రెండుసార్లు తుఫాన్లు వచ్చినప్పటికీ రాష్ట్రంలో ఇంకా 28శాతం లోటు వర్షపాతం ఉందని... ముఖ్యంగా రాయలసీమలో వర్షాభావ పరిస్థితులు కొనసాగుతున్నాయని తెలిపారు. తీర ప్రాంతం తుఫాన్లతో ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, రాయలసీమ కరవుతో సతమతం అవుతోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ పరిస్థితులకు శాశ్వత పరిష్కారం చూపాలంటే పోలవరం సహా ప్రాధాన్య మున్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఏవీఎస్ రెడ్డితో మాన్యువల్ రూపొందించామని, హుద్‌హుద్ తుఫాను సమయంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టక్కర్‌తో విపత్తు నిర్వహణ మాన్యువల్ తయారు చేయించామని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. తుఫాన్లపై ఓ మాన్యువల్‌ను రూపొందించి అమలు చేస్తామని తెలిపారు. ఇప్పుడు అర్నబ్ తుఫాను నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందం పర్యటిస్తుండగా... ఎల్‌నినో పరిస్థితులను అంచనా వేసేందుకు మరో బృందం క్షేత్ర స్థాయిలో పరిశీలనలు జరుపుతోందన్నారు. ఈ బృందాలు పర్యటిస్తున్న సమయంలోనే మురసు తుఫాను ముప్పు రావడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోందన్నారు. ఒక రాష్ట్రం ఒకేసారి ఇన్ని విపత్తులను ఎదుర్కోవడం ఇదే తొలిసారని, తాను కూడా ఇలాంటి పరిస్థితిని ఎప్పుడూ చూడలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

### అధ్యయనం... ప్రత్యామ్నాయం... శాశ్వత పరిష్కారం

తుఫాన్ల సమయంలో ఎదురైన అనుభవాలను సమగ్రంగా విశ్లేషించి భవిష్యత్తులో నష్టాలను తగ్గించే శాశ్వత పరిష్కారాలపై దృష్టిసారిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈదురుగాలులను తట్టుకునేలా విద్యుత్ స్తంభాల నిర్మాణంలో మార్పులు చేయాలా? లేక ప్రత్యామ్నాయ సాంకేతిక పరిష్కారాలను అనుసరించాలా? అన్నది పరిశీలిస్తున్నామని చెప్పారు. తుఫాన్ల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని పంటల సాగు సీజనులో మార్పులు చేయాలా? ప్రకృతి విపత్తులను తట్టుకోగలిగే ప్రత్యామ్నాయ వంగడాలను ప్రోత్సహించాలా? అన్న అంశాలను వ్యవసాయ నిపుణులతో చర్చిస్తామని తెలిపారు. ఈసారి రైతులందరికీ పంటల బీమా చేయించామని, బీమాతో పాటు ఇన్‌పుట్ సబ్సిడీ కూడా అందుబాటులోకి వస్తే రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు. తుఫాన్లు సహా ఎలాంటి విపత్తులు వచ్చినా రైతులు నష్టపోకుండా ఉండేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.




# ఇన్‌పుట్ సబ్సిడీ-పంటల బీమాతో పెట్టుబడికి రక్షణ

- **అన్నదాతలు ముందుకొచ్చేలా వ్యవసాయ శాఖ చొరవ చూపాలి**
- **అధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు**

అమరావతి (చైతన్యరథం): భవిష్యత్తులో ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఏ ఒక్క రైతు, కౌలుదారు నష్టపోకుండా బీమా రక్షణ కవచంలా నిలిచేలా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించారు. పంటల బీమాపై అవగాహన సదస్సులు నిర్వహించి క్షేత్రస్థాయిలో స్పష్టమైన మార్గదర్శకాలు అందించాలన్నారు. మంగళవారం ఆయన సచివాలయం నుంచి పంటల బీమాపై వ్యవసాయ శాఖ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... 'ఈ సీజన్‌లో అర్నబ్, మురసు తుఫాన్లు వెంటవెంటనే ప్రభావం చూపినప్పటికీ ఎదుర్కొనేందుకు అన్ని విధాలా చర్యలు చేపట్టాం. అయితే వ్యవసాయ రంగానికి తుఫాన్ల వల్ల ఎక్కువ నష్టం వాటిల్లింది. ఈ ఏడాది ఖరీఫ్‌కు సంబంధించి 22 రకాల పంటలను బీమాకు నోటిపై చేశాం. ఇందులో 15 పంటలకు దిగుబడి ఆధారిత బీమా, మరో 7 పంటలకు వాతావరణ ఆధారిత బీమా అమలు చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా తీసుకున్న చర్యల ఫలితంగా పంటల బీమాలో రైతుల నమోదు గణనీయంగా పెరిగింది. పంటల బీమా కల్పించడంలో దేశంలో ఆంధ్రప్రదేశ్ 6వ స్థానంలో ఉంది. ఈసారి 17.07 లక్షల మంది రైతులు సాగు చేసిన పంటలకు బీమా కల్పించాం. బీమా చేయించిన మొత్తం విస్తీర్ణంలో వరి, కందులు, వేరుశనగ, పత్తి, మిరప, మొక్కజొన్న పంటల వాటా 90 శాతంగా ఉంది. వరి పంట సాగు విస్తీర్ణంలో అధిక భాగం తుఫాను ప్రభావిత 16 జిల్లాల్లోనే ఉంది. క్లస్టర్ల వారీగా వివిధ బీమా కంపెనీలకు పంటల బీమా బాధ్యతలను అప్పగిస్తున్నాం. పంటల దిగుబడి ఆధారంగా బీమా పరిహారం నిర్ణయించే విధానాన్ని ఏర్పాటు చేస్తున్నాం. తుఫాన్ల సమయంలో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తున్నాం. పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ రెండూ అందితేనే రైతులకు పెట్టుబడి తిరిగి రావడంతో పాటు ఆర్థిక భద్రత కలుగుతుంది. బీమా ప్రీమియం చెల్లించిన వారికి పరిహారం అందేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి. ఏ ఒక్కరికీ నష్టం జరగకూడదు. బీమా కంపెనీలు కూడా పారదర్శకంగా, నిజాయితీగా పనిచేయాలి.' అన్నారు.

### నెలాఖరుకల్లా సీసీఈల ఏర్పాటు

'పంటల బీమా అందకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది. మొత్తం 30,286



సీసీఈలు ఏర్పాటు చేయాల్సి ఉంది. వీటిని నవంబరు నాటికి అందుబాటులోకి తీసుకురావాలి. రాష్ట్రంలో రెండేళ్లకోసారి, కొన్నిసార్లు ఐదేళ్లకోసారి తుఫాన్లు సంభవిస్తున్నాయి. వీటి కారణంగా రైతులు పెట్టిన పెట్టుబడిని కూడా తిరిగి పొందలేకపోతున్నారు. రైతులకు పెట్టుబడి తిరిగి వచ్చేలా భరోసా కల్పిస్తే నష్టాల నుంచి బయటపడగలుగుతారు. ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమాను సమన్వయం చేస్తే రైతులకు పూర్తిస్థాయిలో మేలు జరుగుతుంది. రైతుల్లో పంటల బీమాపై అవగాహన, ఆమోదం కల్పించగలిగితే వారు బీమా ప్రీమియం చెల్లించేందుకు ముందుకొస్తారు. తద్వారా వారికి ఆర్థిక భద్రత కలుగుతుంది. ఈ నెలలోనే అన్ని అవగాహన కార్యక్రమాలను పూర్తి చేయాలి. 'అన్నదాత సుఖీభవ' పథకం కింద ఇస్తున్న రూ.20వేలు ఎంతలా ఉపయోగపడుతుందో... బీమా కూడా రైతును ఆదుకోవడంలో అంతలా దోహదపడుతుంది.' అని ముఖ్యమంత్రి చెప్పారు.

### అగ్రి యాప్‌తో విస్తృత ప్రయోజనాలు

'రాష్ట్రంలో 47 లక్షల మంది రైతులు ఉంటే.. 20 లక్షల మంది అగ్రి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. 10 లక్షల మంది నిత్యం వినియోగిస్తున్నారు. యాప్ ద్వారా అన్ని రకాల సేవలు అందుతున్నాయి. దీనిని మరింత వినియోగించుకోవాలి. యాప్ ఆధారంగానే పంటల రుణాలు అందించే విధానం ఉండాలి. పంట నష్టానికి సంబంధించిన వివరాలన్నింటినీ అగ్రి యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. వ్యవసాయ అధికారులపై గురుతర బాధ్యత ఉంది. ఎన్నికలు ఉన్నప్పటికీ రైతులకు సంబంధించిన ఈ పనులపైనే దృష్టి సారిస్తున్నాం. నమ్ముకున్న రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యోగులు అద్భుతంగా పని చేస్తున్నారు... వారిని అభినందిస్తున్నాను. బీమా విషయంలోనూ సమర్థత చాటుకోవాలి.' అని సీఎం సూచించారు.

## కూటమి ప్రభుత్వ సుపరిపాలనకు ప్రజలు అండగా నిలిచారు

### పట్టణ ప్రాంత స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై సీఎం చంద్రబాబు స్పందన



అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనకు స్థానిక ఎన్నికల్లో ప్రజలు తమ తీర్పు ద్వారా మద్దతు తెలిపారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. మంగళవారం వెలువడిన మున్సిపోల్స్ ఫలితాలపై ఆయన మీడియా సమావేశంలో స్పందించారు. అనునిత్యం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు, వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని గుర్తించే ప్రజలు కూటమికి అండగా నిలిచారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తోందనే నమ్మకం, విశ్వాసం ప్రజల్లో ఉందని అందుకే పట్టణ ప్రాంత స్థానిక ఎన్నికల్లో ప్రజల మద్దతు లభించిందని చెప్పారు. ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగానే పాలన సాగిస్తున్నామని స్పష్టం చేశారు. రాజకీయాలా? ప్రజా సమస్యల పరిష్కారమా? అని నిర్ణయించుకోవాల్సి వస్తే తాను సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యమిస్తానని సీఎం స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ప్రజలకు సేవలందించే క్రమంలో ఎక్కడైనా పొరపాట్లు జరిగితే వాటిని గుర్తించి సరిదిద్దుకుంటున్నామని, ప్రజలు మెచ్చే పాలన అందించడంతో పాటు వారి ఇబ్బందులను తొలగించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేశామని చంద్రబాబు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులను చేపడుతున్నామని, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీటిని అందించామని గుర్తు చేశారు. అమరావతి నిర్మాణ పనులను పరుగులు పెట్టిస్తున్నామని చెప్పారు. గత పాలకులు రోడ్లను ధ్వంసం చేస్తే... తమ ప్రభుత్వం తిరిగి రోడ్ల నిర్మాణం చేపట్టి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తోందని వివరించారు. రాష్ట్రంలో అన్ని సమస్యలూ పరిష్కారమైపోయాయని తాము చెప్పట్లేదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గత పాలకుల నుంచి వారసత్వంగా వచ్చిన అనేక సమస్యలు ఇంకా ఉన్నాయని, వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని చెప్పారు. రాజకీయ పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రభుత్వం ప్రజలందరికీ సేవలు అందిస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు. గుడ్ పాలిటిక్స్... గుడ్ గవర్నెన్స్... ఇదే తన విధానమని చెప్పారు. ప్రజలకు మంచి చేస్తే.. ప్రజలే తమకు అండగా నిలుస్తారనేది తన నమ్మకమన్నారు. ఇదే విధంగా కూటమిని ప్రజలు ఆశీర్వదించాలని, ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, వారి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## అప్రమత్తంగా ఉండండి

### తుఫాను ప్రభావిత 12 జిల్లాల కలెక్టర్లతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

అమరావతి (చైతన్యరథం): వరుసగా సంభవించిన 'అర్నబ్', 'మురసు' తుఫాను ల ధాటికి ప్రభావితమైన 12జిల్లాల కలె క్టర్లు, యంత్రాంగం, సిబ్బందితో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించా రు. గడిచిన వారం రోజులుగా రాత్రింబ వళ్లు శ్రమిస్తూ సహాయక చర్యల్లో పాలు పంచుకుంటున్న అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. ముఖ్యంగా తీవ్రంగాదెబ్బతిన్న ప్రాంతాల్లో యుద్ధప్రాతి పదికన విద్యుత్ సరఫరాను పునరుద్ధరి స్తున్న విద్యుత్ శాఖ సిబ్బంది సేవలను ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...



మురసు తుఫాను ప్రభా వం వల్ల బుధవారం వరకు పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్ల డించారు.ముఖ్యంగా ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల కలెక్టర్లు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వర్షాల కారణంగా వరద ప్రవాహాలు పెరిగే ప్రమాదం ఉన్నందున, ముంపు ప్రాంతాలవివరాలను నిరంతరం మీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తూ అవగాహన కల్పించాలని సూచించారు. బుధవారం ఉదయం వరకు అధికార యంత్రాంగం అంతా క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశించారు.

## ఫ్రంట్‌లైన్ హీరోలకు నా సెల్యూట్

### - ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

అమరావతి (చైతన్యరథం): మురసు తుఫాను ఉధృతి నుంచి రాష్ట్రాన్ని సురక్షితంగా ఉంచేందుకు అత్యవసర బృందాలు, అధికారుల సైన్యం అహరహం శ్రమించింది. రోడ్లను క్లియర్ చేయడం నుంచి ప్రమాదంలో ఉన్న కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం వరకు క్షేత్రస్థాయిలో సిబ్బంది ఎంతో కష్టపడ్డారు. విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణలో ఫ్రంట్‌లైన్ హీరోలకు నా సెల్యూట్' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా సిబ్బందికి అభినందనలు తెలిపారు.





చైతన్యరథం

# తుఫాను సాయంపై కేంద్రానికి విజ్ఞప్తి

- వరుస తుఫాన్లతో రాష్ట్రానికి భారీగా నష్టం
- కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ
- హోం మంత్రితో ఒకేరోజు రెండు సార్లు ఫోన్‌లో మాట్లాడిన సీఎం
- తుఫాన్ల ప్రభావం, పంట, ఆస్తి నష్టం, సహాయక చర్యల గురించి వెల్లడి

అమరావతి (చైతన్యరథం): అర్నబ్, మురసు తుఫాన్ల కారణంగా తీవ్రంగా నష్టపోయిన రాష్ట్రాన్ని ఆదుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను కోరారు. తుఫాను కారణంగా రాష్ట్రంలోని పలుజిల్లాల్లో సంభవించిన పంట, ఆస్తి నష్టాలతోపాటు ప్రజలకు కలిగిన ఇబ్బందులు, ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలను వివరిస్తూ కేంద్ర మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి లేఖ రాశారు. రాష్ట్రానికి అవసరమైన ఆర్థిక సాయాన్ని తక్షణం అందించాలని విజ్ఞప్తిచేశారు.మురసు తుఫాను ప్రభావంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కేంద్ర మంత్రి ఫోన్ చేశారు. రాష్ట్రంలో తుఫాను పరిస్థితులు, జరిగిన నష్టం, సహాయక చర్యల వివరాలు



అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను కేంద్ర మంత్రికి వివరించారు. ఒకేరోజు రెండుసార్లు అమిత్ షాతో ఫోన్‌లో మాట్లాడిన ముఖ్యమంత్రి, వరుస తుఫాన్ల కారణంగా రాష్ట్రానికి ఎదురైన నష్టాన్ని వివరించారు. అర్నబ్ తుఫాను ప్రభావంనుంచి రాష్ట్రంపూర్తిగా కోలుకోకముందే మురసు తుఫాను కారణంగా పరిస్థితులు మరింత క్లిష్టంగా మారాయని సీఎం వివరించారు.

### రూ.343.95 కోట్ల మేర ప్రాథమిక నష్టం

మురసు తుఫాను ప్రభావంతో రాష్ట్రంలోని ఎనిమిది శాఖలకు సంబంధించి ప్రాథమికంగా సుమారు రూ.343.95 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు కేంద్ర హోం మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. ఇందులో దాదాపు 94 శాతం నష్టం వ్యవసాయ



రంగంలోనే ఉందని తెలిపారు. రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో 465 గ్రామాల పరిధిలో 50,473 హెక్టార్లలో పంటలు దెబ్బ తిన్నాయని... 69,828 మంది రైతులు ప్రభావితమయ్యారని వివరించారు. వీటిలో 45,900 హెక్టార్లలో వరి పంటకు నష్టం వాటిల్లిందని, వ్యవసాయ రంగానికి సంబంధించి ప్రాథమికంగా రూ.324.22 కోట్ల నష్టం అంచనా వేసినట్లు తెలిపారు. బాపట్ల, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పంట నష్టం అధికంగా ఉందని, ఉద్యాన పంటలు కూడా దెబ్బతిన్నాయని వివరించారు. తుఫాను ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ, రియల్‌టైమ్ గవర్నెన్స్ సొసైటీ, అత్యవసర కార్యకలాపాల కేంద్రాలను అప్రమత్తం చేసినట్లు ముఖ్యమంత్రి వివరించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక, పునరావాస చర్యల కోసం 11 ఎన్‌డీఆర్ఎఫ్, 13 ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే సిద్ధం చేశామని తెలిపారు. ప్రభావిత జిల్లాల్లో 480 పాఠశాలలను పునరావాస కేంద్రాలుగా ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 12,230 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని వివరించారు.

### కేంద్ర బృందం పర్యటనపై కృతజ్ఞతలు

తుఫాను నష్టాన్ని పరిశీలించేందుకు కేంద్ర బృందాన్ని పంపినందుకు అమిత్ షాకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో పరిస్థితులు సాధారణస్థితికి చేరుకున్న అనంతరం పంటలు, ఇళ్లు, రహదారులు, విద్యుత్, సాగునీటి వనరులకు జరిగిన నష్టంపై సమగ్రంగా అంచనాలు రూపొందించి పూర్తిస్థాయి నివేదికను కేంద్రానికి సమర్పిస్తామని వెల్లడించారు. వరుస తుఫాన్ల కారణంగా రాష్ట్రంపై పడిన ఆర్థిక భారాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తగినసహాయం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తిచేశారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులను వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు కేంద్రం అవసరమైన సహకారం అందించాలని కోరారు. రాష్ట్రంలో తుఫాను ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో నష్టాలపై సమగ్ర అంచనాలు రూపొందించే ప్రక్రియను పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చిన వెంటనే చేపడతామని సీఎం తన లేఖలో పేర్కొన్నారు.

# ప్రజా నమ్మకానికి నిదర్శనమే.. ఈ విజయం

- జగన్‌రెడ్డి చేసిన విధ్వంస పాలనను రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదు
- ఈవీఎంలైనా, బ్యాలెట్ పేపర్లయినా ప్రజల తీర్పు మాత్రం కూటమి వైపే
- సూపర్ సిక్స్ హామీల అమలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం 2.0 పథకాలే విజయానికి బాటలు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

మంగళగిరి (చైతన్య రథం): రాష్ట్రంలోని 92 పురపాలక సంస్థల్లో ఎన్డీయే కూటమికి 93నుంచి 95 శాతం స్థానాల్లో చారిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టి, కూటమి ప్రభుత్వంపై తమ అచంచలమైన విశ్వాసాన్ని చాటుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల నమ్మకం, కూటమి కార్యకర్తల అహర్నిశల శ్రమ వెరసి ఈ అపూర్వ విజయాన్ని సాధించాయని పేర్కొన్నారు.
మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. “కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి అమలు చేస్తున్న సంక్షేమం, వేగవంతంగా సాగుతున్న అభివృద్ధి, అందిస్తున్న పారదర్శక సుపరిపాలన, కాపాడుతున్న సామాజిక న్యాయానికి ప్రజలు తమ ఓటు ద్వారా సంపూర్ణ ఆమోదముద్ర వేశారు. పరిపాలనా దక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వంపై, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిబద్ధతపై, యువ నేత నారా లోకేష్ దార్శనికతపై, అలాగే రాష్ట్ర బీజేపీ నాయకత్వంపై ప్రజలకున్న తిరుగులేని విశ్వాసానికి ఈ ఫలితాలే ప్రత్యక్ష తార్కాణం. తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల మధ్య ఉన్న పటిష్టమైన ఐక్యతకు, రాష్ట్ర ప్రగతికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంపూర్ణ సహకారానికి ప్రజలు ముక్తకంఠంతో జై కొట్టారు. కూటమి ప్రభుత్వ విధానాలకు బ్రహ్మరథం పట్టారు. పార్టీల జెండాలను భుజాన మోసి, గెలుపు కోసం అలుపెరగక పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. అలాగే ప్రజల ఆశీస్సులతో ఘన విజయం సాధించిన అభ్యర్థులందరికీ నా ప్రత్యేక శుభాకాంక్షలు. ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, వారి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని మరింత ప్రగతిపథంలో నడిపించేందుకు నిరంతరం శ్రమిస్తాం” అన్నారు.



### జగన్ విధ్వంస పాలనను ప్రజలు మర్చిపోలేదు

2024 సార్వత్రిక ఎన్నికల్లో ఏ విధంగానైతే కూటమికి జనం బ్రహ్మరథం పట్టారో, ఇప్పుడు జరిగిన మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే తీర్పును పునరావృతం చేశారని, వైఎస్ జగన్మోహన్ రెడ్డి సాగించిన ఐదేళ్ల విధ్వంస పాలనను ప్రజలు ఇంకా మర్చిపోలేదనడానికి ఈ ఫలితాలే ప్రత్యక్ష నిదర్శనమని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. వైసీపీ చేసిన విధ్వంసకర పాలన పట్ల ప్రజల్లో ఉన్న ఆగ్రహం ఏమాత్రం తగ్గలేదు. ఇప్పటికైనా ఆ ‘గొడ్డలి పార్టీ’ వారు తమ తప్పుడు ప్రచారాలు, విష ప్రచారాలు మానుకోవాలి. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ, ఎక్కడో ఏదో జరిగిపోయిందంటూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా అనేక ఫేక్ ప్రచారాలు చేశారు. ఎన్నికలు జరగకుండా అడ్డుకోవాలని దాదాపు 62 పిటిషన్లు కోర్టుల్లో వేసి అడ్డంకులు సృష్టించారు. తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టాలని వైసీపీ నాయకులు చూశారు కానీ, ప్రజలు చాలా విజ్ఞులు. ఎవరు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారు? ఎవరు దుష్ప్రచారాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు? అనే పూర్తి స్పష్టత, అవగాహన ప్రజలకు ఉంది కాబట్టే వైసీపీని మరోసారి చిత్తుచిత్తుగా ఓడించారు. ఈ ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలో జరిగినా కూటమి పార్టీలకే ప్రజలు పట్టం కట్టారు. దీన్నిబట్టి ఈవీఎంలు అయినా, బ్యాలెట్ పేపర్ అయినా ప్రజల నమ్మకం కూటమిపైనే ఉందని నిరూపితమైంది. అటు పులివెందుల, ఇటు పుంగనూరు వంటి ప్రాంతాల్లో వైసీపీ నాయకులు కావాలని సృష్టించిన ఘర్షణలు, అరాచకాలు తప్ప.. రాష్ట్రవ్యాప్తంగా మిగతా అన్ని చోట్లా ఎన్నికలు అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయి. వైసీపీ చేస్తున్న చిల్లర రాజకీయాలను ప్రజలందరూ గమనిస్తున్నారు. ఈ అద్భుత విజయం క్షేత్రస్థాయిలో అహర్నిశలు శ్రమించిన కూటమి కార్యకర్తల కష్టానికి దక్కిన ఫలితం. పార్టీల జెండాలు మోసి పోరాడిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు, సెల్యూట్. అలాగే గెలుపొందిన అభ్యర్థులందరికీ నా ప్రత్యేక శుభాకాంక్షలు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి, పారదర్శక సుపరిపాలన, సామాజిక న్యాయానికి ప్రజలు ఓటు ద్వారా జై కొట్టారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల వల్ల రోజురోజుకీ ప్రజల్లో ఆదరణ, విశ్వాసం మరింత పెరుగుతున్నాయి. ఇంతటి ఘన విజయాన్ని కట్టబెట్టడం ద్వారా మాపై ప్రజలు ఉంచిన బాధ్యత మరింత పెరిగింది. ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తా”మని స్పష్టం చేశారు.

### సూపర్ సిక్స్ అమలు, మహిళా సంక్షేమమే విజయానికి బాటలు

ఈ అఖండ విజయానికి కారణం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన, సామాజిక న్యాయమేనని పల్లా పేర్కొన్నారు. “2024 ఎన్నికల్లో ఇచ్చిన ‘సూపర్ సిక్స్’ హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్న తీరుకు ప్రజలు ఓటు ద్వారా సంపూర్ణ ఆమోదముద్ర వేశారు. ముఖ్యంగా మహిళలకు పెద్దపీట వేస్తూ అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణ పథకం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించే ‘దీపం 2.0’ వంటి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజల్లో ప్రభుత్వానికి కొండంత నమ్మకాన్ని పెంచాయి. పేదలు, మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఈ సంక్షేమమే కూటమిని భారీ మెజారిటీతో గెలిపించిందని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఒకవైపు సంక్షేమం అందిస్తూనే, మరోవైపు రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చింది. రాష్ట్ర భవిష్యత్తు అయిన రాజధాని అమరావతి పనులను, జీవనాడి పోలవరం నిర్మాణాన్ని వేగంగా ముందుకు తీసుకెళ్తున్నాం. ఉత్తరాంధ్ర ప్రజల కలలకు రెక్కలు తొడుగుతూ చేపట్టిన అభివృద్ధి పనులు మంచి ఫలితాలనిచ్చాయి. కూటమి నాయకత్వంపై పారిశ్రామికవేత్తల్లో పెరిగిన నమ్మకానికి నిదర్శనంగా దేశంలోకి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో సుమారు 25 శాతం పెట్టుబడులు మన రాష్ట్రానికే తరలివచ్చాయి. ఈ పారిశ్రామిక ప్రగతి, యువతకు అవకాశాలు కల్పిస్తున్న తీరును ప్రజలు స్వయంగా చూసి కూటమికి బ్రహ్మరథం పట్టారు. వైసీపీ చేసే విష ప్రచారాలు, అబద్ధాలను ప్రజలు ఏమాత్రం నమ్మలేదనడానికి ఈ ఫలితాలే నిదర్శనం. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేసి, లేని అల్లర్లను చూపించి భయభ్రాంతులకు గురిచేయాలని వైసీపీ నాయకులు చూశారు. ఎన్నికలు జరగకుండా ఏకంగా 62 కేసులు కోర్టుల్లో వేసి అడ్డుకునే ప్రయత్నం చేశారు. ప్రజలను మభ్యపెట్టాలని చూసిన ఆ ‘గొడ్డలి పార్టీ’ తప్పుడు ప్రచారాలు ఇప్పటికైనా మానుకోవాలి. ఏ పార్టీ అభివృద్ధి చేస్తుందో, ఎవరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారో ప్రజలకు స్పష్టమైన అవగాహన ఉంది కాబట్టే వారికి బుద్ధి చెప్పారు. ఈ విజయం క్షేత్రస్థాయిలో అహర్నిశలు శ్రమించిన టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తల కష్టానికి దక్కిన ప్రతిఫలం. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, పార్టీల మధ్య చిన్నచిన్న సమస్యలు ఉన్నా వాటన్నింటినీ పక్కనపెట్టి కూటమి ఐక్యతే లక్ష్యంగా పనిచేసి 95 శాతం విజయాన్ని అందించిన ప్రతి ఒక్క కార్యకర్తకు శిరస్సు వంచి నమస్కరిస్తూ సెల్యూట్ చేస్తున్నాను. గెలుపొందిన అభ్యర్థులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రజలు మాపై ఉంచిన నమ్మకంతో మా బాధ్యత మరింత పెరిగింది. ఇదే సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను నిరంతరం కొనసాగిస్తామని మాట ఇస్తున్నాం. కూటమి ఐక్యతతోనే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తాం. భవిష్యత్తులో మరింత మెరుగైన పాలన అందించి, ప్రజల మన్ననలు పొంది 2029లో మళ్లీ సగర్వంగా ప్రజల ముందుకు వచ్చి నిలబడతాం” అని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

# జగన్ విధ్వంసానికి ప్రజలు ఓటుతో సమాధానం

- స్థానిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి ప్రజల బ్రహ్మరథం
- 90 శాతానికి పైగా మున్సిపాలిటీల్లో కూటమి అభ్యర్థుల విజయం
- అరాచక పాలనకు, ప్రజాస్వామ్య పాలనకు ఇదే తేడా
- ఈవీఎంలపై నెపం వేయడం మాని ప్రజాతీర్పును అంగీకరించాలి
- వైసీపీకి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హితవు

మంగళగిరి (చైతన్య రథం): స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సాధించిన ఘన విజయంపై కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు అందించిన స్వచ్ఛమైన సేవ, సంక్షేమం, అభివృద్ధే ఈ విజయానికి బలమైన పునాది అని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఉంచిన నమ్మకానికి, మద్దతుకు ఈ ఎన్నికల ఫలితాలు నిదర్శనమని పేర్కొన్నారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఈరోజు వెలువడిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కూటమి ప్రభుత్వంపై ప్రజలకున్న అచంచలమైన విశ్వాసానికి ప్రతీక అన్నారు. ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకురావాలన్న స్పష్టమైన అభివృద్ధి ప్రణాళిక, చిత్తశుద్ధితో కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కలసికట్టుగా చేస్తున్న నిరంతర కృషికి ప్రజలిచ్చిన అద్భుతమైన ఆశీర్వాదం ఇదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆకలితో ఏ ఒక్క పేదవాడూ పస్తులుండకూడదని తిరిగి ప్రారంభించిన అన్న క్యాంటీన్లు.. గతంలో ధ్వంసమైపోయిన రహదారులను యుద్ధప్రాతిపదికన బాగుచేసి గుంతలు పూడ్చిన విధానం.. దేశంలో ఎక్కడా లేని విధంగా వృద్ధులు, వికలాంగులకు గౌరవప్రదంగా రూ.4,000, రూ.6,000 పెన్షన్ అందిస్తూ ఇచ్చిన కొండంత భరోసా.. పిల్లల చదువుల కోసం భారం కాకూడదని తీసుకొచ్చిన 'తల్లికి వందనం'.. పేదింటి మహిళల కష్టాలను తీరుస్తూ ఉచిత సిలిండర్లు అందిస్తున్న 'దీపం పథకం'.. అన్నదాతను ఆదుకోవడానికి సమయానికి పెట్టుబడి సాయం అందించే 'అన్నదాత సుఖీభవ'.. గత రెండున్నరేళ్ల కాలంలోనే సుమారు రూ.1,50,000 కోట్ల సంక్షేమాన్ని నేరుగా ప్రజలకు అందించి ప్రభుత్వం ప్రతి ఇంటా నిలిచింది. సంక్షేమంతో పాటు రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు చేపట్టిన భారీ పనులు ప్రజల కళ్లముందే కనిపిస్తున్నాయి. అమరావతిని ఏకైక రాజధానిగా ప్రపంచస్థాయిలో నిర్మిస్తున్న తీరు, రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్న వేగం, లక్షలాది నిరుద్యోగ యువత కలలను నిజం చేస్తూ చేపట్టిన మెగా డీఎస్సీ ప్రజల్లో కొండంత ఆశలు నింపాయి. అదేవిధంగా అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా.. ఉత్తరాంధ్ర ప్రజల కలలకు రెక్కలు తొడుగుతూ, కోస్తా తీరప్రాంత అభివృద్ధికి కొత్త బాటలు వేస్తూ, 'రాయలసీమ రైజింగ్' పేరుతో వెనుకబడిన ప్రాంతాలకు పారిశ్రామిక జవజీవాలు అందిస్తున్నామని వెల్లడించారు.

యువ నాయకుడు, మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తూ రాష్ట్రానికి తెస్తున్న భారీ పెట్టుబడులు, లక్షలాది ఉద్యోగాల కల్పన యువతకు పెద్ద భరోసాగా నిలిచాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల 'డబుల్ ఇంజిన్' సమన్వయం, నాయకుల సమిష్టి బాధ్యత, అన్నిటికీ మించి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్న తీరే ఈ చారిత్రాత్మక విజయానికి కారణం. కూటమి ప్రభుత్వంపై సంపూర్ణ విశ్వాసంతో ఇంతటి భారీ విజయాన్ని అందించిన ప్రతి ఒక్క ఓటరుకు, క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ కార్యకర్తలకు, నాయకులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.



## అరాచక పాలనకు, ప్రజాస్వామ్య పాలనకు తేడా ఇదే

గత వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలకు, నేటి ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో జరిగిన ఎన్నికలకు నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. నాటి బెదిరింపులు, అక్రమాల పాలనను తిరస్కరించి, చంద్రబాబు నాయుడు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడిన పాలనకు ప్రజలు 90 శాతానికి పైగా స్థానాల్లో అఖండ విజయాన్ని కట్టబెట్టారని పేర్కొన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన దాదాపు ఏడాదిన్నర కాలంలోనే వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించారు. ఆ ఎన్నికల్లో ప్రత్యర్థులను తీవ్రంగా భయభ్రాంతులకు గురిచేశారు. పోటీ చేయడానికి సిద్ధపడిన వారిపై తప్పుడు గంజాయి కేసులు, 307 హత్యాప్రయత్నం కేసులు పెట్టి రిమాండ్‌కు పంపుతామని బెదిరించారు. పేదలకు పెన్షన్లు ఆపేస్తామని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ రద్దు చేస్తామని తీవ్రమైన ఒత్తిళ్లు తెచ్చి నామినేషన్లు ఉపసంహరింపజేశారు. పులివెందుల, పుంగనూరు, మాచర్ల, పిడుగురాళ్ల, రాయచోటి వంటి నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ నుంచి కనీసం ఒక్క నామినేషన్ కూడా వేయనీయకుండా అడ్డుకున్న దుస్థితి నాటిదని గుర్తు చేశారు.

మొత్తం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,44,000 స్థానాల్లో (పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ వార్డులు కలిపి) ఏకంగా 50,000 స్థానాలను బెదిరించి, బలవంతంగా ఏకగ్రీవం చేసుకున్నారు. అంటే దాదాపు 35 శాతం స్థానాల్లో అసలు పోటీయే లేకుండా నామినేషన్లు కూడా వేయనీయకుండా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. నేడు కూటమి ప్రభుత్వంలో శ్రీకాకుళం నుంచి కుప్పం దాకా ప్రతి ప్రాంతంలో అత్యంత శాంతియుతంగా, పారదర్శకంగా ఎన్నికలు జరిగాయి. గత ప్రభుత్వ అరాచకాలపై ప్రజల్లో ఉన్న ఆగ్రహం వల్ల అక్కడక్కడా జరిగిన ఒకటి రెండు చిన్న సంఘటనలు మినహా, రాష్ట్రమంతటా ప్రజలు ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. వైకాపా నాయకులు ఆసక్తి చూపని చోట నామినేషన్లు వేయలేదు తప్పితే, ఎక్కడా ఎవరినీ అడ్డుకోలేదని మంత్రి పెమ్మసాని స్పష్టం చేశారు.

ఇప్పటివరకు ఫలితాలు వెల్లడైన 92 మున్సిపాలిటీల్లో 88 చోట్ల కూటమి అభ్యర్థులు అఖండ విజయం సాధించారు. అంటే 90 శాతానికి పైగా స్థానాల్లో ప్రజలు కూటమికి జై కొట్టారు. ఎన్నికల షెడ్యూల్ వేగంగా రావడం, సమయం తక్కువగా ఉండటం వల్ల 5 నుంచి 10 శాతం స్థానాల్లో సర్దుబాటు సమస్యలు వచ్చాయి. లేదంటే 97 నుంచి 98 శాతం స్థానాలను క్లీన్ స్వీప్ చేసే పరిస్థితి స్పష్టంగా ఉండేదని పేర్కొన్నారు.

## జగన్‌కు, చంద్రబాబు నాయుడుకు ఉన్న తేడా ఇదే

ఎన్నికల నిర్వహణ విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చూపిన చిత్తశుద్ధిని నేను ప్రత్యక్షంగా చూశాను. ప్రతిరోజూ మూడు నాలుగు కాన్ఫరెన్స్ కాల్స్‌లో మాట్లాడుతూ నాయకులకు, కార్యకర్తలకు ఆయన ఒక్కటే దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వంలో వారు చేసిన అరాచకాల వల్లనే ప్రజలు వారిని 11 సీట్లకు పరిమితం చేశారు. మనం కూడా అలాగే చేస్తే వారికి మనకు తేడా ఏముంటుంది? ఎక్కడా ఎలాంటి గొడవలు జరగొద్దు, సంపూర్ణ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగాలని కార్యకర్తలు ఎంత భావోద్వేగంలో ఉన్నా శాంతింపజేసి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూశారు. ఒకవైపు వరుసగా రెండు తుఫానులు రాష్ట్రాన్ని తాకినా, తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు క్షేత్రస్థాయిలో ప్రజలను ఆదుకుంటూనే, మరోవైపు ఎన్నికల నిర్వహణపై పూర్తి శ్రద్ధ తీసుకున్నారు. ప్రజా సంక్షేమం పట్ల ఆయన పడుతున్న తపనను ప్రజలు గుర్తించి ఇంతటి భారీ విజయాన్ని అందించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ఇంతటి ఘన విజయాన్ని అందించిన ఓటర్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు అన్నారు.

## ఓడిపోతే ఈవీఎంలపై నెపం.. బ్యాలెట్ పెట్టినా అదే తిరస్కరణ.. వైకాపాకు ప్రజలిచ్చిన తీర్పు ఇది

ఎన్నికల్లో గెలిస్తే ప్రజాస్వామ్య విజయమని, ఓడిపోతే ఈవీఎంల కుట్ర అని తప్పుడు ప్రచారం చేయడం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తీవ్రంగా మండిపడ్డారు. అవినీతి సొమ్ముతో సోషల్ మీడియాలో 'ఈవీఎం.. ఈవీఎం' అంటూ పెయిడ్ ప్రచారాలు చేయిస్తున్న వైకాపా నాయకులు అసలు నిజాన్ని గ్రహించాలని హితవు పలికారు. 2023లో జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడే మూడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు బ్యాలెట్ బాక్సులతోనే జరిగాయి. ఆయన సొంత ప్రాంతంలో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, చిరంజీవి, కంచర్ల శ్రీకాంత్ ముగ్గురూ బ్యాలెట్ పేపర్లతోనే వైకాపాపై ఘనవిజయం సాధించారు. 2024 సార్వత్రిక ఎన్నికల తర్వాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఆలపాటి రాజేంద్రప్రసాద్ (దాదాపు 80,000 మెజారిటీతో), పి.అనురాధ, బీద రవిచంద్ర బ్యాలెట్ పేపర్లతోనే భారీ మెజారిటీతో గెలిచారు.

నేడు 2026లో జరిగిన ఈ స్థానిక సంస్థల ఎన్నికలు కూడా పూర్తిగా బ్యాలెట్ పేపర్లతోనే జరిగాయి. ఇక్కడ కూడా 90 శాతానికి పైగా స్థానాల్లో కూటమి అభ్యర్థులనే ప్రజలు గెలిపించారు. ఈవీఎంలను నిందించారు, బ్యాలెట్ కావాలన్నారు.. బ్యాలెట్ పెట్టినా చావుదెబ్బ కొట్టారు. ఇక వైకాపా మార్చాల్సింది మిషన్లను కాదు, ప్రజల్లో వారిపై ఉన్న తీవ్ర వ్యతిరేకతను గుర్తించాలి. ఓటమికి కారణం ఈవీఎంలు కావు, ప్రజల నిర్ద్వంద్వ తిరస్కరణే. కూటమి విజయం కోసం కార్యకర్తలు, నాయకులు ఎన్నో త్యాగాలు చేసి అభ్యర్థులను గెలిపించారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ భారీగా ఓటింగ్ నమోదయ్యేలా శ్రమించాలి. ఎన్నికల్లో ఎక్కువ మంది ఓటింగ్‌లో పాల్గొంటే ఎక్కడెక్కడ గ్యాప్స్ ఉన్నాయో తెలుసుకుని, లోపాలను సరిదిద్దుకుని ముందుకు సాగడానికి ఉపయోగపడుతుంది. భారతదేశంలో ఏ రాష్ట్రంలో జరగనంత అభివృద్ధి గత రెండున్నరేళ్లలో ఏపీ గ్రామాలు, పట్టణాల్లో జరిగింది. కేంద్రం నుంచి సుమారు 3 లక్షల గ్రామీణ ఇళ్లను మంజూరు చేయించుకున్నాం. గత ప్రభుత్వం నిలిపివేసిన 'జల్ జీవన్ మిషన్'ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని మోదీతో మాట్లాడి తిరిగి ప్రారంభించి, ప్రతి ఇంటికీ కొళాయి నీరు అందిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పల్లెల్లో గుంతలు పడ్డ రోడ్లను యుద్ధప్రాతిపదికన బాగుచేశాం. పోలవరం, హంద్రీ-నీవా, వెలుగొండ, గుంటూరు ఛానల్ వంటి 36 ప్రాజెక్టుల కోసం రూ.35,000 కోట్లతో పనులను పరుగులు పెట్టిస్తున్నాం. గతంలో జగన్ ప్రభుత్వం 9 సార్లు కరెంట్ ఛార్జీలు పెంచి రూ.32,000 కోట్ల భారం వేస్తే, కూటమి ప్రభుత్వం ట్రూ-అప్ ఛార్జీలు వేయకుండా 'ట్రూ-డౌన్' చేసి ఆ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ రైతులను ఆదుకుంటోందని అన్నారు.

మంత్రి నారా లోకేష్ అవిశ్రాంత కృషితో దేశానికి వస్తున్న మొత్తం పెట్టుబడుల్లో ఏకంగా 25 శాతం పెట్టుబడులు ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయి. ఈ రెండున్నరేళ్ల పాలనను ప్రజలు 'హాఫ్ ఇయర్లీ పరీక్ష'గా భావించి ఇంతటి అపూర్వ తీర్పునిచ్చారు. వచ్చే రెండున్నరేళ్లలో మరింత కసితో పనిచేసి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా నిలుపుతాం. ప్రజలు అరాచకం, రౌడీయిజం లేని సుస్థిర పాలనను, కుటుంబాలు బాగుండేలా ఉద్యోగాల కల్పనను కోరుకుంటున్నారు. బూతులు తిడుతూ, విద్వేషాలు పెంచుతూ, మాజీ సీఎం అయి ఉండి 'చొక్కా మడత పెడతాం' అంటే ప్రజలు హర్షించరు. వైకాపా నాయకత్వం ఈ విషయం తెలుసుకుని మారాలి. గత ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వకపోవడం వల్ల దాదాపు 92 కేంద్ర ప్రాయోజిత పథకాలు నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక వాటన్నింటినీ మళ్లీ గాడిన పెట్టాం. అమరావతి నిర్మాణం, రైల్వే జోన్, పోలవరం పనులు, హైవేలు, రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, భోగాపురం ఎయిర్‌పోర్ట్ పనులు కేంద్ర నిధులతో పరుగులు తీస్తున్నాయని వివరించారు. డిజిటల్ కనెక్టివిటీలో భాగంగా కమర్షియల్ వయబిలిటీ లేని సుమారు 1,000 మారుమూల గ్రామాల్లో బీఎస్ఎన్ఎల్ ద్వారా 4+ మొబైల్ టవర్లు ఏర్పాటు చేశాం. సుమారు రూ.2,000 కోట్ల వ్యయంతో 'భారత్ నెట్' ఆప్టికల్ ఫైబర్ టెండర్లు పూర్తయ్యాయి. త్వరలోనే ప్రతి గ్రామానికీ కేబుల్ నెట్‌వర్క్ అనుసంధానమై, దేశంలోనే పూర్తిస్థాయి డిజిటల్ కనెక్టివిటీ సాధించిన మొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలవబోతోందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

---

## ఇది ప్రజా విజయం..
# కూటమి పాలనకు ఈ ఫలితాలే నిదర్శనం
### - విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా



విశాఖ (చైతన్య రథం): జీవీఎంసీ ఎన్నికల్లో విజయం సాధించిన కూటమి మేయర్, కార్పొరేటర్లకు జిల్లా ఇంచార్జ్ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి శుభాకాంక్షలు తెలిపారు. ఫలితాల అనంతరం మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కూటమికి ఇంతటి ఘన విజయాన్ని అందించిన విశాఖ నగర ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు, కూటమి అభ్యర్థుల గెలుపు కోసం సమన్వయంతో కష్టపడి పనిచేసిన కూటమి నాయకులు, కార్యకర్తలకు మంత్రి అభినందనలు తెలిపారు. ఇది ప్రజా విజయమని, కూటమి పాలనకు ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. ఇక విశాఖ నగరం అభివృద్ధిలో మరింత వేగంగా దూసుకుపోనుందని మంత్రి తెలిపారు. విశాఖ నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ నగర ప్రజలకు పారదర్శకమైన, సుపరిపాలన సేవలు అందించాలని జీవీఎంసీ పాలక మండలి సభ్యులకు మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సూచించారు.

## మర్రిపాడు మండలంలో

# మంత్రి ఆనం విస్తృత ఎన్నికల ప్రచారం



- **కూటమి అభ్యర్థులను గెలిపిస్తేనే ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి**
- **సంక్షేమ పథకాలు వివరిస్తూ మద్దతు కోరిన మంత్రి ఆనం**

మర్రిపాడు (చైతన్య రథం): ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆత్మకూరు నియోజకవర్గంలోని మర్రిపాడు మండలంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలను, స్థానిక నాయకులను కలుసుకుంటూ కూటమి అభ్యర్థులకు మద్దతు కోరారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని అభ్యర్థులకు సూచించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పాలన సాగిస్తోందని మంత్రి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన,రహదారుల అభివృద్ధి, తాగునీటి సరఫరా, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

ఆత్మకూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. గ్రామా ల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తే గ్రామాల అభివృద్ధికి మరింత బలం చేకూరుతుందని పేర్కొన్నారు. మర్రిపాడు మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు పోటీ చేస్తున్న కూటమి బలపరిచిన అభ్యర్థులను ప్రజలు ఆదరించి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కోరారు. ప్రజల ఆశీర్వాదంతో అభ్యర్థులు విజయం సాధిస్తే గ్రామాల అభివృద్ధికి మరింత సమర్థవంతంగా కృషి చేస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల మద్దతుతో కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

## బందరు మున్సిపల్ ఎన్నికల విజయంతో

# బాధ్యత మరింత పెరిగింది

- **మచిలీపట్నం టీడీపీ కార్యాలయంలో అంబరాన్నంటిన కూటమి నేతల సంబరాలు**
- **అభివృద్ధి చేసేదెవరో.. అరాచకాలకు పాల్పడేదెవరో ప్రజలు గుర్తించారు**
- **రాష్ట్ర వ్యాప్తంగా వన్ సైడ్ వార్ అనేలా మున్సిపల్ ఫలితాలు హర్షణీయం**
- **వైసీపీ నేతలు ఆరోపణలు చేయడం కాదు.. ఆత్మవిమర్శ చేసుకోవాలి**
- **మంత్రి కొల్లు రవీంద్ర చురకలు**



మచిలీపట్నం (చైతన్య రథం): రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం అందించిన రాష్ట్ర ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. భారీ మెజార్టీతో గెలిసిన మేయర్ అభ్యర్థి శ్రీమతి అబ్దుల్ అబీదా దంపతులను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం రెండున్నరేళ్ల పాలనలో చేసిన సంక్షేమం, అభివృద్ధిపై ప్రజలు సంపూర్ణమైన విశ్వాసం ప్రకటించారు. వన్ సైడ్ వార్ అనేలా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో తీర్పు ఇచ్చినందుకు ప్రత్యేక మైన ధన్యవాదాలు.మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌కు జరిగిన ప్రత్యక్ష ఎన్నికల్లో తొలి మేయర్‌గా ఏకంగా 32 వేల ఓట్లతో మెజార్టీతో గెలుపొందినందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను" అన్నారు.

"మచిలీపట్నం ప్రజలు కూటమి పట్ల చూపిన విశ్వాసానికి శిరస్సువంచి పాదాభివందనం చేస్తున్నాను. ఈ స్థాయి విజయానికి కూటమి నాయకుల సమన్వయమే లక్ష్యం. రాష్ట్ర స్థాయిలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మాధవ్ సమన్వయంతో పాటుగా.. బందరులో ఎంపీ వల్లభనేని బాలశౌరి, జనసేన ఇంచార్జి బండి రామకృష్ణ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ ప్రోత్సాహంతోనే సాధ్యమైంది. 60సీట్ల లో 49సీట్లు కూటమి గెలుచు కోవడం ఆనందంగా ఉంది. అన్ని డివిజన్లలోనూ భారీ విజయం అందించారు. అదే సమయంలో వైసీపీ అభ్యర్థులు బొటాబొటీ మెజార్టీతో గెలుపొందారు. కుల మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా చేసిన అభివృద్ధి సంక్షేమానికి ప్రజలు చూపిన ఆదరణ సంతోషంగా ఉంది" అని వ్యాఖ్యానించారు.


"ఈ విజయం మరింత బాధ్యత పెంచింది. మచిలీపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రపథంలో నిలుపుతాం. ప్రత్యేకంగా ఈ ఎన్నికల్లో మహిళలు, యువతకు అధిక ప్రాధాన్యమిచ్చాం. వారిపై ప్రజలు చూపించిన ఆదరణకు ఎప్పుడూ కట్టుబడి ఉంటాం. వైసీపీ నాయకులకు మతి భ్రమించి ఏం వాగుతున్నారో అర్థం కావడం లేదు. ఓటమి భయంతో నిన్నటివరకు ఎన్నికలు జరగకుండా అడ్డుకోవాలని ప్రయత్నించారు. బందరు రూరల్ మండలంలో కూడా ఎన్నికలు జరగకుండా కోర్టులో కేసులు వేశారు.కానీ ప్రజాభిప్రాయానికి కోర్టులు మద్దతిచ్చి ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయి. పేర్నినాని ఎమ్మెల్యేగా ఉండి కూడా స్థానిక ఎన్నికలు జరపకుండా తప్పించుకున్నాడు. ప్రజాప్రతినిధులు లేకుండా అభివృద్ధిని అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నారు. తుపాను సమయంలో కౌంటింగ్ అవసరమా అంటున్నాడు. అదే పెట్టకుండా ఉంటే ఇంకో రకమైన కామెంట్ చేసేవాడు" అని జగన్‌రెడ్డికి చురకలు అంటించారు.

"వైసీపీ నేతలకు ఛాలెంజ్ చేస్తున్నా. మరో రెండు రోజుల్లో జరగబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కూడా 100 స్ట్రైక్ రేట్ సాధిస్తాం. వాళ్లు గెలిస్తే తమ సత్తా అంటారు.ఓడిపోతే ఈవీఎంలు అంటూ మాయ మాటలు చెప్పడానికి సిగ్గుండాలి. ఐదేళ్ల వైసీపీ పాలనను ప్రజలు చూశారు. అందుకే 2024 ఎన్నికల్లో ఘోరమైన ఫలితాలిచ్చారు.ఇప్పుడు స్థానిక ఎన్నికల్లో అంతకు మించిన ఫలితాలు చూపిస్తున్నారు. వైసీపీ నేతలు ఆరోపణలు చేసే ముందు ఆత్మవిమర్శలు చేసుకోవాలి" మంత్రి కొల్లు రవీంద్ర చురకలంటించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొనకళ్ల జగన్నాథ రావు, మోటమర్రి బాబాప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కూటమికి ఘన విజయం
# చేకూర్చిన ప్రజలకు ధన్యవాదాలు

- ఎన్నికలు జరిగిన 92 పురపాలికల్లో ఇప్పటికి అందిన ఫలితాలు, ట్రెండ్స్‌లో 90 పురపాలికల్లో కూటమిదే విజయం.
- ఈ ఎన్నికలు సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం, సుపరిపాలనకు ప్రజలు ఘన విజయాన్ని చేకూర్చారని స్పష్టమైంది.
- ప్రత్యేకించి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆల్‌రౌండ్ విజయాలు మరియు పార్టీ సంస్థాగత నిర్ణయాలు పటిష్టం చేసిన లోకేష్ కృషి.. ఈ విజయంలో కీలక పాత్ర పోషించాయి.
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ సమష్టి నాయకత్వానికి జై కొట్టారు. మూడు పార్టీల కార్యకర్తలు ఐక్యంగా పనిచేయడం ఎన్నికల విజయానికి తోడ్పాటు అందించింది. 96శాతం స్ట్రైక్‌రేట్‌తో ఈవీఎంలైనా, బ్యాలెట్ అయినా ఎందులోనైనా కూటమిదే విజయమనేది మరోసారి స్పష్టమైంది.
- కూటమి ఐక్యతకు – కేంద్ర ప్రభుత్వ చేయూతకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.
- జగన్ విధ్వంసాన్ని, అరాచకాలను ఓటర్లు మరవలేదు, సహించలేదు.
- విధ్వంసం, ఫేక్ ప్రచారాలు, కుట్రలు విడనాడి ప్రజాస్వామ్య దారిలోకి రాకపోతే గొడ్డలి పార్టీకి భవిష్యత్తు లేదని ఈ ఎన్నికలు నిరూపించాయి.
- రాష్ట్రవ్యాప్తంగా ఈవీఎం అయినా, బ్యాలెట్లో అయినా విజయం కూటమిదే.
- పులివెందుల వినా రాష్ట్రమంతా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాం.
- పులివెందుల, పుంగనూరు ఘటనలను కూడా పురిగొల్పింది వైసీపీయే.
- మీరిచ్చిన ఈ ఘనవిజయం కూటమిని మరింత బలోపేతం చేస్తుంది, మరింత బాధ్యతను పెంచింది.
- కూటమి ప్రభుత్వానికి రోజురోజుకి ప్రజాదరణ పెరుగుతుందనడానికి ఈ ఫలితాలే నిదర్శనం.
- ఈఎన్నికల ద్వారా మహిళలకు 50 రిజర్వేషన్లు, బీసీలకు 34 శాతంపైగా రిజర్వేషన్లు కల్పించి ఎన్నడూ లేనంత సామాజిక న్యాయం చేకూర్చడమైంది.
- సూపర్ సిక్స్ హామీలను అమలు చేసి సూపర్ హిట్ చేశాం.
- సంక్షేమం రూపంలో రాష్ట్ర ప్రజలకు రూ.1.50 లక్షల కోట్లు వారి ఖాతాల్లో జమ చేశాం.
- ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకం ద్వారా రూ.79 వేల కోట్లు ప్రజల ఖాతాల్లో జమ చేశాం.
- స్త్రీ శక్తి ఉచిత బస్సు, దీపం-2, తల్లికి వందనం ద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా ఇచ్చాం.
- రైతన్నలకు పెట్టుబడి సాయం కింద రూ.15 వేల కోట్లు ఇప్పటివరకు జమ చేశాం.
- అన్న క్యాంటీన్ల పునరుద్ధరణతో ప్రతి పేదవాడికి రూ.5కే నాణ్యమైన భోజనం అందజేస్తున్నాం.
- యువగళం ద్వారా 20 లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా రూ.26 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించి 24 లక్షల ఉద్యోగాల కల్పనకు అవకాశం కల్పించాం.
- అన్ని ప్రాంతాల సమానాభివృద్ధే లక్ష్యంగా పెట్టుబడులను తీసుకొస్తున్నాం. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు, కోస్తా అభివృద్ధికి కొత్త పుంతలు, రాయలసీమ రైజింగును ఓటర్లు ఆదరించారు.
- కూటమి పాలనలో పోలవరం, అమరావతి నిర్మాణ పనులు పరుగులు పెడుతున్నాయి.
- వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ, పట్టిసీమ, హంద్రీనీవాలతో రైతాంగాన్ని ఆదుకున్నాం.
- ఎల్ నినో విపత్తులో రైతులకు భరోసాగా 45 లక్షల మందికి క్రాప్ ఇన్సూరెన్స్ చేయించాం.
- రాష్ట్రంలోని 36 సాగునీటి ప్రాజెక్టులను రూ.35 వేల కోట్లు ఖర్చు చేసి పూర్తి చేయబోతున్నాం.
- కూటమి ప్రభుత్వంలో పట్టణాల్లో అభివృద్ధికి రూ.50 వేల కోట్లతో శ్రీకారం.
- రాష్ట్రవ్యాప్తంగా 1,484 కి.మీ. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి చర్యలు తీసుకున్నాం.
- రూ.8,216 కోట్లతో 9,890 కి.మీ. మేర మురుగునీటి కాలువల నిర్మించాం.
- 502 పట్టణాల్లో కొత్త ఉద్యానవనాల ఏర్పాటు చేశాం.
- 2021 ఎన్నికల్లో అరాచకాలు చేస్తే... 2026లో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాం.
- శ్రీకాకుళం నుంచి కుప్పం దాకా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.
- ఎన్నికలు అడ్డుకునేందుకు కోర్టుల్లో 63కి పైగా కేసులు వేసి నవ్వులపాలైన జగన్‌రెడ్డి.
- దాడులు, దౌర్జన్యాలు, పక్కరాష్ట్రాల నుంచి గుండాలను రప్పించినా పారని జగన్ పాచికలు.
- జగన్ ఐదేళ్ల పాలనలో పట్టణాభివృద్ధిపై పూర్తిగా నిర్లక్ష్యం.
- రోడ్లు, కాలువలు, తాగునీటి సరఫరా, మురుగునీటి పారుదల, పార్కుల నిర్మాణంలో నిర్లక్ష్యం.
- జగన్ హయాంలో సమస్యలకు నిలయాలుగా మారిన పట్టణాలు... నేడు చంద్రబాబు పాలనలో అభివృద్ధికి చిరునామాలుగా నిలుస్తున్నాయి.

- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్



# రోడ్డు పనులకు తారు కొరతకు చెక్!

- **2027 మార్చి 31 వరకు తాత్కాలిక వెసులుబాటు**
- **ప్రభుత్వ రంగ సంస్థల ధరలకే చెల్లింపులు**
- **2026 చివరి నాటికి మంజూరైన రోడ్డు పనులన్నీ పూర్తి చేయడమే లక్ష్యం**
- **కాంట్రాక్టర్లు, అధికారులకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పష్టీకరణ**

అమరావతి(చైతన్య రథం): రాష్ట్రంలో రహదారుల నిర్మాణం, మరమ్మతుల పనులు నిలిచిపోకుండా ఉండేందుకు వీలుగా ప్రైవేట్‌సంస్థల నుంచి బిటుమెన్ (తారు) కొనుగోలు చేసి వినియోగించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి వెల్లడించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రతిపాదనకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆమోదముద్ర వేసిందని మంత్రి తెలిపారు. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా – ఆంధ్రప్రదేశ్ విభాగం అభ్యర్థన నేపథ్యంలో నియమించిన ఆర్ అండ్ బి టెక్నికల్ కమిటీ సిఫార్సుల మేరకు ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుందన్నారు.

సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకున్న సానుకూల నిర్ణయంతో ప్రైవేట్ రిఫైనరీలు, దిగుమతిదారుల నుంచి వీజీ-10, వీజీ-30, వీజీ-40 రకాల బిటుమెన్ (తారు) వినియోగించుకునేందుకు వెసులుబాటు కలుగుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా, ప్రజలకు ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో పనులను వేగంగా పూర్తి చేసేందుకు ప్రైవేట్ మార్కెట్ నుంచి తారు సేకరించడానికి నిబంధనలను సడలిస్తూ కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల నుంచి తారు సరఫరా మళ్లీ పునరుద్ధరించే వరకు లేదా 31.03.2027 వరకు.. ఈ రెండింటిలో ఏది ముందైతే అప్పటివరకు ప్రైవేట్ సంస్థల నుంచి ముడిసరుకు కొనుగోలు చేయడానికి తాత్కాలికంగా అనుమతించినట్లు మంత్రి తెలిపారు. ఈ సడలింపు ప్రస్తుతం కొనసాగుతున్న పనులతో పాటు, రాబోయే కొత్త రహదారి పనులకు కూడా వర్తిస్తుందని వెల్లడించారు. అదే సమయంలో కాంట్రాక్టర్లు ప్రైవేట్ సంస్థల నుంచి కొనుగోలు చేసే తారు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా సంబంధిత అధికారులు కచ్చితంగా పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. బిటుమెన్ కొనుగోలుకు సంబంధించిన బిల్లులు, క్వాలిటీ సర్టిఫికెట్లు, దిగుమతి వివరాలను కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంటుందన్నారు. ప్రైవేట్ మార్కెట్‌లో తారు ధర ప్రభుత్వ సంస్థల ధర కంటే ఎక్కువగా ఉంటే, ఆ



అదనపు భారాన్ని ప్రభుత్వం భరించదని, ధరల చెల్లింపును ప్రభుత్వ సంస్థల ధరలకే పరిమితం చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐఓసీఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థల నుంచి అవసరమైన తారు సరఫరా సక్రమంగా జరగని పరిస్థితుల్లో క్షేత్రస్థాయిలో రహదారుల అభివృద్ధి పనులు తీవ్ర ఆటంకాలను ఎదుర్కొంటున్నాయని మంత్రి తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం 10,238 కి.మీ మేర 1,790 పనులకు రూ.3,014 కోట్ల అంచనా వ్యయంతో అనుమతులు మంజూరు చేసిందని, వీటిలో ఇప్పటికే 626 పనులు పూర్తయ్యాయని, 1,164 పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఈ పనుల్లో ఎక్కువ భాగం రోడ్ల మరమ్మతులు, పునరుద్ధరణ, మెరుగుపరిచే పనులకు సంబంధించినవని తెలిపారు. అయితే, బిటుమెన్ కొరత లేదా లభ్యత లేకపోవడం వల్ల ఈ పనుల పురోగతి, సకాలంలో పూర్తి చేయడంపై ప్రతికూల ప్రభావం పడుతున్న నేపథ్యంలో నిబంధనలు సడలిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని స్పష్టం చేశారు.

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబు సూచనల మేరకు మంజూరైన రోడ్డు పనులన్నింటినీ 2026 చివరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. ప్రజల భద్రతకు, ఆర్థిక కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా మెరుగైన రహదారులను అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాష్ట్రంలో నిధులు లేదా ముడిసరుకు కొరతను సాకుగా చూపి పనులను ఆలస్యం చేస్తే సహించేది లేదని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి కాంట్రాక్టర్లను, అధికారులను హెచ్చరించారు.

## మురసు తుఫానుతో

# విద్యుత్ వ్యవస్థకు భారీ నష్టం

- **2,750 విద్యుత్ స్తంభాలు ధ్వంసం..**
- **1,367 గ్రామాల్లో సరఫరాకు అంతరాయం**
- **విద్యుత్ పునరుద్ధరణకు 1,500 మంది సిబ్బంది..**
- **పనులను సమీక్షించిన సీఎండీ**

అమరావతి (చైతన్య రథం): “మురసు” తుఫాను ప్రభావంతో ఏపీసీపీడీసీఎల్ పరిధిలోని పలు జిల్లాల్లో విద్యుత్ పంపిణీ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నది. ముఖ్యంగా ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో విద్యుత్ స్తంభాలు, విద్యుత్ లైన్లు, సబ్‌స్టేషన్లు తదితర విద్యుత్ మౌలిక సదుపాయాలకు భారీ నష్టం వాటిల్లింది. తుఫాను కారణంగా మొత్తం 2,750 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. వీటిలో 33 కేవీ పరిధిలో 270, 11 కేవీ పరిధిలో 1,530, ఎల్‌టీ పరిధిలో 950 విద్యుత్ స్తంభాలు ఉన్నాయి.

### దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థ వివరాలు:

***- 33/11 కేవీ సబ్‌స్టేషన్లు -211***
***- 33 కేవీ ఫీడర్లు -106***
***- 33 కేవీ విద్యుత్ స్తంభాలు -270***
***- 11 కేవీ ఫీడర్లు -825***
***- 11 కేవీ విద్యుత్ స్తంభాలు -1,530***
***- ఎల్‌టీ విద్యుత్ స్తంభాలు -950***
***తుఫాను కారణంగా మొత్తం 1,367*** గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడగా, ఇప్పటివరకు 597 గ్రామాల్లో సరఫరాను పునరుద్ధరించారు. ఇంకా 770 గ్రామాలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించాల్సి ఉంది. బాపట్ల, ప్రకాశం జిల్లాలతోపాటు మంగళవారం



మధ్యాహ్నం నుంచి ఏపీసీపీడీసీఎల్ పరిధిలోని చిలకలూరిపేట ప్రాంతంలో కూడా బలమైన గాలులు, వర్షం కారణంగా విద్యుత్ వ్యవస్థపై ప్రభావం పడింది. ఈ ప్రాంతంలో 33/11 కేవీ పరిధిలోని 32 సబ్‌స్టేషన్లలో సమస్యలు తలెత్తగా, 13 సబ్‌స్టేషన్లను తిరిగి అందుబాటులోకి తీసుకువచ్చారు. మరో 19 సబ్‌స్టేషన్ల పరిధిలో వర్షం కొనసాగుతుండటంతో పునరుద్ధరణ పనులు పెండింగ్‌లో ఉన్నాయని సీఎండీ తెలిపారు.

### విద్యుత్ పునరుద్ధరణ పనులపై సీఎండీ సమీక్ష

ఏపీసీపీడీసీఎల్ పరిధిలో తుఫాను ప్రభావానికి గురైన ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో జరుగుతున్న విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనుల పురోగతిపై సంస్థ సీఎండీ పి.పుల్లారెడ్డి, డైరెక్టర్ టెక్నికల్ మురళీకృష్ణ యాదవ్ జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇంకా విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కాని గ్రామాలకు వీలైనంత త్వరగా విద్యుత్ అందించాలని సీఎండీ అధికారులను ఆదేశించారు. పునరుద్ధరణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా అవసరమైన సిబ్బంది, సామగ్రిని సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు.

### ప్రజలు విద్యుత్ ప్రమాదాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

తుఫాను ప్రభావంతో తెగిపడిన విద్యుత్ వైర్లు, నేలకొరిగిన విద్యుత్ స్తంభాలను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ తాకరాదని, వాటికి దూరంగా ఉండాలని సీఎండీ పి. పుల్లారెడ్డి సూచించారు. విద్యుత్ ప్రమాదాలు, విద్యుత్ సరఫరా అంతరాయాలకు సంబంధించిన సమాచారాన్ని వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1912కు తెలియజేయాలని ప్రజలను కోరారు. అలాగే ఏపీసీపీడీసీఎల్ పరిధిలోని అన్ని సర్కిల్, డివిజన్ స్థాయిల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు సీఎండీ తెలిపారు. ప్రజలు విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ఈ కంట్రోల్ రూమ్‌లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## వైసీపీ అరాచకానికి

# ప్రజలు మరోసారి బుద్ధి చెప్పారు

- **పురపాలక ఎన్నికల్లో అభివృద్ధికి పట్టంగట్టి.. కూటమి పాలనకు జైకొట్టిన ఓటర్లు**
- **పులివెందులలో సైతం జగన్ కోటను బద్దలు కొట్టి కూటమికి మద్దతు పలికిన జనం**
- **ఎన్నికల ఫలితాలతోనైనా జగన్ తన తీరు మార్చుకోవాలి: మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి**



మదనపల్లె (చైతన్య రథం): మదనపల్లె మున్సిపల్ చైర్మన్‌గా కూటమి బలపరిచిన టీడీపీ అభ్యర్థి గుండ్లపల్లి శ్రీరామ్ కుమార్ (చినబాబు) ఘన విజయం సాధించిన సందర్భంగా మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విజయం ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. మదనపల్లె కౌంటింగ్ కేంద్రంలో శ్రీరామ్ కుమార్‌తోపాటు కూటమి తరఫున విజయం సాధించిన కౌన్సిలర్లను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ప్రజల తీర్పుముందు జగన్ అహంకారంమరోసారి తలవంచకతప్పలేదని వ్యాఖ్యానించారు. పురపాలక ఎన్నికల ఫలితాలు కూటమి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకానికి, అభివృద్ధి పాలనకు లభించిన మద్దతుకు నిదర్శనమన్నారు. మాటలతో మభ్యపెట్టే రాజకీయాలకు, అరాచకాలకు ప్రజలు కాలం చెల్లిందని స్పష్టమైన తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు.

అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను ఇబ్బందులకు గురిచేసి, ప్రతిపక్షంలోకి వచ్చాక ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం వైసీపీ నేతల ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.బెదిరింపులు, దాడులు,రాజకీయ కక్షలతో ప్రజల మనసులను గెలవలేరని, ప్రజల విశ్వాసాన్ని సంపాదించాలంటే అభివృద్ధిచేసి చూపించాలని హితవు పలికారు. అరాచక రాజకీయాలకు చిరునామాగా మారిన వైసీపీకి ప్రజలు మరోసారి గట్టి గుణపాఠం చెప్పారని అన్నారు. జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో సైతం కూటమికి ప్రజలు మద్దతు పలకడం వైసీపీ రాజకీయ పరిస్థితికి అద్దంపడుతోందని వ్యాఖ్యానించారు.సొంత ప్రాంతంలోనే ప్రజలవిశ్వాసాన్ని నిలబెట్టుకోలేని జగన్,రాష్ట్ర ప్రజలకు ఏం సమాధానంచెబుతారని ప్రశ్నించారు. ఈ ఫలితాలనైనా ఆత్మపరిశీలన చేసుకోవడానికి ఉపయోగించుకోవాలని, ఇప్పటికైనా తనరాజకీయ ధోరణిని మార్చుకోవాలని సూచించారు.

ప్రజలకు కావాల్సింది కక్ష సాధింపు రాజకీయాలు కాదని, రోడ్లు, మౌలిక సదుపాయాలు,ఉపాధి అవకాశాలు, సంక్షేమం, సుపరిపాలన అని స్పష్టంచేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. ఆ పాలనకు ప్రజలు ఎన్నికల ద్వారా తమ మద్దతును తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే తీర్పే అంతిమం,ఆ తీర్పును గౌరవించడం ప్రతిపక్షాల బాధ్యత అని, నిర్మాణాత్మక విమర్శలు చేయాల్సిందిపోయి నిరాధార ఆరోపణలు, రాజకీయ విద్వేషాలకు పాల్పడటం సరికాదన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కూటమికి లభించిన ప్రజా మద్దతు రానున్న పరిషత్, సర్పంచ్ ఎన్నికల్లోనూ కొనసాగుతుందని, కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తారని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. మదనపల్లె చైర్మన్‌గా విజయం సాధించిన గుండ్లపల్లి శ్రీరామ్ కుమార్‌తోపాటు కూటమితరఫున గెలుపొందిన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

చైతన్యరథం

# మురసు బీభత్సం

- 15 జిల్లాల్లో భారీ నష్టం
- 30,661 హెక్టార్లలో పంటలకు నష్టం..
- 132 మండలాలపై తుఫాను ప్రభావం
- 10,805 మంది సురక్షిత ప్రాంతాలకు తరలింపు
- 171 పునరావాస కేంద్రాలు ఏర్పాటు..
- సహాయక చర్యల్లో 11 ఎన్డీఆర్ఎఫ్, 13 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు
- ప్రకాశం, బాపట్ల, పల్నాడు, గుంటూరు జిల్లాలపై తీవ్ర ప్రభావం



ప్రకాశం జిల్లా ఉలవపాడు మండలం రామాయపట్నం వద్ద సముద్రం ముందుకు రావడంతో కోతకు గురైన ఒడ్డు

అమరావతి (చైతన్య రథం): బంగాళాఖాతంలో ఏర్పడిన "మురసు" తీవ్ర తుపాను మంగళవారం తెల్లవారుజామున ఆంధ్రప్రదేశ్ తీరాన్ని దాటింది. ప్రకాశం జిల్లా ఒంగోలు సమీపంలో నెల్లూరు–నర్సాపురం మధ్య తీరం దాటిన ఈ తుపాను దక్షిణ కోస్తాంధ్ర జిల్లాలను అతలాకుతలం చేసింది. గంటకు 100నుంచి 110 కిలోమీటర్ల వేగంతో వీచిన గాలులు, అక్కడక్కడా 120 కిలోమీటర్ల వేగంతో వీచిన బలమైన ఈదురుగాలులు తీవ్ర నష్టాన్ని కలిగించాయి. భారీ వర్షాలకు పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. చెట్లు కూలిపోయాయి. రహదారులపై నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తీరప్రాంతాల్లో మత్స్యకారుల పడవలు, ఇతర ఆస్తులు దెబ్బతిన్నాయి.

## ఒంగోలు సమీపంలో తీరం దాటిన తుపాను

భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించిన వివరాల ప్రకారం.. మంగళవారం తెల్లవారుజామున 3.30 గంటల నుంచి 5.30 గంటల మధ్య మురసు తుపాను నెల్లూరు, నర్సాపురం మధ్య ఒంగోలు సమీపంలో తీరం దాటింది. ఆ సమయంలో గంటకు 100–110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయగా, గరిష్ఠంగా 120 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు నమోదయ్యాయి. తీరం దాటిన అనంతరం తుపాను ఉత్తర వాయవ్య దిశగా కదులుతూ క్రమంగా బలహీనపడింది. మంగళవారం మధ్యాహ్నానికి తుపాను తీవ్రత తగ్గి, రాత్రికి తీవ్ర వాయుగుండంగా బలహీనపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

## ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షాలు

మురసు తుపాను ప్రభావంతో ప్రకాశం, బాపట్ల, పల్నాడు, గుంటూరు జిల్లాల్లో భారీనుంచి అతిభారీ వర్షాలు కురిశాయి. ముఖ్యంగా ప్రకాశం జిల్లాలోని పలు మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదైంది. మంగళవారం ఉదయం వరకు అందుబాటులో ఉన్న వర్షపాతం వివరాల ప్రకారం నాగులుప్పలపాడు మండలంలో 198.01 మిల్లీమీటర్లు, కొత్తపట్నంలో 182.25 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. బాపట్ల, చీరాల ప్రాంతాల్లోనూ భారీ వర్షాలు కురిశాయి. గుంటూరు జిల్లాలోని పొన్నూరులో 300 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైనట్లు నివేదికలు వెల్లడించాయి. పలు పట్టణాలు, గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి.

## 15 జిల్లాల్లో 30,661 హెక్టార్లలో పంట నష్టం

తుపాను ప్రభావం వ్యవసాయ రంగంపై తీవ్రంగా పడింది. రాష్ట్రవ్యాప్తంగా 15 జిల్లాల్లోని 132 మండలాల్లో పంటలకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనాలు వెల్లడించాయి. సుమారు 30,661 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు అంచనా వేశారు. ప్రధానంగా వరి, పత్తి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. కృష్ణా, బాపట్ల, నంద్యాల జిల్లాల్లో పంట నష్టం అధికంగా ఉన్నట్లు ప్రాథమిక నివేదికలు వెల్లడించాయి. అయితే క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడికానున్నాయి. బాపట్ల జిల్లాలోని 16 గ్రామాల్లో సుమారు 5,600 హెక్టార్ల వరి పంట నీట మునిగినట్లు ప్రాథమిక క్షేత్రస్థాయి నివేదికలు పేర్కొన్నాయి. పంట నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు సమగ్ర వివరాలు సేకరిస్తున్నారు.

## 10,805 మందికి సురక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం

తుపాను ముప్పు నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా 10,805 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. బాధితులకు సహాయం అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 171 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు 14,810 ఆహార పొట్లాలను పంపిణీ చేసినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. సహాయక చర్యల కోసం 11 ఎన్డీఆర్ఎఫ్, 13 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించారు. రహదారులపై పడిపోయిన చెట్లను తొలగించడం, నీట మునిగిన ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టడం కోసం అగ్నిమాపక శాఖకు చెందిన 185 బృందాలు పనిచేశాయి. విద్యుత్ సరఫరా అంతరాయాలను అధిగమించేందుకు 613 జనరేటర్లను సిద్ధం చేశారు. ముందస్తు జాగ్రత్తగా 3,066 మంది గర్భిణులు, 1,008 మంది బాలింతలను ఆసుపత్రులకు తరలించారు. వైద్య సేవల కోసం 13 జిల్లాల్లో 725 వైద్య బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు 362 అంబులెన్సులను అందుబాటులో ఉంచారు.

## విద్యుత్, రవాణా వ్యవస్థలకు అంతరాయం

బలమైన ఈదురుగాలుల కారణంగా పలు జిల్లాల్లో వందలాది విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. విద్యుత్ లైన్లు తెగిపడటంతో పలు గ్రామాల్లో సరఫరాకు అంతరాయం ఏర్పడింది. చెట్లు నేలకొరగడం, రహదారులపై నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలు మందగించాయి. జాతీయ రహదారులపై వర్షపు నీరు, పడిపోయిన చెట్ల కారణంగా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రైల్వే రవాణాపైనా తుపాను ప్రభావం పడింది. విజయవాడ–ఒంగోలు–గూడూరు మార్గంలో పలు రైళ్ల రాకపోకలను నిలిపివేయడం, దారి మళ్లించడం వంటి చర్యలు చేపట్టారు. ఏడు రైళ్లను రద్దు చేయగా, పలు రైళ్ల సమయాల్లో మార్పులు చేశారు. వాతావరణ పరిస్థితులను బట్టి రోడ్డు రవాణా, బస్సు సర్వీసుల నిర్వహణపై అధికారులు నిర్ణయాలు తీసుకున్నారు.

## సహాయక చర్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

తుపాను ప్రభావిత జిల్లాల్లో సహాయక, పునరుద్ధరణ చర్యలను ప్రభుత్వం కొనసాగిస్తోంది. విద్యుత్, రహదారులు, తాగునీరు వంటి అత్యవసర సేవలను పునరుద్ధరించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. నీట మునిగిన ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రజలకు అవసరమైన సహాయం అందిస్తున్నారు. పంట నష్టం, ఆస్తి నష్టంపై అధికారులు క్షేత్రస్థాయిలో వివరాలు సేకరిస్తున్నారు. మురసు తుపాను ప్రభావంక్రమంగా తగ్గుతున్నప్పటికీ, వర్షాలు, లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వలు, విద్యుత్ అంతరాయాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. తుపాను కారణంగా దెబ్బతిన్న సాధారణ జనజీవనాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు పునరుద్ధరణ చర్యలను ముమ్మరం చేశారు.



పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం తిమ్మాపురం సమీపంలోని జాతీయ రహదారిపై వరద నీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం




గుంటూరు జిల్లా కాజా టోల్ గేట్ వద్ద..



విజయవాడ గౌతమినగర్‌లో నేలకొరిగిన చెట్టును తొలగిస్తున్న సిబ్బంది

# పుర పోరులో కూటమిదే హవా!



- **కార్పొరేషన్లన్నీ.. దాదాపు క్లీన్ స్వీప్**
- **మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లోనూ పైచేయి**
- **25కుపైగా పట్టణ స్థానిక సంస్థలు కూటమి ఖాతాలోకి..**
- **టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థుల విజయదుందుభి**
- **తుఫాను ప్రభావంతో విజయవాడ, గుంటూరులో మందకొడిగా కౌంటింగ్**

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ పురపాలక ఎన్నికల ఫలితాల్లో అధికార కూటమి ప్రభంజనం సృష్టిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపులో తెలుగుదేశం, జనసేన, బీజేపీ భాగస్వామ్య పక్షాలు స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. ప్రధాన నగరాలతోపాటు చిన్న పట్టణాల్లోనూ కూటమి అభ్యర్థులు విజయబావుటా ఎగురవేస్తున్నారు.మంగళవారం సాయంత్రం వరకు అందిన సమాచారం ప్రకారం మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో 25కుపైగా స్థానాలు కూటమి ఖాతాలోకి చేరగా, మరికొన్ని చోట్ల ఆధిక్యం కొనసాగుతోంది. కార్పొరేషన్లలోనూ మెజారిటీ మేయర్ స్థానాల్లో కూటమి అభ్యర్థులే ముందంజలో ఉన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 79 మున్సిపాలిటీలు,నగర పంచాయతీల పరిధిలో మొత్తం 92 పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించి మంగళవారం ఉదయం ఓట్లలెక్కింపు ప్రారంభమైంది. ఈనెల 1న జరిగిన పోలింగ్‌లో 62.16 శాతం ఓటింగ్ నమోదైంది. మొత్తం 96,89,061 మంది ఓటర్లకు గాను 60,22,411 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రీపోలింగ్ అవసరమైన కొన్ని వార్డుల్లో సోమవారం తిరిగి పోలింగ్ నిర్వహించిన అనంతరం తుది ఓటింగ్ శాతాన్ని ప్రకటించారు.

## కార్పొరేషన్లలో కూటమిదే పైచేయి

13 మున్సిపల్ కార్పొరేషన్లలో మేయర్ పదవుల కోసం జరిగిన పోటీలో కూటమి భాగస్వామ్య పార్టీలు ముందుగానే సీట్ల సర్దుబాటు చేసుకున్నాయి. టీడీపీ 10 కార్పొరేషన్లలో, జనసేన రెండు,బీజేపీ ఒక కార్పొరేషన్‌లో పోటీ చేశాయి. వైఎస్సార్‌సీపీ మొత్తం 13 కార్పొరేషన్లలోనూ అభ్యర్థులను బరిలోకి దించింది.

తాజాట్రెండ్స్ ప్రకారం 13కార్పొరేషన్లలో 10చోట్ల కూటమి మేయర్ అభ్యర్థులు ఆధిక్యంలో ఉన్నారు. విజయనగరంలో అవనాపు భార్గవి, విశాఖ పట్నంలో ముక్కా శ్రావణి,ఏలూరులో జనసేన అభ్యర్థిరెడ్డి అప్పల నాయుడు, మచిలీపట్నంలో షేక్ అబ్దుల్ అబీదా, గుంటూరులో కోవెలమూడి లక్ష్మీ అపర్ణ, నెల్లూరులో ఆనం రూప్‌కుమార్‌యాదవ్, తిరుపతిలో జేబీ శ్రీనివాస్, చిత్తూరులో కఠారి హేమలత, కడపలో మట్లి సువర్ణ, కర్నూలులో విజయ ప్రత్యూషవిజయం సాధిం చినట్టు కౌంటింగ్ సమాచారం వెల్లడించింది. మిగిలిన కార్పొరేషన్లలోనూ లెక్కింపు కొనసాగుతోంది. ఈ వివ రాలు కౌంటింగ్ సమయంలో నమోదైనవి మాత్రమే; తుది ఫలితాలు వెలువడాల్సి ఉంది.

## మున్సిపాలిటీల్లోనూ కూటమి దూకుడు

మున్సిపాలిటీలు,నగర పంచాయతీల్లోనూ కూటమి పార్టీల అభ్యర్థులు గణనీయమైన విజయాలు సాధిస్తున్నారు. మొత్తం 87చైర్‌పర్సన్ స్థానాలకు సంబంధించి 17చోట్ల కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన 70 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఈ స్థానాల్లో టీడీపీ 49 చోట్ల, జనసేన 17 చోట్ల, బీజేపీ నాలుగు చోట్ల పోటీ చేయగా, వైఎస్సార్‌సీపీ అన్ని 70 స్థానాల్లోనూ అభ్యర్థులను నిలబెట్టింది. సాయంత్రం 4.18 గంటల సమయానికి అందిన పార్టీ వారీ సమాచారం ప్రకారం టీడీపీ 26స్థానాల్లో విజయం సాధించగా,మరో 32చోట్ల ఆధిక్యంలో ఉంది. జనసేన ఐదు స్థానాలను గెలుచుకుని, మరో 12చోట్ల ముందంజలో ఉంది. బీజేపీ ఒక స్థానాన్ని గెలుచుకుని, మరో రెండు చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. వైఎస్సార్ సీపీ నాలుగు చోట్ల ఆధిక్యంలో ఉండగా, ఇతరులు మూడు చోట్ల ముందంజలో ఉన్నట్లు తాజా లెక్కలు సూచించాయి. ఈ గణాంకాలు ఆ సమయానికి అందిన సమాచారం ఆధారంగా నమోదైనవి.

## కూటమి అభ్యర్థులు గెలుపొందిన మున్సిపాలిటీలు ఇవే..

***తెదేపా:*** నర్సీపట్నం,పలాస-కాశీబుగ్గ, ఇచ్ఛాపురం, పెద్దాపురం,కొవ్వూరు,మండపేట,ఆకివీడు, పిఠాపురం, నూజివీడు,జగ్గయ్యపేట,జంగారెడ్డిగూడెం, ఉయ్యూరు, నందిగామ, జగ్గయ్యపేట, కొండపల్లి, గురజాల, దాచేపల్లి, పిడుగురాళ్ల,రేపల్లె,కనిగిరి, ఆత్మకూరు(నెల్లూరు), ఎమ్మిగనూరు, ఆళ్లగడ్డ, ఆత్మకూరు(నంద్యాల), కళ్యాణదుర్గం, తాడిపత్రి, గుత్తి, పెనుకొండ, కమలాపురం, రాజంపేట, ప్రొద్దుటూరు, బద్వేల్, మైదుకూరు, మదనపల్లి, పుంగనూరు, రాయచోటి, వెంకటగిరి, సూళ్లూరుపేట,పలమనేరు,కుప్పం, నగరి,పులివెందుల, బొబ్బిలి, మాచర్ల, బుచ్చిరెడ్డిపాలెం, కల్యాణదుర్గం, డోన్, హిందూపురం

***జనసేన:*** గొల్లప్రోలు, తుని, సామర్లకోట, పిఠాపురం, ముమ్ముడివరం, అమలాపురం, నిడదవోలు, నర్సాపూర్, పెడన, తిరువూరు, తెనాలి, దర్శి, మడకశిర, పుట్టపర్తి, మడకశిర, పాలకొండ

***భాజపా:*** గూడూరు(కర్నూలు), ఎర్రగుంట్ల, ఎలమంచిలి

## వైసీపీ.. గుడ్డిలో మెల్ల

రాష్ట్రవ్యాప్తంగా కూటమి హవా కొనసాగితే.. కొన్ని ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీకి గుడ్డిలో మెల్ల అన్నట్టు ఫలితాలు అందుకుంది. నందికొట్కూరు మున్సిపాలిటీలో మొత్తం 32 వార్డులకు గాను 22 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విజయం సాధించినట్లు సమాచారం. బేతంచర్ల నగర పంచాయతీలోనూ 28 వార్డులకు గాను 18 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఆధిక్యంలో ఉన్నారు. మిగిలిన ప్రాంతాల్లో మాత్రం కూటమి అభ్యర్థులే ఎక్కువ స్థానాల్లో ముందంజలో ఉన్నారు.

## తుఫాను ప్రభావంతో ఆలస్యమైన కౌంటింగ్

మరోవైపు మురసు తుఫాను ప్రభావం ఓట్ల లెక్కింపుపైనా పడింది. భారీ వర్షాలు, ఈదురుగాలుల కారణంగా ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో కౌంటింగ్ ప్రక్రియను ముందుగా నిర్ణయించిన సమయం కంటే మూడున్నర గంటలు ఆలస్యంగా ప్రారంభించారు. విజయవాడలోనూ వర్షాల కారణంగా కౌంటింగ్ సుమారు రెండున్నర గంటలు ఆలస్యమైంది. గుంటూరులోనూ లెక్కింపు మందకొడిగా సాగింది.వాతావరణ ప్రతికూల పరిస్థితుల మధ్య అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేసి కౌంటింగ్ కొనసాగించారు.

## భారీ ఏర్పాట్లు.. పటిష్ట భద్రత

రాష్ట్రవ్యాప్తంగా కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. 138 కౌంటింగ్ కేంద్రాలు, 556 కౌంటింగ్ హాళ్లు,6,831కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేశారు. మొత్తం 47,817 మంది సిబ్బంది కౌంటింగ్ విధుల్లో పాల్గొన్నారు. స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాళ్ల వద్ద 1,372 సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. 13 కార్పొరేషన్లలో 804డివిజన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో 2,382 వార్డులకు ఓట్ల లెక్కింపు చేపట్టారు.మొత్తంగా పట్టణ ఓటర్లు కూటమివైపు మొగ్గు చూపినట్లు ఇప్పటివరకు వెలువడిన ఫలితాలు, ఆధిక్యాలు స్పష్టం చేస్తున్నాయి. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల్లో విజయోత్సాహం కనిపిస్తుండగా, కొన్ని ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ కూడా తన ఉనికిని చాటుకుంది. మిగిలిన వార్డుల లెక్కింపు, తుది ఫలితాలు వెలువడిన తర్వాత పురపోరులో ఏ పార్టీకి ఎంతమేర రాజకీయ ఆధిక్యం దక్కిందన్నది పూర్తిగా స్పష్టం కానుంది.

| కార్పొరేషన్లు | కూటమి | వైకాపా | ఇతరులు |
|---|---|---|---|
| విజయనగరం (58/62) | 40 | 16 | 2 |
| విశాఖపట్నం (120/120) | 98 | 13 | 9 |
| ఏలూరు (54/62) | 50 | 2 | 2 |
| మచిలీపట్నం (60/60) | 47 | 10 | 3 |
| విజయవాడ (52/86) | 46 | 6 | 0 |
| గుంటూరు (76/76) | 64 | 11 | 1 |
| ఒంగోలు (15/62) | 12 | 2 | 1 |
| నెల్లూరు (56/72) | 56 | 0 | 0 |
| కర్నూలు (55/68) | 45 | 10 | 0 |
| అనంతపురం (62/62) | 38 | 20 | 4 |
| కడప (66/66) | 63 | 3 | 0 |
| తిరుపతి (66/66) | 60 | 3 | 3 |
| చిత్తూరు (60/60) | 55 | 4 | 1 |

# మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు

| మున్సిపాలిటీలు | కూటమి | వైకాపా | ఇతరులు |
|---|---|---|---|
| **శ్రీకాకుళం** | | | |
| ఇచ్ఛాపురం (28/28) | 19 | 7 | 2 |
| పలాస-కాశీబుగ్గ (36/36) | 31 | 4 | 1 |
| **పార్వతీపురం మన్యం** | | | |
| పాలకొండ (28/28) | 23 | 4 | 1 |
| పార్వతీపురం (29/36) | 23 | 4 | 2 |
| సాలూరు (32/32) | 16 | 13 | 3 |
| **విజయనగరం** | | | |
| బొబ్బిలి (36/36) | 28 | 4 | 4 |
| నెల్లిమర్ల (23/23) | 15 | 2 | 6 |
| **అనకాపల్లి** | | | |
| నర్సీపట్నం (40/40) | 38 | 1 | 1 |
| యలమంచిలి (32/32) | 25 | 6 | 1 |
| **కాకినాడ** | | | |
| గొల్లప్రోలు (23/23) | 19 | 0 | 4 |
| పిఠాపురం (36/36) | 25 | 1 | 10 |
| సామర్లకోట (36/36) | 32 | 4 | 0 |
| ఏలేశ్వరం (28/28) | 22 | 6 | 0 |
| పెద్దాపురం (32/32) | 31 | 1 | 0 |
| తుని (36/36) | 24 | 10 | 2 |
| **డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ** | | | |
| రామచంద్రపురం (32/32) | 27 | 5 | 0 |
| ముమ్మిడివరం (23/23) | 17 | 6 | 0 |
| అమలాపురం (36/36) | 30 | 6 | 0 |
| **తూర్పు గోదావరి** | | | |
| కొవ్వూరు (28/28) | 28 | 0 | 0 |
| మండపేట (36/36) | 36 | 0 | 0 |
| నిడదవోలు (32/32) | 28 | 3 | 1 |
| **పశ్చిమ గోదావరి** | | | |
| ఆకివీడు (28/28) | 23 | 5 | 0 |
| నరసాపురం (36/36) | 31 | 4 | 1 |
| **ఏలూరు** | | | |
| జంగారెడ్డిగూడెం (32/32) | 27 | 3 | 2 |
| నూజివీడు (36/36) | 23 | 12 | 1 |
| **కృష్ణా** | | | |
| పెడన (28/28) | 25 | 3 | 0 |
| ఉయ్యూరు (32/32) | 29 | 2 | 1 |
| **ఎన్టీఆర్** | | | |
| జగ్గయ్యపేట (36/36) | 34 | 2 | 0 |
| నందిగామ (32/32) | 26 | 5 | 1 |
| కొండపల్లి (40/40) | 30 | 7 | 3 |
| తిరువూరు (28/28) | 21 | 3 | 4 |
| **గుంటూరు** | | | |
| తెనాలి (52/52) | 46 | 6 | 0 |
| **పల్నాడు** | | | |
| మాచర్ల (36/36) | 36 | 0 | 0 |
| పిడుగురాళ్ల (40/40) | 40 | 0 | 0 |
| సత్తెనపల్లి (36/36) | 28 | 8 | 0 |
| చిలకలూరిపేట (35/48) | 34 | 1 | 0 |
| దాచేపల్లి (28/28) | 28 | 0 | 0 |
| గురజాల (23/23) | 23 | 0 | 0 |
| వినుకొండ (36/36) | 27 | 8 | 1 |
| **బాపట్ల** | | | |
| చీరాల (0/44) | 0 | 0 | 0 |
| రేపల్లె (36/36) | 32 | 3 | 1 |

| మున్సిపాలిటీలు | కూటమి | వైకాపా | ఇతరులు |
|---|---|---|---|
| **ప్రకాశం** | | | |
| అద్దంకి (28/32) | 25 | 2 | 1 |
| చీమకుర్తి (15/28) | 12 | 3 | 0 |
| దర్శి (28/28) | 28 | 0 | 0 |
| **మార్కాపురం** | | | |
| గిద్దలూరు (28/28) | 25 | 1 | 2 |
| కనిగిరి (32/32) | 32 | 0 | 0 |
| మార్కాపురం (40/40) | 39 | 1 | 0 |
| **ఎస్పీఎస్ఆర్ నెల్లూరు** | | | |
| ఆత్మకూరు (నెల్లూరు) (28/28) | 17 | 10 | 1 |
| బుచ్చిరెడ్డిపాలెం (28/28) | 23 | 5 | 0 |
| **కర్నూలు** | | | |
| ఆదోని (52/52) | 33 | 16 | 3 |
| గూడూరు (కర్నూలు) (23/23) | 13 | 8 | 2 |
| ఎమ్మిగనూరు (44/44) | 40 | 2 | 2 |
| **నంద్యాల** | | | |
| ఆళ్లగడ్డ (32/32) | 24 | 8 | 0 |
| ఆత్మకూరు (నంద్యాల) (31/32) | 19 | 10 | 2 |
| బేతంచర్ల (28/28) | 10 | 18 | 0 |
| డోన్ (36/36) | 17 | 16 | 3 |
| నందికొట్కూరు (32/32) | 9 | 23 | 0 |
| నంద్యాల (48/52) | 25 | 23 | 0 |
| **అనంతపురం** | | | |
| గుంతకల్లు (45/48) | 26 | 15 | 4 |
| కళ్యాణదుర్గం (32/32) | 28 | 4 | 0 |
| గుత్తి (32/32) | 32 | 0 | 0 |
| రాయదుర్గం (39/40) | 37 | 2 | 0 |
| తాడిపత్రి (48/48) | 48 | 0 | 0 |
| **శ్రీ సత్యసాయి** | | | |
| ధర్మవరం (47/48) | 40 | 7 | 0 |
| మడకశిర (23/23) | 23 | 0 | 0 |
| పెనుకొండ (23/23) | 23 | 0 | 0 |
| పుట్టపర్తి (28/28) | 23 | 5 | 0 |
| హిందూపురం (51/52) | 40 | 11 | 0 |
| కదిరి (44/44) | 27 | 17 | 0 |
| **వైఎస్ఆర్ కడప** | | | |
| బద్వేలు (40/40) | 38 | 0 | 2 |
| జమ్మలమడుగు (32/32) | 32 | 0 | 0 |
| కమలాపురం (23/23) | 23 | 0 | 0 |
| మైదుకూరు (32/32) | 31 | 0 | 1 |
| ప్రొద్దుటూరు (52/52) | 52 | 0 | 0 |
| పులివెందుల (40/40) | 37 | 3 | 0 |
| రాజంపేట (32/32) | 26 | 4 | 2 |
| యర్రగుంట్ల (28/28) | 28 | 0 | 0 |
| **అన్నమయ్య** | | | |
| మదనపల్లె (48/48) | 32 | 12 | 4 |
| పుంగనూరు (36/36) | 34 | 0 | 2 |
| రాయచోటి (44/44) | 44 | 0 | 0 |
| **తిరుపతి** | | | |
| నాయుడుపేట (32/32) | 19 | 12 | 1 |
| పుత్తూరు (36/36) | 32 | 4 | 0 |
| సూళ్లూరుపేట (32/32) | 29 | 3 | 0 |
| వెంకటగిరి (36/36) | 32 | 4 | 0 |
| **చిత్తూరు** | | | |
| కుప్పం (32/32) | 31 | 0 | 1 |
| నగరి (40/40) | 32 | 8 | 0 |
| పలమనేరు (36/36) | 28 | 8 | 0 |

# నాడు ఈవీఎంలను తప్పుబట్టావు..
# నేడు బ్యాలెట్‌నూ తప్పుబడతావా జగన్?

- కూటమి 2024 ఎన్నికల్లో 93% విజయం
- నేడు స్థానిక ఎన్నికల్లో నూరుశాతం విజయం సాధించాం
- 2019లో 151 సీట్లు గెలిచినప్పుడు లేని సందేహాలు.. 2024లో కూటమి గెలవగానే ఎందుకొచ్చాయి?
- ఎన్నికలను హైజాక్ చేశారంటున్న జగన్.. నామినేషన్ల నుంచి కౌంటింగ్ వరకు చేసిన విమర్శలకు ఆధారాలు చూపాలి!
- పులివెందుల ఫలితాలపై ఏం చెబుతావు జగన్?
- చొక్కా మడతపెట్టి ఇచ్చే సంకేతాలేంటి?.. మాజీ ముఖ్యమంత్రి హోదాలో బాధ్యతాయుతంగా వ్యవహరించవా?
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆగ్రహం



అమరావతి (చైతన్య రథం): నాడు ఈవీఎంలపై నిందలు వేసి బ్యాలెట్ విధానాన్ని కోరిన జగన్ మోహన్‌రెడ్డి,నేడు బ్యాలెట్ పద్ధతిలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమి విజయం సాధించడంతో ఎన్నికలనిర్వహణను తప్పుబట్టడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం 93%విజయాన్ని నమోదుచేస్తే, నేడు స్థానికసంస్థల ఎన్నికల్లో 100శాతం విజయం సాధించడం జగన్‌కు మింగుడుపడటం లేదని, అందుకనే సిగ్గులేకుండా కూటమి ప్రభుత్వంపై దిగజారుడు విమర్శలుచేస్తున్నారని ఆరోపించారు.

2019లో వైసీపీ 151 అసెంబ్లీ స్థానాలు గెలిచినప్పుడు ఈవీఎంలపై రాని అనుమానాలు, 2024లో కూటమి 164 స్థానాలు గెలవగానే ఎందుకు వచ్చాయని నిలదీశారు. ఈవీఎంలపై సందేహాలు వ్యక్తం చేసిన జగన్, ఇప్పుడు బ్యాలెట్ ఎన్నికల్లోనూ అక్రమాలు జరిగాయంటూ ఎన్నికల సంఘం, పోలీసులపై నిందలువేస్తున్నారని విమర్శించారు.ఓటమికి కారణాలు విశ్లేషించుకోకుండా ఎన్నికల వ్యవస్థలను తప్పుబట్టడం మానుకోవాలని హితవు పలికారు. నామినేషన్ల నుంచి కౌంటింగ్ వరకు ఎన్నికలను హైజాక్ చేశారంటున్న జగన్,తన వ్యాఖ్యలకు ఆధారాలు బయటపెట్టాలని మంత్రి సవాల్ చేశారు. నామినేషన్లను ఎవరు అడ్డుకున్నారు? పోలింగ్ ఏజెంట్లను ఎక్కడబయటకు పంపించారు? ఓటింగ్ శాతాన్ని ఏ కేంద్రంలో మార్చారు? కౌంటింగ్‌లో ఎక్కడ అక్రమాలు జరిగాయి? అంటూ సూటిగా ప్రశ్నించారు. నిర్దిష్ట ఆధారాలుంటే ఎన్నికల సంఘానికి సమర్పించి విచారణ కోరాలని, ఆధారాలు లేకుండా వ్యవస్థలపై విమర్శలు చేయడం సరికాదన్నారు.

జగన్ సొంత నియోజకవర్గం పులివెందుల లోనూ కూటమి విజయం సాధించడంపై మంత్రి స్పందిస్తూ, ఈఫలితాలు జగన్ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరాన్ని తెలియజేస్తున్నాయని వ్యాఖ్యానించారు. మాజీ ముఖ్యమంత్రిగా ఉండి చొక్కా మడతపెట్టి 'ఎవరొస్తారో రండి' అంటూ మాట్లాడటం ద్వారా ప్రజలకు ఏం సంకేతాలు ఇచ్చారని ప్రశ్నించారు. రాజకీయాల్లో రౌడీయిజం, బెదిరింపులు, ప్రత్యర్థులపై దాడులకుతావులేదని, అధికారులు, పోలీసులు, ఎన్నికల సంఘాన్ని గౌరవించడం ప్రతినాయకుడి బాధ్యతని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వం, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రజాసేవ, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల్లో ఆదరణ లభిస్తోందని మంత్రి పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలు, ప్రజాసమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జగన్ ఇకనైనా తన రాజకీయ వైఖరి మార్చుకుని ప్రజల సంక్షేమంపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజల విశ్వాసం పొందాలంటే బెదిరింపులు కాదని, బాధ్యతాయుతమైన రాజకీయాలు అవసరమని స్పష్టం చేశారు.

# ఆంధ్రప్రదేశ్‌లో ప్రగతి పరుగులు!

గత అయిదేళ్లు పెట్టుబడులు పారిపోయి, నిర్మాణాలు నిలిచిపోయి అభివృద్ధి అటకెక్కి ఆర్థిక ఇబ్బందులతో సతమతమైన ఆంధ్రప్రదేశ్ నేడు కొత్త ఆర్థిక దిశగా అడుగులు వేస్తోంది. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో మారుతున్న ఆర్థిక వాతా వరణం ప్రభుత్వ ఆదాయ వృద్ధిలో స్పష్టంగా ప్రతిబింబిస్తోంది. జీఎస్టీ వసూళ్లలో 24 శాతం వృద్ధిని నమోదు చేసి దక్షిణాది రాష్ట్రాల్లో అగ్రస్థానాన్ని కైవసం చేసుకోవడం సామాన్యమైన విషయం కాదు. ఇది రాష్ట్రంలో పెరుగుతున్న ఆర్థిక కార్యకలాపా లకు, నిర్మాణ రంగంలో కదం తొక్కుతున్న ప్రగతికి, పారిశ్రామిక రంగంలో చిగురిస్తున్న ఆశలకు ప్రతిబింబం. ముఖ్యంగా నిర్మాణ రంగంలో ఏకంగా 59.83 శాతం వృద్ధి నమోదవడం రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు, అభివృద్ధి ప్రాజెక్టులకు తిరిగి వేగం అందు కుంటున్నాయనడానికి బలమైన సంకేతం. అమరావతి నిర్మాణం, పారిశ్రామిక కారిడార్లు, పోర్టులు, రహదారులు, సాగునీటి ప్రాజెక్టులు కార్యరూపం దాల్చుతున్న కొద్దీ ఆర్థిక లావాదేవీలు మరింత విస్తరించనున్నాయి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చక్రం క్రమంగా వేగం అందుకొంటుంది. మొన్నటివరకు ఏపీ ఆర్థికంగా వెనుకబడిందన్న విమర్శలు ఎదుర్కొన్నది. నేడు ఆదాయ వృద్ధిలో దేశం దృష్టిని ఆకర్షించడం వెనుక పాలనలో వచ్చిన మార్పు, అభివృద్ధిపై పెరిగిన నిబద్ధతే కారణమని ఈ గణాంకాలే చెబుతున్నాయి. జీఎస్టీ వసూళ్లలో దక్షిణాది రాష్ట్రాలన్నింటినీ అధిగ మించి ఏపీ 24 శాతం వృద్ధిని సాధించడం ఈ పరిణామాలకు బలమైన సూచిక. అభివృద్ధి పరుగులు తీస్తే ఆదాయం పెరుగుతుంది. ఆదాయం పెరిగితే అభివృద్ధికి మరిన్ని వనరులు సమకూరుతాయి. ఈ రెండింటి మధ్య సమతుల్యత సాధించడమే సమర్థ పాలనకు అసలైన నిదర్శనం. ఆంధ్రప్రదేశ్ సాధించిన తాజా జీఎస్టీ గణాంకాలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిలో వస్తున్న మార్పులను స్పష్టం చేస్తున్నాయి. 2026 అక్టోబరు నెలలో రాష్ట్ర జీఎస్టీ ఆదాయం రూ.4,307 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే 24 శాతం వృద్ధి నమోదైంది. దక్షిణాదిలో కేరళ 23 శాతం, కర్ణాటక 18 శాతం, తెలంగాణ 14 శాతం, తమిళనాడు 3 శాతం వృద్ధికె పరిమితం కాగా, ఏపీ 24 శాతంతో ముందంజ లో నిలిచింది. జాతీయ సగటు వృద్ధి 16 శాతంగా ఉండటం గమనార్హం. ఏప్రిల్ నుంచి అక్టోబరు వరకు ఎస్‌జీఎస్టీ సెటిల్‌మెం ట్ అనంతరం రాష్ట్రానికి రూ.23,180 కోట్ల ఆదాయం రావడం, గత ఏడాదితో పోలిస్తే 18 శాతం వృద్ధి సాధించడం మరో సాను కూల పరిణామం. వాణిజ్య పన్నుల వసూళ్లు కూడా గత ఏడాది అక్టోబరులో రూ.4,458 కోట్ల నుంచి ఈ ఏడాది రూ.5,329 కోట్లకు పెరిగాయి. అంటే 20 శాతం వృద్ధి నమోదైంది.

నిర్మాణ రంగం. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు వేగవంతం కావడంతో నిర్మాణ రంగ జీఎస్టీ వసూళ్లలో ఏకంగా 59.83 శాతం వృద్ధి నమోదైందని రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ వెల్లడించింది. నిర్మాణ రంగం పుంజుకోవడం అంటే సిమెంట్, స్టీల్, రవాణా, యంత్ర పరికరాలు, కార్మిక ఉపాధి, అనుబంధ వ్యాపారాలపై కూడా సానుకూల ప్రభావం పడుతుంది. ఒక రంగంలో మొదలైన చైతన్యం అనేక రంగాలకు విస్తరిస్తుంది. ఇదే ఆర్థిక వ్యవస్థలోని అంతర్గత అనుసంధానం. ఒక రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలంటే వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగం మూడు చక్రాల్లా పనిచేయాలి. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థలో ఈ మూడు రంగాలకూ ప్రాధాన్యం పెరుగుతోంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర వాస్తవ జీఎస్‌డీపీ వృద్ధి 9.9 శాతానికి చేరినట్లు రాష్ట్ర ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. అంతకుముందు 2023-24లో 6.5 శాతంగా ఉన్న వృద్ధి రేటు గణనీయంగా పెరగడం సానుకూల పరిణామం. రెండో త్రైమాసికంలో వ్యవసాయ రంగం 13.5 శాతం, పారిశ్రా మిక రంగం 10.6 శాతం, సేవారంగం 9.9 శాతం వృద్ధి నమోదు అయినట్లు సమాచారం. అభివృద్ధి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి. అప్పుల ఊబి నుంచి బయటపడి, సొంత ఆదాయ వనరులను పెంచుకుని, పెట్టుబడులకు గమ్యస్థానంగా, ఉపాధికి చిరునామాగా, సంపద సృష్టికి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఎదుగుతుంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మొదలైన ఈ వృద్ధి పరుగు లు ఆగకుండా సాగాలి.

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయానికి ప్రత్యేక స్థానం ఉంది. రైతుకు సాగునీరు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, మార్కెటింగ్ సౌకర్యాలు, గిట్టుబాటు ధరలు అందితే వ్యవసాయ ఉత్పత్తి పెరుగుతుంది. పోలవరం, వెలిగొండ, చింతలపూడి వంటి అనేక 36 సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా వ్యవసాయ రంగానికి శాశ్వత ప్రయోజనం చేకూర్చనున్నది. నీటి లభ్యత పెరిగితే పంటల విస్తీర్ణం, దిగుబడు లు, రైతుల ఆదాయాలు పెరిగే అవకాశం ఉంది. రాష్ట్రానికి సముద్రతీరం, పోర్టులు, జాతీయ రహదారులు, పారిశ్రామిక కారిడార్లు వంటి అనుకూలతలు ఉన్నాయి. వీటిని సద్వినియోగం చేసుకుంటే ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రధాన పారిశ్రామిక కేంద్రం గా ఎదగగలదు. తయారీ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చు. ఐటీ, పర్యాటకం, వైద్యం, విద్య, రవాణా, లాజిస్టిక్స్, ఆతిథ్య రంగాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. అమరావతి రాజధాని నిర్మాణం, విశాఖపట్నంలో ఐటీ మరియు పారిశ్రామిక కార్యకలాపాల విస్తరణ, తిరుపతి వంటి ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాల అభివృద్ధి సేవారంగానికి మరింత ఊత మివ్వగలవు. సీఎం చంద్రబాబు పెట్టుబడుల ఆకర్షణకు ప్రాధాన్యమిస్తూ రాష్ట్రా న్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. విశాఖపట్నం నుంచి తిరుపతి వరకు పారిశ్రామిక అవకాశాలను విస్తరించడం, పోర్టుల ఆధారిత అభివృద్ధి, పారిశ్రా మిక కారిడార్లను బలోపేతం చేయడం ద్వారా రాష్ట్రానికి కొత్త ఆర్థిక అవకాశాలు ఏర్పరుస్తున్నారు. అందుకే పెట్టుబడులను ఆకర్షించడం రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తుకు అత్యంత కీలకం.

రోడ్లు, రైల్వేలు, పోర్టులు, విమానాశ్రయాలు, సాగునీటి ప్రాజెక్టులు, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు అభివృద్ధికి పునాదులు. ఇవి బలంగా ఉంటేనే పరిశ్రమలు వస్తాయి, ఉత్పత్తు లు మార్కెట్లకు చేరతాయి, రవాణా ఖర్చులు తగ్గుతాయి. 2026-27 బడ్జెట్‌లో మూలధన వ్యయం కోసం రూ.48,698 కోట్లు కేటాయించారు. ఇది 2025-26 సవరించిన అంచనాలతో పోలిస్తే 47 శాతం అధికం. సాగునీరు, వరద నియంత్రణ, తాగునీరు, పారిశుధ్యం, పట్టణాభివృద్ధి వంటి రంగాలకు కూడా ప్రాధాన్యం ఇచ్చారు. అమరావతి నిర్మాణం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు దీర్ఘకాలిక పెట్టుబడిగా మారనుంది. రాజధాని నిర్మాణంతో నిర్మాణ రంగం, రియల్ ఎస్టేట్, రవాణా, హోటళ్లు, సేవా రంగం, ఉపాధి అవకాశాలు విస్తరించనున్నాయి. చంద్రబాబు ఒకవైపు సామాజిక భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ మరోవైపు ఆదాయ వనరులను విస్తరించాల్సిన బాధ్యతను తీసుకున్నారు. అన్న క్యాంటీన్లు, పింఛన్లు, తల్లికి వందనం, రైతులకు అండ వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల కొనుగోలు శక్తిని పెంచే దిశగా కూడా ప్రభావం చూపగలవు. ఆదాయం పెరుగుతోందని సంతోషించడం ఎంత ముఖ్యమో, ఆ ఆదాయాన్ని నిలకడగా పెంచుకోవడం అంతకంటే ముఖ్యం. ఆర్థికంగా ఒడిదుడుకులు ఎదుర్కొన్న ఆంధ్రప్రదేశ్ నేడు ఆదాయ వృద్ధిలో తనదైన ముద్ర వేస్తోంది. జీఎస్టీ వసూళ్లలో దక్షిణాది రాష్ట్రాలన్నింటినీ వెనక్కి నెట్టి 24 శాతం వృద్ధితో అగ్రస్థానంలో నిలవడం యాదృచ్ఛికం కాదు. రాష్ట్రంలో మారుతున్న ఆర్థిక వాతావరణానికి, పెరుగుతు న్న వాణిజ్య కార్యకలాపాలకు ఇది నిదర్శనం. నిర్మాణ రంగంలో దూసుకుపోతున్న ప్రగతి, మౌలిక సదుపాయాల కల్పనకు పెరు గుతున్న ప్రాధాన్యం, పారిశ్రామిక పెట్టుబడులకు అనుకూల వాతావరణం. ఇవన్నీ కలిసొచ్చి ఆదాయ వృద్ధికి బాటలు వేస్తున్నాయి. అభివృద్ధి వేగం పెరిగితే ఆదాయం పెరుగుతుంది. ఆదాయం పెరిగితే సంక్షేమం, మౌలిక సదుపాయాలకు మరిన్ని అవకాశాలు ఏర్పడతాయి.

**- నీరుకొండ ప్రసాద్**

జోన్ - 1 (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అరకు)

చైతన్యరథం



# విజ్ఞత చూపిన విశాఖ ప్రజలు

## తాజా గెలుపుపై ఎంపీ మతుకుమల్లి శ్రీ భరత్ విశ్లేషణ

విశాఖపట్నం (చైతన్యరథం): జీవీఎంసీ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమికి ప్రజలు అందించిన విజయంపై విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ హర్షం వ్యక్తం చేశారు. విశాఖ నగర అభివృద్ధి, ప్రశాంతత, పునర్నిర్మాణం, మెరుగైన పాలనను ఆకాంక్షిస్తూ ప్రజలు తమ తీర్పును వెల్లడించారని పేర్కొన్నారు. కూటమిపై విశ్వాసం ఉంచి విజయాన్ని అందించిన విశాఖ నగర ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. విశాఖలోని ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, 2024లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో ప్రారంభమైన అభివృద్ధి ప్రయాణానికి జీవీఎంసీ ఎన్నికల ఫలితాలు మరింత ఉత్సాహాన్ని అందించాయని అన్నారు. ఈ ఎన్నికల్లో కూటమి నాయకులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేశారని శ్రీభరత్ తెలిపారు. ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో నాయకులు, శ్రేణులు సమష్టిగా కృషి చేయడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి కృషిని అభినందించారు. కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, జీవీఎంసీ ఎన్నికలను పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా పేపర్ బ్యాలెట్ విధానంలో నిర్వహించామని చెప్పారు. కొన్ని వార్డుల్లో కూటమి అభ్యర్థులు స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలైనప్పటికీ ప్రజల తీర్పును గౌరవిస్తున్నామని, ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమని పేర్కొన్నారు. దాదాపు 37 సంవత్సరాల తర్వాత, 1987లో డి.వి. సుబ్బారావు మేయర్‌గా ఎన్నికైన అనంతరం మళ్లీ ప్రత్యక్ష ఎన్నికల ద్వారా తెలుగుదేశం పార్టీ, కూటమి తరఫున మేయర్ పీఠాన్ని దక్కించుకోవడం విశేషమని శ్రీభరత్ పేర్కొన్నారు. కూటమి మేయర్ అభ్యర్థి డాక్టర్ ముక్కా శ్రావణి విద్యావంతురాలు, యువ నాయకురాలిగా నగర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఆమె నాయకత్వంలో కృషి కొనసాగుతుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కూటమి మేయర్ అభ్యర్థి డాక్టర్ ముక్కా శ్రావణి, విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, టీడీపీ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు చోడే పట్టాభిరామ్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు తదితరులు పాల్గొన్నారు.

# దుంబ్రిగూడలో కూటమి జెండా ఎగరాలి

## జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో భారీ విజయమే లక్ష్యం, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పిలుపు

అరకు (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజక వర్గం దుంబ్రిగూడ మండలంలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ శ్రేణులు ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించాయి. అరకు నుంచి దుంబ్రిగూడ మండల కేంద్రం వరకు నిర్వహించిన భారీ ప్రచార ర్యాలీలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొని కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుంబ్రిగూడ మండల జెడ్పీటీసీ కూటమి అభ్యర్థి శ్రీమతి కొన్నేటి మాలతికి గాజు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మండలంలోని అన్ని ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులను కూడా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం వంటి రంగాల అభివృద్ధికి సమష్టి కృషి అవసరమని తెలిపారు. దుంబ్రిగూడ మండలంలోని ప్రతి గ్రామంలో కూటమి అభ్యర్థులకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా పనిచేస్తూ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆశీర్వాదం, కార్యకర్తల కృషితో జెడ్పీటీసీతో పాటు అన్ని ఎంపీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధిస్తారనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. అరకు నుంచి దుంబ్రిగూడ వరకు సాగిన ఈ భారీ ప్రచార ర్యాలీ కూటమి శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, అరకు నియోజకవర్గ పరిశీలకులు బుద్ధ నాగజగదీశ్, అల్లూరి జిల్లా ఎన్నికల పరిశీలకులు ఎమ్మెల్సీ రాజశేఖర్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీ సంఖ్యలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు మంత్రి సవిత రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి బలపరిచిన జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ రోడ్‌షోలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఆఖరి రోజు మరింత ఉధృతంగా ఎన్నికల ప్రచారం

## రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల పర్యటనకు అనూహ్య స్పందన

రాప్తాడు (చైతన్యరథం): నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం చివరి రోజు ముమ్మరంగా సాగింది. ఎమ్మెల్యే పరిటాల సునీతకు ప్రజల నుంచి అనూహ్యమైన జనస్పందన, ఘన స్వాగతం లభించడంతో నియోజకవర్గమంతా టీడీపీ విజయం ఖాయమన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. చివరి రోజు ప్రచారంలో భాగంగా రామగిరి, అనంతపురం రూరల్ మండలాల్లో భారీ ర్యాలీలు, రోడ్ షోలు నిర్వహించారు. ప్రచారంలో భాగంగా రామగిరి మండలం, పేరూరు గ్రామంలో నిర్వహించిన భారీ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార ర్యాలీలో ఎమ్మెల్యే సునీత పాల్గొన్నారు. రామగిరి మండల జడ్పీటీసీ అభ్యర్థి బైనేని శిరీష, పేరూరు ఎంపీటీసీ-1 అభ్యర్థి వడ్డే లక్ష్మీదేవిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతపురం రూరల్ మండలం, రాచానపల్లి పంచాయతీ పరిధిలోని సిండికేట్ నగర్‌లో వెలసిన శ్రీ రామాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సిండికేట్ నగర్, కామారుపల్లి, పాపంపేట, ఆకుతోటపల్లి, కందుకూరు గ్రామాలలో ముగింపు ప్రచారం హోరెత్తింది. ఆయా గ్రామాల్లో కూటమి తరఫున పోటీ చేస్తున్న అనంతపురం రూరల్ మండల జడ్పీటీసీ అభ్యర్థి ఎం.మాధవి, రాచానపల్లి ఎంపీటీసీ-1 అభ్యర్థి రమ్య, రాచానపల్లి ఎంపీటీసీ-2 అభ్యర్థి నల్లమ్మ, కామారుపల్లి ఎంపిటిసి అభ్యర్థి బోయ యల్లప్ప, ఏ.నారాయణపురం ఎంపీటీసీ-4 (జనసేన) అభ్యర్థి రాపా రాధ, ఏ.నారాయణపురం ఎంపీటీసీ-5 (బీజేపీ) అభ్యర్థి చైతన్య కిషోర్, ఏ.నారాయణపురం ఎంపీటీసీ-6 అభ్యర్థి కుమ్మరి రామాంజనేయులు, ఏ.నారాయణపురం ఎంపీటీసీ-7 అభ్యర్థి రావూరి శ్రీలేఖ, ఆకుతోటపల్లి ఎంపీటీసీ-1 అభ్యర్థి ఈడిగ మేకల వెంకట చలపతి, కందుకూరు ఎంపీటీసీ-2 అభ్యర్థి బండారు సుబ్బమ్మ గార్లను అఖండ మెజారిటీతో గెలిపించాలని సునీత పిలుపునిచ్చారు. అలాగే ఇప్పటికే ఏకగ్రీవమైన ఆకుతోటపల్లి ఎంపీటీసీ-2 అభ్యర్థి పోలా వీణాప్రియ, కందుకూరు ఎంపీటీసీ-1 అభ్యర్థి ఓబిలేసుల పరిధిలోని ఓటర్లంతా జడ్పీటీసీ అభ్యర్థి మాధవి కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కామారుపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై చిన్నంపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు ముఖ్య వైసిపి కార్యకర్తలు వైసిపిని వీడి, ఎమ్మెల్యే సునీత సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ వైసిపి అడ్డగోలు విమర్శలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నరేళ్ల కాలంలో రాప్తాడు నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో మొత్తం అభివృద్ధి చేసి చూపించామని స్పష్టం చేశారు. రోడ్లు, తాగునీరు, సాగునీరు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, ఇండస్ట్రియల్ పార్కులు, విలేజ్ క్లినిక్‌ల నిర్మాణంతో పల్లెల రూపురేఖలు మార్చామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీతో ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని చేర్చామని వివరించారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని, నియోజకవర్గాన్ని సర్వనాశనం చేసి, రూపాయి అభివృద్ధి చేయని వైసిపి నాయకులు ఈరోజు ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం చేసిన ఈ రికార్డు స్థాయి ప్రగతిని చూసి ఓర్వలేక వైసిపి నాయకులు అడ్డగోలుగా, అసత్య విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. గత పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసిపికి ఈ స్థానిక ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ప్రజలంతా కలిసి మరోసారి గట్టి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

జోన్ - 2 (కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)

చైతన్యరథం

# మున్సిపోల్స్ ఫలితాలు.. ప్రజాభిప్రాయానికి ప్రతీకలు!

## రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు



కాకినాడ (చైతన్యరథం): తాజాగా వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ఉద్యోగులు, ప్రజలు కూటమి ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నారనే విషయాన్ని మరోసారి స్పష్టం చేస్తున్నాయని రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు అన్నారు. వైకాపాను ప్రజలు గోదావరిలో కలిపేశారని వ్యాఖ్యానించారు. పులివెందుల, పుంగనూరుతో పాటు అన్ని స్థానాల్లోనూ వైసీపీ చేతులెత్తేసిందని, జగన్ రెడ్డి రోడ్లపై కూర్చుని నిరసనలు తెలిపినా ప్రజల తీర్పును మార్చలేకపోయారని విమర్శించారు. ప్రజలు అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనకు పెద్దపీట వేస్తున్న కూటమి వైపు నిలుస్తున్నారని పేర్కొన్నారు. కాకినాడ కొప్పవరం కార్యాలయంలో సామర్లకోట నుంచి కూటమి తరఫున పోటీ చేస్తున్న జడ్పీటీసీ అభ్యర్థి ముసిరెడ్డి శ్రీరాములు, ఎంపీటీసీ అభ్యర్థి బండే చంద్రకళ రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబును కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ వారికి తన మద్దతు తెలియజేసి, భారీ మెజారిటీతో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఎల్లుండి జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ కూటమి పార్టీలు తమ సత్తా చాటబోతున్నాయని ఎంపీ సానా సతీష్ బాబు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు మరోసారి కూటమికే పట్టం కట్టబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సామర్లకోటకు చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బందరు విజయంతో బాధ్యత మరింత పెరిగింది

**మచిలీపట్నం టీడీపీ కార్యాలయంలో అంబరాన్నంటిన కూటమి నేతల సంబరాలు, అభివృద్ధి చేసేదెవరో.. అరాచకాలకు పాల్పడేదెవరో ప్రజలు గుర్తించారు, రాష్ట్ర వ్యాప్తంగా వన్ సైడ్ వార్ అనేలా మున్సిపల్ ఫలితాలు శుభపరిణామం, వైసీపీ నేతలు ఆరోపణలు చేయడం కాదు.. ఆత్మవిమర్శ చేసుకోవాలి, మంత్రి కొల్లు రవీంద్ర చురకలు**





మచిలీపట్నం (చైతన్యరథం): రాష్ట్ర అభ్యర్థులు బొటాబొటీ మెజార్టీతో గెలుపొందారు. కుల మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా చేసిన అభివృద్ధి సంక్షేమానికి ప్రజలు చూపిన ఆదరణ సంతోషంగా ఉంది. ఈ విజయం మరింత బాధ్యత పెంచింది. మచిలీపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రపథంలో నిలుపుతాం. ప్రత్యేకంగా ఈ ఎన్నికల్లో మహిళలు, యువతకు అధిక ప్రాధాన్యమిచ్చాం. వారిపై ప్రజలు చూపించిన ఆదరణకు ఎప్పుడూ కట్టుబడి ఉంటాం.

వైసీపీ నాయకులకు మతి భ్రమించి ఏం వాగుతున్నారో అర్థం కావడం లేదు. ఓటమి భయంతో నిన్నటి వరకు ఎన్నికలు జరగకుండా అడ్డుకోవాలని ప్రయత్నించారు. బందరు రూరల్ మండలంలో కూడా ఎన్నికలు జరగకుండా కోర్టులో కేసులు వేశారు. కానీ ప్రజాభిప్రాయానికి కోర్టులు మద్దతిచ్చి ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయి. పేర్నినాని ఎమ్మెల్యేగా ఉండి కూడా స్థానిక ఎన్నికలు జరపకుండా తప్పించుకున్నాడు. ప్రజాప్రతినిధులు లేకుండా అభివృద్ధిని అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నారు. తుపాను సమయంలో కౌంటింగ్ అవసరమా అంటున్నాడు. అదే పెట్టకుండా ఉంటే ఇంకో రకమైన కామెంట్ చేసేవాడు. వైసీపీ నేతలకు ఛాలెంజ్ చేస్తున్నా. మరో రెండు రోజుల్లో జరగబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కూడా 100 స్ట్రైక్ రేట్ సాధిస్తాం. వాళ్లు గెలిస్తే తమ సత్తా అంటారు. ఓడిపోతే ఈవీఎంలు అంటూ మాయ మాటలు చెప్పడానికి సిగ్గుండాలి. ఐదేళ్ల వైసీపీ పాలనను ప్రజలు చూశారు. అందుకే 2024 ఎన్నికల్లో ఘోరమైన ఫలితాలిచ్చారు. ఇప్పుడు స్థానిక ఎన్నికల్లో అంతకు మించిన ఫలితాలు చూపిస్తున్నారు. వైసీపీ నేతలు ఆరోపణలు చేసే ముందు ఆత్మవిమర్శలు చేసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర చురకలంటించారు. ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు. కూటమి ప్రభుత్వం రెండున్నరేళ్ల పాలనలో చేసిన సంక్షేమం, అభివృద్ధిపై ప్రజలు సంపూర్ణమైన విశ్వాసం ప్రకటించారు. వన్ సైడ్ వార్ అనేలా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో తీర్పు ఇచ్చినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు. మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌కు జరిగిన ప్రత్యక్ష ఎన్నికల్లో తొలి మేయర్‌గా ఏకంగా 32 వేల ఓట్లతో మెజార్టీతో గెలుపొందినందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. మచిలీపట్నం ప్రజలు కూటమి పట్ల చూపిన విశ్వాసానికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నాను. ఈ స్థాయి విజయానికి కూటమి నాయకుల సమన్వయమే లక్ష్యం. 60 సీట్లలో 49 సీట్లు కూటమి గెలుచుకోవడం ఆనందంగా ఉంది. అన్ని డివిజన్లలోనూ భారీ విజయం అందించారు. అదే సమయంలో వైసీపీ

**మదనపల్లి పట్టణం 14వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్‌గా జనసేన పార్టీ తరపున ఎన్నికైన లక్ష్మి దీపిక డిక్లరేషన్ తీసుకొని, వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి అభినందించిన మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా, రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాలివీడు మండలం జడ్పీటీసీ అభ్యర్థి సుగవాసి ప్రసాద్ బాబు, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధిస్తూ, 14వ వార్డు అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ లక్ష్మి దీపికకు శుభాకాంక్షలు తెలియజేశారు.**





**కొవ్వూరు మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన కంఠమణి విజయలక్ష్మికి ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని అందజేసిన అధికారులు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.**

# తుపాను బాధితులందరినీ ఆదుకుంటాం

## రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు భరోసా

పాలకొల్లు (చైతన్యరథం): తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరినీ కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు భరోసా ఇచ్చారు. తుఫాన్ ప్రభావిత గ్రామ చించినాడలో భారీ వర్షం లో ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరించారు . గ్రామంలో అభివృద్ధి కొనసాగాలంటే కూటమి జడ్పిటిసి , ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించాలని, పనిచేయలేని వారికి ఓటు వేసిన వృధానేనని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో గ్రామంలో అభివృద్ధి జరిగిందని, మళ్లీ నేడు కూటమి ప్రభుత్వంలో జరుగుతుందని తెలిపారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో రూపాయి అభివృద్ధి నోచుకోలేదన్నారు. తుఫాన్ లో నష్టపోయిన రైతులు, ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో మద్దతు తెలిపి కూటమి పార్టీలకు పట్టం కట్టారని పేర్కొన్నారు. పనిచేసే ప్రభుత్వానికి, ప్రజల కోసం నిరంతరం శ్రమించే నాయకులకు ప్రజలు అండగా నిలిచినప్పుడే అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు.తుఫాన్ కారణంగా అమలాపురం, నర్సాపురం నియోజకవర్గాల్లో తీవ్రంగా నష్టపోయిన ప్రాంతాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా పరిశీలించి రైతుల కష్టాలను తెలుసుకున్నారని తెలిపారు. రైతులను ఆదుకునే ఉద్దేశంతో వరి పంట నష్టపరిహారాన్ని హెక్టారుకు రూ.16 వేల నుంచి రూ.25 వేలకు పెంచి అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వరి పంటతో పాటు కొబ్బరి, అరటి పంటలు, ఇళ్లకు జరిగిన నష్టాన్ని కూడా సమగ్రంగా అంచనా వేయాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు.పంట నష్టాల అంచనాలో అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది ఎలాంటి అలసత్వం వహించకూడదని మంత్రి హెచ్చరించారు. బాధితులందరికీ న్యాయం జరిగేలా పారదర్శకంగా నష్టాలను నమోదు చేయాలని సూచించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మత్స్యకారులు, చేనేత కార్మిక కుటుంబాలకు 50 కేజీల బియ్యంతో పాటు కేజీ చొప్పు ఆయిల్, కందిపప్పు, పంచదార, బంగాళాదుంపలు, ఉల్లిపాయలు వంటి నిత్యావసర సరుకులను అందిస్తున్నట్లు తెలిపారు. వరదలు, తుఫాన్ చరిత్రలో మొదటిసారిగా నష్టపోయిన తెల్ల రేషన్ కార్డు కలిగిన అన్ని వర్గాల కుటుంబాలకు కూడా 10 కేజీల బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. బాధితులు ఇబ్బందులు పడకుండా తక్షణ సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తుఫాన్లు, వరదలు సంభవించినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి జగన్ హెలికాప్టర్లలో వచ్చి గాలిలోనే పరిస్థితులను పరిశీలించి వెళ్లిపోయేవారని మంత్రి విమర్శించారు. పంట పొలాలను పరిశీలించేందుకు వెళ్లే మార్గాల్లో హైవేల వెంట టెంఎ పెండల్స్, గ్రీన్ కార్పెట్లు, భారీ కేడ్లు, పరదాలు ఏర్పాటు చేసుకుని రైతులను పరామర్శించేవాడు అన్నారు. అందుకు భిన్నంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులు, బాధితుల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కార చర్యలు చేపడుతున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొంటూ ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. అతివృష్టి, అనావృష్టి వంటి ప్రకృతి విపత్తులు ఎదురైనప్పటికీ ప్రజలకు నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు, నష్టం జరిగిన ప్రాంతాల్లో తక్షణ సహాయక చర్యలు అమలు చేస్తున్నామని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. బాధితులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు.



# కూటమికి పట్టంగట్టిన పట్టణ ఓటర్లు

## ఎమ్మెల్యే యార్లగడ్డ ధన్యవాదాలు



మున్సిపల్స్ లో కూటమికి పట్టం కట్టిన ఓటర్లకు ధన్యవాదాలు : యార్లగడ్డ

గన్నవరం (చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి పార్టీలకు మున్సిపల్ ఎన్నికల్లో పట్టం కట్టిన ఓటర్లకు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌లో రాష్ట్ర ప్రజలందరూ కూటమి వైపే వున్నారన్న విషయం తేటతెల్లమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్, నగర పంచాయతీ ఎన్నికల ఫలితల్లో దాదాపు 90 శాతానికి పైగా కూటమి అభ్యర్థులు విజయం సాధించటం కూటమి పై ప్రజల నమ్మకాన్ని సూచిస్తుందన్నారు. ఢిల్లీ నుండి గల్లీ వరకు ఒకే పార్టీ అధికారంలో ఉంటే అభివృద్ధి కి ఢోకా ఉండదన్న ప్రధాని మోడీ పిలుపుకు ప్రజలు స్పందించి ఇంతటి ఘనవిజయాన్ని ఇచ్చారని అనందం వ్యక్తం చేసారు. ఎన్నికల్లో ఘోర పరాభవాన్ని ముందే ఊహించిన వైసిపి స్థానిక ఎన్నికలను అడ్డుకునేందుకు కోర్టుల్లో కేసులు వేసి శత విధాల ప్రయత్నించిందని వారి ప్రయత్నాలను గమనించిన ప్రజలు వారికి తగిన బుద్ధిచెప్పి కూటమి పార్టీలకు తమ మద్దతు తెలియజేయడం సంతోషకరమన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 11 స్థానాలకే పరిమితమైనప్పటికీ తమ వైఖరిని మార్చుకొని వైసిపి నాయకత్వం రప్ప రప్ప అంటూ ప్రజలపై దాడులకు దిగటం శోచనీయం అన్నారు. అబద్ధపు ప్రచారాలతో ప్రజలను పక్కదారి పట్టించేందుకు ఎన్నో విధాలుగా ప్రయత్నించిన వైసీపీకి ప్రజల తీర్పు చెంపపెట్టు లాంటిదన్నారు. రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ కూటమికి మద్దతు తెలిపినట్లు ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని యార్లగడ్డ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ప్రజలతోపాటు, ప్రభుత్వ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉన్నట్లు ఈ ఫలితాలు వెల్లడించాయని ప్రజల ఆశయాలకు అనుగుణంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని వెంకట్రావ్ హామీ ఇచ్చారు. అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పవన్ కళ్యాణ్ మద్దతుతో ప్రధానమంత్రి మోడీ అండగా ఉండటంవల్ల రాష్ట్రం అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని తెలిపారు. ఎన్నికల్లో చావుతప్పి కన్నులోట్టపోయిన వైసిపి ఇప్పటికైనా తమ వైఖరిని మార్చుకుని రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు. గెలుపొందిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియచేసిన వెంకట్రావ్ ఇదే రీతిగా రేపు జరగనున్న ఎంపిటిసి, జడ్పిటిసి, గ్రామ సర్పంచ్ ఎన్నికలలో కూటమి అభ్యర్థులకు మద్దతునిచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.




# విజ్ఞత చూపిన ఉయ్యూరు పజలు

## పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ధన్యవాదాలు

ఉయ్యూరు (చైతన్యరథం): ఉయ్యూరు మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి భారీ విజయాన్ని కట్టబెట్టిన ప్రజలకు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పారదర్శక పాలన అందిస్తూ, అభివృద్ధి పథంలో ఉయ్యూరును ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనమలూరు వైసీపీ నియోజకవర్గ నాయకుడికి ఇప్పటివరకు సగం సినిమానే చూపించామని, అసలు సినిమా ముందుందని వ్యాఖ్యానించారు. వైసీపీ నేత చక్రవర్తికి సవాల్ విసురుతూ.. చాలెంజ్‌కు సిద్ధమైతే ఇప్పటికైనా రావాలని ఘాటుగా విమర్శలు సంధించారు. అభివృద్ధితోనే ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్నామని, మాటలతో కాకుండా చేతలతో అభివృద్ధి చేసి చూపిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఉయ్యూరు ప్రజలు టీడీపీకి భారీ స్థాయిలో విజయాన్ని అందించడం తమపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. ప్రజలకు పారదర్శకంగా సేవలందిస్తూ, పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. అనంతరం ఎన్నికల్లో విజయం సాధించిన టీడీపీ వార్డు అభ్యర్థులను ఎమ్మెల్యే బోడె ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ అభినందించారు. పార్టీ విజయానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలను ప్రశంసించారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ ఉయ్యూరు అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని విజేతలకు సూచించారు.

# కూటమికి పట్టం కట్టిన కృష్ణా ప్రజలు

## కృష్ణాజిల్లా టీడీపీ అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి

మచిలీపట్నం (చైతన్యరథం): మచిలీపట్నం కార్పొరేషన్, ఉయ్యూరు, పెడన మున్సిపాలిటీల్లో కూటమి అభ్యర్థులకు,ప్రభుత్వానికి ప్రజలు జేజేలు పలికి అత్యంత మెజార్టీలు ఇచ్చి గెలిపించినందుకు కార్పొరేషన్, పురపాలక సంఘాల ప్రజలకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర గౌడ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. కూటమిని రాష్ట్రంలో ప్రజలు పెద్ద ఎత్తున ఆదరించాలని కృష్ణా జిల్లాలో కూడా ఏకపక్షంగా పట్టం కట్టారని ఆనందం వ్యక్తం చేశారు. ఉయ్యూరు పురపాలక సంఘంలో 32 వార్డులకు గాను 28 వార్డులకు కూటమి అభ్యర్థులను గెలిపించారని, అలాగే పెడన పురపాలక సంఘంలో 28 వార్డులకు 25 వార్డుల్లో కూటమి అభ్యర్థులను గెలిపించారని, మచిలీపట్నం కార్పొరేషన్ లో 60 డివిజన్లలో 49 డివిజన్లను కూటమికి ప్రజలు కట్టబెట్టారని చెప్పారు. ఎంత మంచి మెజార్టీ ఇచ్చిన ప్రజల రుణం తీర్చుకోలేనిది అన్నారు. కార్పొరేటర్లకు 81 శాతం, కౌన్సిలర్లకు మేయర్, చైర్మన్‌లకు స్ట్రైక్ రేట్ ఇచ్చి కూటమిని బలపరిచిన ప్రతి ఒక్క ఓటరుకు గురుమూర్తి ధన్యవాదాలు తెలిపారు. కృష్ణాజిల్లా ప్రజానీకానికి గురుమూర్తి ప్రత్యేకించి విన్నపం చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో కూటమి అధికారంలో ఉందని కూటమిని గెలిపిస్తే మంచి జరుగుతుందని అన్నారు. గత ఐదేళ్లుగా స్థానిక సంస్థలు అన్ని వైసిపి



అధికారంలోనే ఉన్నాయని స్థానిక సంస్థలకు కేటాయించిన 8664 కోట్లు వైసిపి ప్రభుత్వం దారి మళ్ళించిందని స్థానిక సంస్థలను భ్రష్టు పట్టించి పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. కూటమి అభ్యర్థులను గెలిపిస్తేనే మంచి జరుగుతుందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే 1,33,000 కోట్లతో స్థానిక సంస్థలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లిందని, రోడ్లు తాగునీరు డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేసి పెద్ద ఎత్తున మంచి కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ లకు అండగా ప్రధాని మోడీ రాష్ట్ర అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని, పట్టణాలలో, అందుకే మంచి స్ట్రైక్ రేటుతో ప్రజలు గెలిపించారని, పల్లెల్లో కూడా కూటమికి ప్రజలు పట్టం కట్టాలని కోరారు. వైసీపీకి ఓటు వేస్తే దండగేనని, ఎలాంటి అభివృద్ధి చేయలేరని అన్నారు. ఈనెల 5వ తేదీన జరగనున్న కృష్ణాజిల్లాలోని 27 జడ్పిటిసి, 27 మండలాలకు ఎంపీటీసీలను కూటమి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని మెరుగైన సమాజ నిర్మాణానికి దోహదపడాలని గురుమూర్తి పిలుపునిచ్చారు.

## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే విజయలక్ష్మి గజపతి రాజు

విజయనగరం (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా విజయనగరం మండలం కొండకరకాం, ద్వారపూడి గ్రామాలలో శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి కూటమి పార్టీలు బలపర్చిన జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం గ్రామంలో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. జడ్పీటీసీ అభ్యర్థి వేచలపు శ్రీనివాసరావు, కొండకరకాం ఎంపీటీసీ అభ్యర్థిని రాంబార్కి రామునాయుడు, గెద్ద అప్పలకొండ, ద్వారపూడి ఎంపీటీసీ అభ్యర్థిని బొద్దుల హైమావతి పాల్గొన్నారు.





# ఆపదలో అండగా.. సాయానికి ముందుగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి!

మురస తుఫాన్ తీవ్రతతో మంగళవారం నియోజకవర్గవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు యడ్లపాడు మండలం తిమ్మాపురం వద్ద నక్కవాగు వరద జాతీయ రహదారిపైకి చేరింది. రహదారిపై ప్రయాణిస్తున్నకారు, ద్విచక్రవాహనం నీటి ప్రవాహంలో అదుపు తప్పికొట్టుకుపోయాయి. సమాచారం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే ప్రత్తిపాటి హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. రెవెన్యూ,పోలీస్ సిబ్బంది సాయంతో పరిస్థితిని సమీక్షించి, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి ఎన్.డీ.ఆర్.ఎఫ్ బృందాలను రప్పించి దగ్గరుండి గాలింపు

## గల్లంతయిన వారి కోసం గాలింపు

చర్యలు చేపట్టారు. ఒకవైపు జోరున వర్షం పడుతున్నా పరిస్థితిని సమీక్షిస్తూ, ప్రత్తిపాటి ఎన్డీఆర్ఎఫ్, పోలీస్ బృందాల సమన్వయంతో గాలింపు చర్యలు తీవ్రతరం చేశారు, భారీ వర్షం, వరద ప్రవాహం పెరగడం. చీకటి కావడంతో గాలింపుకు ఇబ్బందిగా ఉందని అధికారులు ప్రత్తిపాటికి తెలిపారు. రాత్రి వేళలోనూ వాగుకు ఇరువైపులా గాలించాలని, గల్లంతైన వారు ఎక్కడో ఒకచోట చిక్కుకుపోయి ఉండొచ్చని ప్రత్తిపాటి సూచించారు. దాంతో అధికారులు తిరిగి వెతుకులాట కొనసాగించారు. కానీ గల్లంతైన వారి ఆచూకీ లభించలేదు. ఘటనా ప్రదేశానికి చేరుకున్న వెంటనే తొలుత వాహనదారుల గల్లంతుపై ప్రత్తిపాటి గ్రామస్తులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కారులో ఉన్న నలుగురు, బైక్ పైఉన్న ముగ్గురు మొత్తం ఏడుగురు నీటిలో కొట్టుకుపోయారని, తాళ్లసాయంతో 5 గురిని కాపాడామని, కారులోని ఒకరు.. బైక్ పై ఉన్న ఒకరు వరదలో గల్లంతయ్యారని గ్రామస్తులు ప్రత్తిపాటికి తెలిపారు. వెంటనే స్పందించి వరదలో చిక్కుకున్నవారిని కాపాడిన గ్రామస్థుల్ని ఈ సందర్భంగా ప్రత్తిపాటి అభినందించారు.

# అసర్ల గంగమ్మ ఆశీస్సులతో ప్రచారానికి శ్రీకారం!

## పాల్గొన్న మంత్రి మండిపల్లి, జడ్పీటీసీ అభ్యర్థి సుగవాసి



గాలివీడు (చైతన్యరథం): మండలంలో తెలుగుదేశం పార్టీ, కూటమి ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఉదయం పేరంపల్లె గ్రామంలోని అసర్ల గంగమ్మ అమ్మవారి ఆలయంలో రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాలివీడు జడ్పీటసీ అభ్యర్థి సుగవాసి ప్రసాద్ బాబు, మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి పూజలు నిర్వహించారు.

అనంతరం పేరంపల్లె, గోపనపల్లె గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పేరంపల్లె, గోపనపల్లె గ్రామాల నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన సుగవాసి ప్రసాద్ బాబు, మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి గ్రామస్థాయిలో ఎన్నికల ప్రచార నిర్వహణ, నాయకులు, కార్యకర్తల సమన్వయం, ప్రజలతో మమేకం కావడం, స్థానిక సమస్యలు, ప్రజల అభిప్రాయాలపై చర్చించారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరినీ కలుస్తూ, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ సందర్భంగా పేరంపల్లె, గోపనపల్లె గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సుగవాసి ప్రసాద్ బాబు, మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డికి ఆత్మీయ స్వాగతం పలికారు. సమావేశంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని ఎన్నికల ప్రచారానికి తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల ప్రచారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజల తీర్పు అపూర్వం.. కూటమి ప్రభుత్వ ప్రభంజనం!

### కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం (చైతన్యరథం): మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బుట్టా లక్ష్మీ 11576 ఓట్లతో విజయం, 28 మంది కూటమి కౌన్సిలర్లు ఘన విజయం సాధించారు. ఎలాంటి గొడవలు, అల్లర్లు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి నిదర్శనమని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. ఈ విజయమని అభివర్ణించారు. వైసీపీ పార్టీని ఈ ప్రాంతం నుంచి తరిమి కొడతామన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఇంటికీ మంచి నీరు అందిస్తామన్నారు. రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో 5 జడ్పీటీసీలు, 64 ఎంపీటీసీ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని పేర్కొన్నారు. కంబదూరు రెబల్ జడ్పీటీసీ అభ్యర్థి గెలిచినా పవన్ కళ్యాణ్‌తో కలసి అది జనసేన ఖాతాలోకే రెబెల్ అభ్యర్థి వేముల శారద టెంకాయ గుర్తును గెలిపించి పవన్ కళ్యాణ్‌కు కానుకగా అందిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు కూడా రాకుండా ప్రజలే తీర్పు ఇస్తారన్నారు.

# సంక్షేమాభివృద్ధిని స్వాగతించిన ప్రజలు : మంత్రి సవిత వెల్లడి

పెనుకొండ (చైతన్యరథం): పెనుకొండ మున్సిపాల్టీ సహా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు అభివృద్ధికి పట్టం కడుతూ, కూటమి అభ్యర్థులకు ఓట్లేశారని, చొక్కా మడతపెడతానని బెదిరించిన జగన్ ను మడత పెట్టి పక్కన పడేశారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాబోయే పరిషత్ ఎన్నికల్లోనూ క్లీన్ స్వీప్ చేయబోతున్నామని, కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలని తెలిపారు. మంగళవారం మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో పెనుకొండ మున్సిపాల్టీలో కూటమి అభ్యర్థులు అఖండ విజయం సాధించిన అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాల్టీల్లోనూ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు జై కొట్టారన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలెండర్లు, ఉచిత బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలను ఆకట్టుకున్నాయన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అఖండ మెజార్టీతో గెలిపించారని మంత్రి సవిత తెలిపారు. పెనుకొండ మున్సిపాల్టీలో 23 వార్డులతో పాటు చైర్మన్ అభ్యర్థిని ప్రజల సహకారంతో కూటమి ప్రభుత్వం గెలుచుకుందని మంత్రి సవిత తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారన్నారు. పెనుకొండ ప్రజల ఆదరాభిమానాలతో క్లీన్ స్వీప్ చేశామన్నారు. రాబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ మున్సిపల్ ఎన్నికల మాదిరిగా క్లీన్ స్వీప్ చేయబోతున్నట్లు మంత్రి ధీమా వ్యక్తంచేశారు. పెనుకొండ నియోజక వర్గ చరిత్రలోనే గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి చేపట్టామన్ని, ప్రజలు అభివృద్ధికి వెన్నుదన్నుగా నిలుస్తూ... పరిషత్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటేయాలని పిలుపునిచ్చారు.మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన చైర్మన్ అభ్యర్థి త్రివేంద్రమూర్తి, వార్డు కౌన్సిలర్లతో ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ మంత్రి సవిత పెనుకొండ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చైర్మన్ అభ్యర్థి త్రివేంద్రమూర్తిని, వార్డు కౌన్సిలర్లను అభినందిస్తూ మంత్రి సవిత సత్కరించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.





## మంత్రి పయ్యావుల ఇలాకాలో భారీగా చేరికలు

ఉరవకొండ (చైతన్యరథం): నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. బెళుగుప్ప, కూడేరు మండలాలకు చెందిన ఐదు గ్రామాల నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతపురంలోని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్వగృహంలో ఆయన సమక్షంలో పలువురు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.అంకంపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, మాజీ బెళుగుప్ప యూత్ ప్రెసిడెంట్, మాజీ ఆదర్శ రైతు ఉగ్రారం శంకరయ్య, యు. చంద్రశేఖర్, యు. శివన్న, సుద్దుల గంగిరెడ్డి, హెచ్. రవి, చాపిరి లాలిష్, యు. అరవింద్, నారగొండ్ల వెంకటేష్‌తో పాటు పలువురు నాయకులు, వారి కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీలో చేరారు. కాలువపల్లి గ్రామానికి చెందిన చిన్న నరసింహుడు, రాచేపల్లి కుళ్లాయి, అంకె ప్రసాద్, రాచపల్లి నాగన్న, అంకె చిన్న నరసింహుడు, అంకె పెద్దన్న, రోగి పెద్దన్న, డ్రైవర్ నాగన్న, గుజ్జులు బాబు, హెచ్. మల్లన్న, హెచ్. నాగేష్, ఈడిగ సుధాకర్‌తో పాటు పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. మరుట్ల ఒకటవ కాలనీకి చెందిన వైసీపీ నాయకులు వేణుగోపాల్, శ్రీకాంత్, తరుణ్, ఆనంద్, మురళి, హేమంత్, నాగభూషణంతో పాటు పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. పి. నారాయణపురం గ్రామానికి చెందిన కమ్మే రామాంజనేయులు, కమ్మే ఈశ్వరయ్య, ఎల్. శ్రీరాములు, కె. రామమూర్తి, కె. వెంకటరాముడు, ఎల్. రామాంజనేయులు, కమ్మే చిన్న ఈశ్వరయ్య, సుబ్బర శ్రీధర్, కమ్మే ఆంజనేయ, కమ్మే లక్ష్మీనారాయణ, కమ్మే రామకృష్ణ, లాలే రామప్ప, కమ్మే హనుమంతు, బిల్లే నరేంద్ర తెలుగుదేశం పార్టీలో చేరారు. కడదరకుంట గ్రామానికి చెందిన కూర్మం అనిల్ కుమార్, అవిలిగొండ ధనుంజయ, అవిలిగొండ సిద్దయ్య, మర్రిస్వామి, రాము తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలికపై సైకో దాడి కూడా రాజకీయమేనా జగన్ : విరుచుకుపడిన ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు (చైతన్యరథం): జడ్పీ హైస్కూల్లో పదో తరగతి బాలికపై ఉన్మాది జరిపిన దారుణ దాడి ఘటన విషయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యవహరించిన తీరు పట్ల రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బాధిత బాలిక పట్ల కనీస మానవత్వం, సానుభూతి లేకుండా జగన్ కేవలం తన రాజకీయ లబ్ధి కోసమే ప్రాకులాడటం అత్యంత దుర్మార్గమని ఆమె మండిపడ్డారు. ప్రస్తుతం బెంగళూరులోని మణిపాల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధిత బాలిక క్రమంగా కోలుకుంటోందని సునీత వెల్లడించారు. బాలిక కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్వయంగా బెంగళూరు మణిపాల్ ఆసుపత్రికి వెళ్లి బాధిత బాలికను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారని తెలిపారు. అక్కడి వైద్యులతో మాట్లాడి బాలికకు అత్యంత మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారని, కుటుంబానికి పూర్తి భరోసా కల్పించారని ఆమె అన్నారు. దుఃఖంలో ఉన్న బాధిత కుటుంబం వద్దకు వెళ్లి కూడా జగన్ రాజకీయాలు మాట్లాడటం సిగ్గుచేటని సునీత దుయ్యబట్టారు. బాధిత కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం అందాలంటే తాను మళ్లీ అధికారంలోకి రావాలంటూ జగన్ వ్యాఖ్యానించడం, ఆయన అధికార ఆరాటాన్ని, దిగజారుడు రాజకీయ నైజాన్ని సూచిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికపై అమానుషంగా దాడి చేసిన నిందితుడు ఉన్మాదిపై పోలీసులు ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపితే.. దానిపై జగన్ తన మనుషులతో కోర్టులో పిల్ వేయించడాన్ని సునీత తీవ్రంగా ఆక్షేపించారు. శాంతిభద్రతలను కాపాడే పోలీసుల చర్యలను అడ్డుకుంటూ, నిందితుడికి మద్దతుగా నిలిచేలా జగన్ వ్యవహరించడం దారుణమన్నారు. ఇలాంటి ఘోరమైన విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు ఏ నాయకుడు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారో, ఏ నాయకుడు శవరాజకీయాలు చేస్తున్నారో ప్రజలంతా ఒక్కసారి ఆలోచించుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



# జనం..అభివృద్ధికి పట్టం కట్టారు!

## గెలిపొందిన చైర్మన్, కౌన్సెలర్లకు మంత్రి సవిత సత్కారం



పెనుకొండ (చైతన్యరథం): పెనుకొండ మున్సిపాల్టీ సహా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు అభివృద్ధికి పట్టం కడుతూ, కూటమి అభ్యర్థులకు ఓట్లేశారని, చొక్కా మడతపెడతానని బెదిరించిన జగన్‌ను మడత పెట్టి పక్కన పడేశారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాబోయే పరిషత్ ఎన్నికల్లోనూ క్లీన్ స్వీప్ చేయబోతున్నామని, కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలని తెలిపారు.

మంగళవారం మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో పెనుకొండ మున్సిపాల్టీలో కూటమి అభ్యర్థులు అఖండ విజయం సాధించిన అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాల్టీల్లోనూ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు జై కొట్టారన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలెండర్లు, ఉచిత బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలను ఆకట్టుకున్నాయన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అఖండ మెజార్టీతో గెలిపించారని మంత్రి సవిత తెలిపారు.

పెనుకొండ మున్సిపాల్టీలో 23 వార్డులతో పాటు చైర్మన్ అభ్యర్థిని ప్రజల సహకారంతో కూటమి ప్రభుత్వం గెలుచుకుందని మంత్రి సవిత తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారన్నారు. పెనుకొండ ప్రజల ఆదరాభిమానాలతో క్లీన్ స్వీప్ చేశామన్నారు. రాబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ మున్సిపల్ ఎన్నికల మాదిరిగా క్లీన్ స్వీప్ చేయబోతున్నట్లు మంత్రి ధీమా వ్యక్తంచేశారు. పెనుకొండ నియోజక వర్గ చరిత్రలోనే గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి చేపట్టామన్ని, ప్రజలు అభివృద్ధికి వెన్నుదన్నుగా నిలుస్తూ... పరిషత్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన చైర్మన్ అభ్యర్థి త్రివేంద్రమూర్తి, వార్డు కౌన్సిలర్లతో ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ మంత్రి సవిత పెనుకొండ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చైర్మన్ అభ్యర్థి త్రివేంద్రమూర్తిని, వార్డు కౌన్సిలర్లను అభినందిస్తూ మంత్రి సవిత సత్కరించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



# పులివెందుల అభివృద్ధే మా ధ్యేయం

## బీటెక్ రవి, మారెడ్డి లతా రెడ్డి వెల్లడి

పులివెందుల (చైతన్యరథం): జడ్పీటీసీ అభ్యర్థి బొంగాని భారతి యాదవ్‌కు మద్దతుగా కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి గారు, పులివెందుల మాజీ జడ్పీటీసీ మారెడ్డి లత రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రాంతంలోని ఎర్రబల్లె చెరువుకు నీటి అవసరం అత్యంత కీలకమని, కుప్పం ప్రాంతానికి వెళ్లే నీటిని గేట్లు ఎత్తి డైవర్ట్ చేసి ఎర్రబల్లె చెరువు నింపే బాధ్యతను తాము తీసుకున్నామని తెలిపారు. ఎలక్షన్లు వస్తుంటాయి, పోతుంటాయి కానీ ప్రాంత అభివృద్ధి, చెరువులు నిండడం, ప్రజల సంక్షేమం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎంతగా విన్నవించుకున్నా పట్టించుకోలేదని, కానీ ఇప్పుడు టీడీపీ ప్రభుత్వంలో కూటమి నాయకుల సహకారంతో చెరువుల నింపేందుకు ఈ ప్రాంత అభివృద్ధి కోసం తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. స్థానిక రైతులు, ప్రజలు పార్టీల కంటే ప్రాంత అభివృద్ధి కోసం తమకు సహకరించాలని కోరుతూ, రాబోయే రోజుల్లోనూ ఈ ప్రాంతం కోసం మరింత కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మండల అధ్యక్షుడు మర్తల జగన్మోహన్ రెడ్డి, ఈ కొత్తపల్లె ఎంపీటీసీ పుష్పనాథ రెడ్డి, పుష్పగిరి స్కూల్ కరస్పాండెంట్ ఓబుల్ రెడ్డి, యోగ నంద రెడ్డి, బాబు రెడ్డి, కూటమి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ఘన విజయం!

## ఎమ్మెల్యే ఎమ్మెస్‌రాజు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



మడకశిర (చైతన్యరథం): మున్సిపల్ ఎన్నికలలో కూటమి అభ్యర్థులు అఖండ విజయాన్ని సాధించి సరికొత్త చరిత్ర సృష్టించారు. మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 23 స్థానాల్లోనూ కూటమి కౌన్సిలర్ అభ్యర్థులు ఘన విజయం సాధించి క్లీన్‌స్వీప్ చేయడంతో కూటమి శ్రేణుల్లో పండుగ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా, మున్సిపల్ అభ్యర్థిగా బరిలో నిలిచిన గుండుమల శారద రాధాకృష్ణ అత్యధిక మెజారిటీతో ప్రత్యర్థులపై ఘనవిజయం సాధించారు. ఈ విజయం పట్ల నియోజకవర్గ ప్రజలు, కూటమి నాయకులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. కౌంటింగ్ కేంద్రం నుంచి క్యాంప్ కార్యాలయం వరకు పార్టీ శ్రేణులు, అభిమానుల కోలాహలం నడుమ అట్టహాసంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ప్రముఖుల భాగస్వామ్యం: ఈ విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి గారు ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలను అభినందించారు. అత్యధిక సంఖ్యలో తరలివచ్చిన కూటమి కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడారు. ప్రజల తీర్పును తక్కువ చేసి మాట్లాడిన వారికి, అధికారాన్ని అడ్డంపెట్టి అరాచకాలు సృష్టిద్దామని చూసిన వారికి ఈ 23 స్థానాల గెలుపు చెంపపెట్టు లాంటిది! ఇది కేవలం మున్సిపల్ గెలుపు కాదు... ప్రజాస్వామ్యంలో నిబద్ధతకు, సంక్షేమానికి ప్రజలు గుద్దిన గుండుసూది లాంటి తీర్పు. మా కూటమి గెలుపును చూసైనా మీ పద్ధతి మార్చుకోండి... లేదంటే ప్రజాగ్రహానికి మీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయం!" అని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు హెచ్చరించారు.

# పేటలో భారీ వర్షం.. జనజీవనం అస్తవ్యస్తం

## కలెక్టర్, ప్రధానాధికారుల సమన్వయంతో పరిస్థితిని సమీక్షించిన ప్రత్తిపాటి

చిలకలూరిపేట (చైతన్యరథం): మురసా తీవ్రత ధాటికి చిలకలూరిపేట నియోజకవర్గవ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. సోమవారం రాత్రినుంచే వర్షం, గాలి ప్రారంభం కావడంతో పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది, దీంతో మంగళవారం ఉదయం నుంచే ప్రత్తిపాటి అధికారులతో మాట్లాడి, ప్రజలకు ఇబ్బంది లేకుండా సహాయక చర్యలు చేపట్టారు. అధికారులకు సూచనలు ఇస్తూనే, మరోవైపు టీడీపీ నాయకులు, కార్యకర్తల సాయంతో తుఫాను ప్రభావంతో నీటమునిగిన పలువార్డులు, గ్రామాల్లో ఆహారం, వసతి ఏర్పాట్లు చేయించారు. జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా, రెవెన్యూ, మున్సిపల్, వైద్యవిభాగం, పోలీస్ అధికారులతో మాట్లాడిన ప్రత్తిపాటి ఎప్పటికప్పుడు పరిస్థితిని గమనించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వార్డుల్లో పర్యటించిన ప్రత్తిపాటి, నీటమునిగిన కాలనీలు, లోతట్లు ప్రాంత ప్రజల్ని సురక్షిత కేంద్రాలకు తరలించాలని అధికారుల్ని ఆదేశించారు, వర్షం తగ్గాక వెంటనే కాలువల్లో నీటి ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న వ్యర్థాలను తొలగించాలని, రోడ్లపైన నీరు లేకుండా చూడాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లోని వారికి భోజన సదుపాయాలు కల్పించి, వసతి ఏర్పాటు చేయాలని పట్టణ నాయకులు, కార్యకర్తలకు ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. విద్యుత్ పునరుద్ధరణ చర్యలు ముమ్మరం చేయాలని, విద్యుత్ శాఖ ఏఈని ఆదేశించారు. నేలకొరిగిన విద్యుత్ స్తంభాల స్థానంలో వెంటనే కొత్తవి ఏర్పాటు చేసి, వీలైనంత వేగంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. పట్టణంలో సహాయక చర్యల్లో నిమగ్నమై ఉండగానే నక్కవాగులో వాహనదారులు గల్లంతైన సమాచారం తనకు తెలియడంతో ప్రత్తిపాటి హుటాహుటీన అక్కడికి చేరుకున్నారు.



రాప్తాడు (చైతన్యరథం): రాప్తాడు నియోజకవర్గం, అనంతపురం రూరల్ మండలం, కందుకూరు గ్రామంలో అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలతో కలసి స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీత పాల్గొన్నారు. అనంతపురం రూరల్ మండల జడ్పీటీసీ అభ్యర్థి ఎం.మాధవి, కందుకూరు ఎంపీటీసీ-1 అభ్యర్థి ఓబిలేసు (ఏకగ్రీవం), కందుకూరు ఎంపీటీసీ-2 అభ్యర్థి బండారు సుబ్బమ్మను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.








## లండన్ వరల్డ్ ట్రావెల్ మార్కెట్‌లో

# ఏపీ పర్యాటక శాఖకు గుర్తింపు




**లండన్:** ప్రపంచ ప్రఖ్యాత పర్యాటక ప్రదర్శన వరల్డ్ ట్రావెల్ మార్కెట్ (డబ్ల్యూటీఎం) 2026లో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ తరఫున ప్రతినిధి బృందం పాల్గొంది. ఇన్‌క్రెడిబుల్ ఇండియా బృందంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక విశేషాలను అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించింది. ఈ కార్యక్రమంలో యూరప్ స్పెషల్ రిప్రజంటేటివ్ గవర్నమెంట్ ఆఫ్ ఏపీ ప్రత్యేక ప్రతినిధి జైకుమార్ గుంటుపల్లి, ఏపీఎన్ఆర్టీ కోఆర్డినేటర్లు వినోద్ మాదాల, పవిత్ర గుడిపాటి, రత్న ఉప్పల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ఏపీ పర్యాటక శాఖ స్టాల్‌ను సందర్శించారు. రాష్ట్ర పర్యాటక విశేషాలు, ప్రదర్శనలో ఏర్పాటు చేసిన అంశాలను ఆసక్తిగా పరిశీలించారు. పర్యాటక స్టాల్‌ను అభినందించారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని ప్రకృతి అందాలు, చారిత్రక కట్టడాలు, ఆధ్యాత్మిక కేంద్రాలు, సంస్కృతి, సంప్రదాయాలు, పర్యాటక ఆకర్షణలను ప్రపంచ దేశాలకు పరిచయం చేయడమే లక్ష్యంగా ఈ ప్రదర్శనలో రాష్ట్ర పర్యాటక శాఖ పాల్గొంది. అంతర్జాతీయ పర్యాటక రంగంలో ఆంధ్రప్రదేశ్‌కు మరింత గుర్తింపు తీసుకురావడంతో పాటు, విదేశీ పర్యాటకులను రాష్ట్రానికి ఆకర్షించే దిశగా డబ్ల్యూటీఎం 2026 ఒక కీలక వేదికగా నిలిచింది.










## మలేషియాలో తెలుగు ఎక్స్‌పాట్స్ అసోసియేషన్

# 10వ బ్యాడ్మింటన్ టోర్నమెంట్

**కౌలాలంపూర్:** తెలుగు ఎక్స్‌పాట్స్ అసోసియేషన్ ఆఫ్ మలేషియా ఆధ్వర్యంలో నిర్వహించిన 10వ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ షటిల్ స్మాష్ సీజన్ 3 కౌలాలంపూర్‌లోని డబ్ల్యూపీ సెంటుల్ వేదికగా రెండురోజుల పాటు అత్యంత ఘనంగా జరిగింది. మలేషియాలోని తెలుగు సమాజంలో క్రీడా స్ఫూర్తిని, ఐక్యతను, స్నేహభావాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో టీం గత కొంతకాలంగా నిరంతరం బ్యాడ్మింటన్ టోర్నమెంట్లను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో 10వసారి నిర్వహించిన ఈ టోర్నమెంట్‌కు విశేష స్పందన లభించింది. ఈ పోటీల్లో 200కు పైగా జట్లు, 215 మందికి పైగా క్రీడాకారులు పాల్గొనడం విశేషం. పిల్లలు, మహిళలు, మిక్స్‌డ్ డబుల్స్, పురుషుల డబుల్స్, వెటరన్స్ డబుల్స్ తదితర పలు విభాగాల్లో పోటీలు జరిగాయి. పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, కుటుంబసభ్యులు, ప్రేక్షకులు హాజరై ఈ క్రీడా సంబరానికి మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చారు. టీం అధ్యక్షులు అనిల్‌కుమార్ మార్గదర్శకత్వంలో నిర్వహణ కమిటీ సభ్యులందరూ సమన్వయంతో ఈ టోర్నమెంట్‌ను అత్యంత క్రమబద్ధంగా, ప్రణాళికాబద్ధంగా నిర్వహించారు. క్రీడా సమన్వయకర్తలు సుబాని, చందు టోర్నమెంట్ నిర్వహణలో కీలకపాత్ర పోషించి విశేష కృషి చేశారు. టీం ఉపాధ్యక్షుడు లక్ష్మీకాంత్ రావు, జనరల్ సెక్రటరీ ఇంద్రనీల్, మీడియా కోఆర్డినేటర్ శశి, డిప్యూటీ ఆనంద్, మహిళా సమన్వయకర్త ప్రత్యూష తదితర కమిటీ సభ్యులు ఈ కార్యక్రమ విజయవంతానికి తమ వంతు సహకారాన్ని అందించారు.



## ఏపీ అమెరికన్ అసోసియేషన్ వర్జీనియా నూతన కార్యవర్గం

**- ప్రెసిడెంట్‌గా దీప్తి వేంకటప్రగడ**

**అమెరికా:** ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అసోసియేషన్ వర్జీనియా తన కొత్త కార్యవర్గాన్ని ప్రకటించింది. ప్రెసిడెంట్‌గా దీప్తి వేంకటప్రగడ ఎన్నికయ్యారు. సెక్రటరీ, ట్రెజరర్‌గా కృష్ణ పొడగట్లపల్లి, ఉమెన్ ఛారిటీ సర్వీసెస్ చైర్‌గా పావని, కల్చరల్ చైర్‌గా గీత మాధురి, మెంబర్‌షిప్ చైర్‌గా గోపాల్ గుంటూర్ ఎన్నికయ్యారు. ఏఏఏ ఫౌండర్ హరి మోటుపల్లి, ఎంపైర్ రీజియన్ డైరెక్టర్ హనుమంతు సింహబలుడు (సింహా) ఏఏఏ ఎన్నికల పర్యవేక్షణ ప్యానెల్‌కు, కొత్తగా ఎన్నికైన టీమ్‌కి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సభ్యుల పదవీకాలం జనవరి 1, 2027 నుంచి డిసెంబరు 31, 2030 వరకు ఉంటుంది.
















## బిస్మార్క్‌లోని గవర్నర్ నివాసంలో

# తొలిసారి దీపావళి వేడుకలు

**అమెరికా:** బిస్మార్క్‌లోని గవర్నర్ నివాసంలో మొదటిసారిగా దీపావళి వేడుకలు వైభవంగా జరిగాయి. ఇందులో నార్త్ డకోటాలో ఉన్న భారతీయ-అమెరికన్ కుటుంబాలు, సామాజికవేత్తలు, వివిధ రంగాల నిపుణులు విచ్చేశారు. గవర్నర్ కెల్లీ ఆర్మ్‌స్ట్రాంగ్, ప్రథమ మహిళ కెర్స్టీ ఆర్మ్‌స్ట్రాంగ్, వ్యవసాయ కమిషనర్ డగ్ గోహ్రింగ్ దీపాలను వెలిగించారు. ఈ దీపావళి వేడుకల సందర్భంగా ప్రథమ మహిళ కెర్స్టీ ఆర్మ్ స్ట్రాంగ్ సాంప్రదాయ భారతీయ సంప్రదాయ దుస్తులను ధరించి హాజరయ్యారు. నార్త్ డకోటాకు భారతీయ-అమెరికన్లు చేసిన కీలకమైన సేవలను గవర్నర్ ఆర్మ్‌స్ట్రాంగ్ కొనియాడారు. ప్రత్యేకంగా ప్రాణాలను కాపాడుతున్న వైద్యులను, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పెంపొందిస్తున్న స్థానిక పారిశ్రామిక వేత్తలను ప్రశంసించారు. దీపావళి వేడుకల చిత్రాలను పంచుకుంటూ సియాటిల్‌లోని భారత కాన్సులేట్ జనరల్, ప్రథమ మహిళ అందించిన ఆతీ్మయ ఆతిథ్యానికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమం భారతీయ-అమెరికన్ సమాజానికి ఒక ప్రత్యేక ఘట్టమని, అలాగే భారత్, నార్త్ డకోటా మధ్య పెరుగుతున్న స్నేహానికి నిదర్శనమని పేర్కొంది.



# నిరసనల పేరుతో నిరవధికంగా ఆక్రమిస్తారా?

**- ఒకే ప్రదేశంలో రోజుల తరబడి ఆందోళనలపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు**

నిరసనల పేరిట ఎవరూ కూడా ఏ ప్రాంతాన్ని నిరవధికంగా ఆక్రమించుకోవడం వీలుకాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పండుగ సీజన్‌లో నిరసనకారుల ఆందోళనల వల్ల తమ వ్యాపారాలు దెబ్బతింటున్నాయని ఢిల్లీలోని వ్యాపార సంఘాల వారు దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. నిరసన తెలిపే హక్కు అందరికీ ఉంటుందని.. ఆందోళనలను నిర్వహించేవారిని ప్రతివాదులుగా పిటిషన్‌లో పేర్కోవాలని ఆదేశించింది. ఈ మేరకు ఢిల్లీలో సుదీర్ఘ నిరసనలపై కేంద్ర ప్రభుత్వానికి, ఇతరులకు నోటీసులు జారీ చేసింది.

నిరసనల వల్ల వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని.. పండుగల సీజన్‌లో ఆందోళనల వల్ల కన్నాట్ ప్లేస్ వ్యాపారాలు దెబ్బతిన్నాయని.. 50 లక్షల మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. సుప్రీంకోర్టు దృష్టికి వ్యాపారాల సంఘాలు తీసుకెళ్లాయి. తమకు న్యాయం చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశాయి. కాగా.. పిటిషన్‌పై విచారణ చేసిన సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. నిరసనకారులను, ఆందోళన నిర్వహించే వారిని పిటిషన్‌లో ప్రతివాదులుగా చేర్చకపోతే ఎటువంటి నిర్ణయం తీసుకోలేమని.. వారి పేర్లను కూడా పిటిషన్‌లో చేర్చాలని సూచించింది. ఆందోళనల కోసం కేటాయించిన అధికారిక ప్రదేశాలకూ ఒక సమయ పరిమితి ఉండాలని పేర్కొంది. మీరు ఒక ప్రదేశాన్ని శాశ్వతంగా ఆక్రమించుకోవడం వీలుకాదు. ఎప్పటికీ మీ అధీనంలోనే ఉంచుకోలేరు. ఇతర అంశాలపై నిరసనలు చేస్తున్నవారు కూడా ఉన్నారు. రైతులు, న్యాయవాదులు ఎక్కడికి వెళ్తారు.. ప్రతి ఒక్కరికీ నిరసన తెలిపే హక్కు ఉందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు.



కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, వ్యాపార సంఘాల తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఈ వాదనల అనంతరం సుప్రీంకోర్టు.. కేంద్ర ప్రభుత్వంతోపాటు, సంబంధిత వర్గాలకు నోటీసులు జారీచేసింది.

కాగా.. మాస్ డిటెన్షన్లు, పోలీసు బలప్రయోగాలు, మెట్రో స్టేషన్లు, ఇంటర్నెట్ సేవల నిలిపివేతపై దాఖలైన పిటిషన్లను కూడా సుప్రీంకోర్టు విచారణ జరిపింది.

# మహారాష్ట్రలో ఆహార కల్తీపై ఎఫ్‌డీఏ కొరడా

***- 19 వ్యాపార సంస్థల లైసెన్స్ రద్దు***

***- రూ.9 కోట్ల విలువైన సరుకు స్వాధీనం***

మహారాష్ట్రలో ఆహార కల్తీపై ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) కొరడా ఝళిపించింది. కల్తీకి పాల్పడుతున్న 19 వ్యాపార సంస్థల లైసెన్సులను ఎఫ్‌డీఏ సస్పెండ్ చేసింది. లైసెన్సులు రద్దయిన వ్యాపార సంస్థల్లో పతంజలి ఆయుర్వేద్ కూడా ఉంది. అంతేకాకుండా రూ.9 కోట్ల విలువైన సరుకును కూడా సీజ్ చేసింది. స్పెషల్ ఫెస్టివ్ సీజన్‌లో భాగంగా ఏడు డివిజన్లలోని 114 చోట్ల ఎఫ్‌డీఏ సోదాలు చేసింది. 3.53 లక్షల కిలోల విలువైన కల్తీ సరుకును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వాటిలో పతంజలి ఆయుర్వేద్ డిస్ట్రిబ్యూటర్ అయిన ఎంఎస్ దివ్యా మహావితారక్ నుంచి




2,279.7 లీటర్ల నెయ్యిని సీజ్ చేశారు. ఆ సరుకు విలువ రూ.20.20 లక్షలు. ఛత్రపతి సంభాజీనగర్‌లో ఆ సరుకును సీజ్ చేశారు.

ఆహార భద్రత ప్రమాణాల చట్టం 2006 నిబంధనలను ఉల్లంఘించడంతో పాటు ఆహార కల్తీకి పాల్పడిన 19 వ్యాపార సంస్థల లైసెన్సులను సస్పెండ్ చేశామని అధికారులు తెలిపారు. ముంబై, అమరావతి, ఛత్రపతి శంభాజీనగర్‌లోని నమ్కీన్, స్వీట్‌మీట్, స్పైసీ తయారీ యూనిట్లలో సోదాలు చేశామని చెప్పారు. తయారీ యూనిట్లలో కంపెనీలు శుభ్రతను పాటించడం లేదని కనుగొనట్లు వెల్లడించారు. అత్యంత అపరిశుభ్రమైన వాతావరణంలో ఆహార ఉత్పత్తి చేస్తున్నారని వివరించారు. అలాగే థాణె జిల్లా భివండిలోని అవెన్యూ సూపర్‌మార్ట్ లిమిటెడ్‌లో 1,44,218 కిలోల వంటనూనెను కూడా సీజ్ చేశామని పేర్కొన్నారు. సతారాలో అమీన్ ట్రేడర్స్ నుంచి 20,560 కిలోల బియ్యం, పప్పుధాన్యాలు, బెల్లంతో పాటు ఇతర ఆహార వస్తువులను స్వాధీనం చేసుకున్నామని వివరించారు.




## పుణె మెట్రో మూడోలైన్..

**వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ**

మహారాష్ట్రలోని పుణె మెట్రో ప్రాజెక్టుకు సంబంధించిన రూ.21,800 కోట్ల విలువైన పనులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. పుణె మెట్రో మూడో లైన్ (పింక్ లైన్)ను మంగళవారం ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. దాదాపు 23 కిలోమీటర్ల పొడవైన ఈ మెట్రో మార్గం ద్వారా నగరంలోని ప్రముఖ ఐటీ హబ్ హింజేవాడి నుంచి శివాజీనగర్ వరకు మెట్రో కనెక్టివిటీ అందుబాటులోకి రానుంది. రూ.8,300 కోట్లకు పైగా వ్యయంతో దీనిని నిర్మించారు. కాగా, మాన్ నుంచి డిస్ట్రిక్ట్ కోర్టు మెట్రో స్టేషన్ వరకు ఈ కారిడార్ విస్తరించి ఉంది. ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు, నిత్యం కార్యాలయాలకు వెళ్లే ప్రయాణికులకు ఉపయోగపడనుంది.

## బాలీవుడ్‌లో మరో నటుడికి బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులు



బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్‌పై ఇటీవల లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ కాల్పులకు పాల్పడిన ఘటన సంచలనం సృష్టిస్తోంది. తాజాగా ఆ గ్యాంగ్ మరో నటుడిని టార్గెట్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. బాలీవుడ్ నటుడు తుషార్ కపూర్‌కు ఇటీవల ఆ గ్యాంగ్ సభ్యుడు 'హ్యారీ బాక్సర్' పేరిట ఓ వ్యక్తి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. తమకు రూ.5 కోట్లు ఇవ్వాలని లేదంటే హత్య చేస్తామని అతడు బెదిరింపులకు దిగాడు. దీంతో అప్రమత్తమైన తుషార్ కపూర్ వెంటనే ముంబయి క్రైం బ్రాంచ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారం ముందే నటుడు తమకు ఫిర్యాదు చేసినప్పటికీ.. భద్రతా కారణాల దృష్ట్యా ఈ విషయాన్ని బయటకు వెల్లడించలేదని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తుషార్ కపూర్ 30కిపైగా బాలీవుడ్ సినిమాల్లో నటించారు. పలు చిత్రాలకు నిర్మాతగానూ వ్యహరించారు. ప్రముఖ నిర్మాత ఏక్తా కపూర్‌కు ఈయన సోదరుడు.


## బాణసంచాపై మా ఉత్తర్వులు అమలు జరిగేలా చూడాలి

**- కేంద్రానికి సుప్రీంకోర్టు ఆదేశం**

దీపావళి సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో ఈ నెల 7,8 తేదీల్లో ఉదయం 6 నుంచి 7 గంటల వరకు, రాత్రి 8 నుంచి 10 గంటల వరకు గ్రీన్ క్రాకర్స్ మాత్రమే కాల్చుకోవడానికి సోమవారం సుప్రీంకోర్టు అనుమతిచ్చింది. అయితే, కోర్టు ఆదేశాలను ధిక్కరించి.. కొందరు వ్యాపారులు దేశ రాజధానిలో అన్ని రకాల బాణసంచా విక్రయిస్తున్నట్లు స్థానిక మీడియాలో కథనాలు వచ్చాయి. వీటి గురించి మాట్లాడుతూ.. మంగళవారం న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. 'ఈ రోజు మీడియాలో ఒక ఫొటో వచ్చింది. గ్రీన్ క్రాకర్స్ మాత్రమే కాల్చాలని మేం ఆదేశాలు ఇచ్చినప్పటికీ.. మార్కెట్లో లైసెన్స్ ఉన్నవి, లేనివి, క్యూఆర్ కోడ్ లేనివి.. ఇలా అన్ని రకాలు దొరుకుతున్నాయని అందులో పేర్కొన్నారు. ఆ టపాసుల సంగతేంటో చూడండని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో కాలుష్యాన్ని అరికట్టే ఉద్దేశంతో తాము బాణసంచాపై పరిమితులు విధించామని సుప్రీంకోర్టు పేర్కొంది. కానీ, క్షేత్రస్థాయిలో అవి సరిగ్గా అమలు కాకపోవడం పై అసహనం వ్యక్తం చేసింది. ఈ విధంగా అన్ని రకాల టపాసులు కాల్చితే దేశరాజధానిలో కాలుష్య సమస్య కచ్చితంగా తీవ్రమవుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. మతపరమైన అంశాలతో ముడిపడి ఉన్న ఆచారాలను పాటించే హక్కు వ్యక్తులకు ఉంటుందని పేర్కొంది. అయితే అది రాజ్యాంగపరమైన ఆంక్షలను అతిక్రమించకూడదని హెచ్చరించింది.

## దియా మీర్జా వీడియోని తిరిగి అప్‌లోడ్ చేయండి..

నటి దియా మీర్జా దీపావళి వీడియోను తిరిగి సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయాలని మంగళవారం బాంబే హైకోర్టు ఆదేశించింది. ఈ వీడియోపై వివాదం తలెత్తడంతో బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) సోమవారం ఆ వీడియోను సామాజిక మాధ్యమాల నుంచి తొలగించింది. ఈ వివాదంపై బాంబే హైకోర్టు స్పందిస్తూ.. ఆ వీడియోను తిరిగి అప్ లోడ్ చేయాలని బీఎంసీని ఆదేశించింది. ఈ విషయంలో కొందరు వ్యక్తులు.. సంకుచిత మనస్తత్వాన్ని ప్రదర్శించారని ఆవేదన వ్యక్తం చేసింది. పర్యావరణ పరిరక్షణ, వాయు, శబ్ద కాలుష్యాల గురించి అవగాహన కల్పించేందుకు రూపొందించిన వీడియోకు అనవసరమైన రంగులు పులమడం దురదృష్టకరమని జస్టిస్ గిరీష్ కులకర్ణి, జస్టిస్ నీలా గోఖలేలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది.



పర్యావరణ హితంగా దీపావళి పండగను చేసుకోవాలని అవగాహన కల్పించేందుకు ప్రముఖులతో వీడియో సందేశాలను చిత్రీకరించి ప్రచారం చేయాలని బీఎంసీ కమిషనర్ తీసుకున్న నిర్ణయం సరైనదేనని కోర్టు పేర్కొంది. దీనిపై కొందరు వ్యక్తులు అనవసరమైన వివాదాలను తెరపైకి తీసుకురావడం బాధాకరమని వెల్లడించింది. వీడియో పై అభ్యంతరం తెలిపిన వారిని ఉద్దేశిస్తూ.. సమాజంలోని ప్రతి వ్యక్తిని వారి మతం, కులం, వర్గంతో సంబంధం లేకుండా గౌరవించాలని స్పష్టం చేసింది. మనది లౌకిక దేశమని.. పౌరులందరూ లౌకిక స్ఫూర్తిని పెంపొందించుకోవాలని రాజ్యాంగం ఆశిస్తుందని పేర్కొంది. ఇది పర్యావరణానికి సంబంధించిన అంశం. దీనికి మతం, కులంతో సంబంధం లేదు. ఎందుకంటే ప్రతి ఒక్కరూ పీల్చే గాలి ఒక్కటే అని కోర్టు పేర్కొంది.

దియా మీర్జా వీడియో హిందూ సాంప్రదాయాలకు వ్యతిరేకంగా ఉందని బీజేపీ నేతలు కొందరు నిరసన వ్యక్తం చేసిన నేపథ్యంలో దానిని సోషల్ మీడియా నుంచి బీఎంసీ తొలగించింది.

## నడి సంద్రంలో భారత నౌకాదళ డేరింగ్ ఆపరేషన్

**- వాయుసేన సహకారంతో సముద్రదొంగల కట్టడి**

నడి సముద్రంలో వాయు సేనతో కలిసి భారత నౌకాదళం ఓ సాహసోపేత ఆపరేషన్ నిర్వహించింది. 48 గంటలపాటు పక్కా ప్లాన్‌తో ముందుకు కదిలి సముద్ర దొంగలపై విరుచుకుపడింది. వారు హైజాక్ చేసిన మత్స్యకారుల పడవను సురక్షితంగా విడిపించింది. ఎలాంటి ప్రాణనష్టం లేకుండా 20 మంది సిబ్బందిని కాపాడింది. అరేబియా సముద్రంలో ఇరాన్ ఫిషింగ్ నౌక 'అజిని'ని సోమాలియా సముద్ర దొంగలు హైజాక్ చేశారు. అక్టోబర్ 29న ఈ ఘటన జరిగింది. దీంతో భారత నేవీ రంగంలోకి దిగింది. ముంబయికి 3వేల కి. మీ. దూరంలో ఆ పడవను గుర్తించి, అడ్డగించింది. మరోవైపు వైమానిక దళం సహకారం కూడా లభించడంతో సముద్ర దొంగలపై విరుచుకుపడి వారి నుంచి పడవను స్వాధీనం చేసుకొంది. నవంబర్ 2 ఈ ఆపరేషన్ విజయవంతంగా పూర్తయింది. దీనిపై రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. 48 గంటల పాటు జరిగిన ఈ ఆపరేషన్‌ను భారత నేవీ విజయవంతంగా పూర్తి చేసింది. భారత వైమానిక దళం సకాలంలో అందించిన సహకారంతో సముద్ర దొంగల నుంచి నౌకను సురక్షితంగా విడిపించింది. సముద్రంలో సవాలు చేసే ముప్పులను ఎదుర్కోవడంలో నేవీ సామర్థ్యానికి ఇది నిదర్శనం. హిందూ మహాసముద్రంలో భద్రతకు భారత్ దృఢమైన సహకారం కొనసాగుతుందని మంగళవారం ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇటీవలి కాలంలో హిందూ మహాసముద్రంలో, గల్ఫ్ ఆఫ్ ఏడెన్ సమీపంలో సముద్ర దొంగల కదలికలు పెరగడంతో భారత నేవీ నిరంతర నిఘా కొనసాగిస్తూ అంతర్జాతీయ నౌకలకు రక్షణగా నిలుస్తోంది.



# పోటాపోటీగా కుబేరులు మస్క్, సోరస్ ఖర్చు!

**- అమెరికా మధ్యంతర ఎన్నికలకు మొదలైన పోలింగ్**



అగ్రరాజ్యం అమెరికా మధ్యంతర ఎన్నికలు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రతిష్టాత్మకంగా మారాయి. ఇప్పటి వరకు జరిగిన మధ్యంతర ఎన్నికల్లో 1094, 2002లో మాత్రమే కాంగ్రెస్‌లో అధికార పక్షం సీట్లను పెంచుకోగలిగింది. దీంతో అధికార రిపబ్లికన్లు ఈ ఎన్నికల్లో వెనకబడే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. మరోవైపు ఈసారి ప్రచార ఖర్చు భారీగా పెరిగిందని గణాంకాలు చెబుతున్నాయి. అమెరికా కుబేరులు ఎలాన్ మస్క్ (రిపబ్లికన్‌లకు మద్దతు),జార్జి సోరస్ (డెమోక్రాట్లకు మద్దతు) భారీగా వెచ్చించారు. ఈ ఎన్నికల్లో మొత్తంగా 12 బిలియన్ డాలర్లు (రూ.1.13 లక్షల కోట్లు) ఖర్చు చేసినట్లు 'ఓపెన్ సీక్రెట్స్' అనే "క్యాంపెయిన్ ఫైనాన్స్ పరిశీలన సంస్థ వెల్లడించింది. 2022లో జరిగిన మిడ్ టర్మ్ ఎన్నికలతో పోలిస్తే ఇవి 30% పెరిగినట్లు తెలిపింది. అక్టోబర్ మధ్య నాటికే 9.5 బిలియన్ డాలర్లను అభ్యర్థులు ఖర్చు చేశారు. ఇక బెన్నాన్ సెంటర్ ఫర్ జస్టిస్ ప్రకారం 40 మంది సంపన్నులు కలిపి 24 బిలియన్లను పార్టీలకు సమకూర్చారు. రాజకీయ పార్టీలు యాడ్లు. డిజిటల్ ప్రచారం కోసం 11,15 బిలియన్ డాలర్లు వెచ్చించినట్లు యాడ్ ఇంపాక్ట్ సంస్థ పేర్కొంది.

### మస్క్ ముందంజలో..

స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ వ్యక్తిగత స్థాయిలో అత్యధిక మొత్తం రిపబ్లికన్లకు విరాళంగా ఇచ్చిన వ్యక్తిగా రికార్డు నమోదు చేశారు. ఈయన 500 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.4 వేల కోట్లు) అందజేశారు. వీటిల్లో చాలా వరకు 'అమెరికా పీఏసీ' అనే పొలిటికల్ యాక్షన్ కమిటీకి వెళ్లాయి. అత్యధిక మొత్తం టెక్సాస్‌లో రిపబ్లికన్ సెనెట్ అభ్యర్థి కెన్ పాక్స్ టోన్‌కు చేరింది. బిలియనీర్ జెఫ్ఫస్ కూడా 100 మిలియన్ డాలర్లు విరాళం ఇచ్చారు.

మరో బిలియనీర్ జార్జి సోరస్ డెమోక్రటిక్ పార్టీకి అండగా నిలిచారు. ఆయనకు చెందిన సంస్థలు మొత్తం 102 మిలియన్ డాలర్లు (రూ.965 కోట్లు) సమకూర్చాయి. న్యూయార్క్ మాజీ మేయర్, బ్లూమ్ బెర్గ్ ఎల్పీ వ్యవస్థాపకుడు మైఖెల్ బ్లూమ్ బెర్గ్ కూడా 60 మిలియన్ డాలర్లను ఇచ్చారు.

ఇరు పార్టీలు విరాళాల్లో అత్యధిక భాగం సూపర్ పీఏసీ (పొలిటికల్ యాక్షన్ కమిటీ)ల ద్వారానే ప్రచారాలు, ఇతర కార్యక్రమాలకు ఖర్చుపెట్టాయి. అమెరికా ఫెడరల్ ఎలక్షన్ కమిషన్ గణాంకాల ప్రకారం అక్టోబర్ మధ్యనాటికి సూపర్ పీఏసీలే -5.5 బిలియన్ డాలర్లు వెచ్చించాయి.

### మొదలైన పోలింగ్

అమెరికాలో మధ్యంతర ఎన్నికల పోలింగ్ మొదలైంది. న్యూయార్క్, న్యూజెర్సీ, వర్జీనియా, మైన్, కెంటకీ, వెర్మాంట్, న్యూహ్యాంపైషైర్, ఇండియానా, కనెక్టికట్ రాష్ట్రాల్లో స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 6 గంటలకు ఓటింగ్ ప్రారంభమైంది. తొలి గంటల్లోనే ప్రజలు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. పోలింగ్ సమయం ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. భారత కాలమానం ప్రకారం బుధవారం (నవంబరు 4) తెల్లవారుజామున 5.30 గంటల నుంచి ప్రాథమిక ఫలితాలు వెలువడే అవకాశం ఉంది.

ప్రతినిధుల సభలోని మొత్తం 435 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. వారిని కాంగ్రెషనల్ జిల్లాలు ఎన్నుకుంటాయి. 100 సీట్ల సెనెట్లో మూడోవంతు .. అంటే 35 సీట్లకు పోలింగ్ జరుగుతోంది. వీటితో పాటు పలు రాష్ట్రాల గవర్నర్లు, రాష్ట్ర చట్టసభ సభ్యుల పదవులకు ఎన్నికలు జరుగుతున్నాయి. దాదాపు 21 కోట్ల మంది ఈ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

అమెరికాలో ద్రవ్యోల్బణ భయాలు, ఇరాన్‌తో యుద్ధం వంటి పరిణామాల నేపథ్యంలో ఈ ఎన్నికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ ఎన్నికల్లో డెమోక్రాట్లకే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నట్లు అత్యధిక సర్వేలు అభిప్రాయం వ్యక్తం చేశాయి. డెమోక్రాట్లు ఆధిక్యం సాధిస్తే.. చట్టసభల్లో అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాలను అడ్డుకునేందుకు వీలు లభిస్తుంది.

# ఉక్రెయిన్‌లోని సహాయ శిబిరంపై రష్యా భీకర దాడులు



రష్యా-ఉక్రెయిన్ మధ్య పరస్పర దాడులు తీవ్రరూపం దాలుస్తున్నాయి. సోమవారం దక్షిణ ఉక్రెయిన్ లోని ఓ సహాయ శిబిరంపై రష్యా సేనలు వైమానిక దాడులు చేశాయి. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోగా.. దాదాపు 20 మంది ఆచూకీ గల్లంతయ్యింది. శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికి తీయడానికి సహాయక బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. కొమిషువాఖా నివాస ప్రాంతంలోని ఓ పాఠశాలను తాత్కాలిక సహాయక కేంద్రంగా వినియోగిస్తున్నామని ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు. సోమవారం ఆ పాఠశాల భవనం సహా దాని సమీపంలోని మరో సహాయక కేంద్రంపైనా దాడులు జరిగినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. సామాన్య ప్రజలు ఆశ్రయం పొందుతున్న భవనాలపై కూడా రష్యా భీకర దాడులకు పాల్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్రిక్తతలను తగ్గించాలని గానీ, యుద్ధాలను ముగించాలని గానీ ఆ దేశం కోరుకోవట్లేదనడానికి ఇది మరో నిదర్శనమన్నారు. ఓవైపు తాము అమెరికాతో శాంతి చర్చలు జరపడానికి నిరంతరం కృషి చేస్తుంటే.. రష్యా మాత్రం తమ ప్రజల ప్రాణాలు తీస్తోందని జెలెన్‌స్కీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొమిషువాఖా ప్రాంతంలోనే కాకుండా దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ రష్యా దాడులకు పాల్పడిందని ఆరోపించారు. ఖార్కివ్ సరిహద్దు ప్రాంతంలో జరిగిన దాడుల్లో శీతలీకరణ కేంద్రాలు, గ్రీన్ హౌస్లు, నివాస భవనాలు దెబ్బతినగా.. 12 మంది తీవ్ర గాయాలపాలయ్యారని తెలిపారు. ఒడెసాలో డ్రోన్లు విరుచుకుపడడంతో గిడ్డంగులు, పలు నివాస భవనాలు దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు.

### డ్రోన్లతో సహాయక చర్యలకు ఆటంకం..

రష్యా దాడుల వల్ల కూలిపోయిన భవనాల శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీయడానికి సహాయక బృందాలు కృషి చేస్తున్నాయి. అదే సమయంలో రష్యా పలుమార్లు డ్రోన్లను ప్రయోగించడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం వాటిల్లినట్లు ఉక్రెయిన్ సైనిక అధికారులు వెల్లడించారు.

# గాల్లోనే రెండు హెలికాప్టర్లు ఢీ: ఒకరి మృతి

నేపాల్‌లోని పర్వత ప్రాంతంలో మంగళవారం ఉదయం ఘోర హెలికాప్టర్ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పర్వతం మౌంట్ ఎవరెస్ట్‌కు వెళ్లే మార్గంలోని సోలుఖుంబు జిల్లాలో రెండు హెలికాప్టర్లు ఢీకొన్నాయి. ఫెరిచే ప్రాంతంలోని ఒకే హెలిప్యాడ్‌పై ల్యాండ్ అయ్యేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ఫిష్‌టైల్ ఎయిర్.. ఎయిర్ డైనాస్టీ సంస్థలకు చెందిన హెలికాప్టర్లు ఒకదానికొకటి ఢీకొన్నట్లు ప్రాథమిక సమాచారం వెల్లడిస్తోంది.

ఈ ప్రమాదంలో ఓ పర్యాటకుడు ప్రాణాలు కోల్పోగా.. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పర్వత ప్రాంతంలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పర్యాటకుల రాకపోకలకు కీలకమైన ఈ ప్రాంతంలో రెండు హెలికాప్టర్లు ఒకేసారి ల్యాండింగ్‌కు ప్రయత్నించడం ప్రమాదానికి దారితీసినట్లు తెలుస్తోంది.

ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని వెంటనే హెలికాప్టర్ ద్వారా లుక్లాకు తరలించి చికిత్స అందించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే.. మృతుడి పూర్తి వివరాలు, గాయపడిన వ్యక్తి గుర్తింపు తదితర వివరాలను అధికారులు వెల్లడించాల్సి ఉంది. రెండు హెలికాప్టర్లు ఒకే సమయంలో హెలిప్యాడ్‌పై దిగేందుకు ప్రయత్నించిన క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఘటనపై పోలీసులు, సంబంధిత అధికారులు దర్యాప్తు చేపట్టారు.





## ఒమన్ తీరంలో నౌకపై దాడి: భారతీయుడు మృతి

ఒమన్ సముద్ర తీరంలో 14 మంది సిబ్బందితో వెళ్తున్న నౌకపై జరిగిన దాడిలో ఓ భారతీయ నావికుడు చనిపోయారు. సోమవారం దాడి జరగగా.. సిబ్బందిలో 13 మందిని ఒమన్ నేవీ కోస్ట్ గార్డ్ రక్షించింది. మృతుడిని గుజరాత్‌కు చెందిన గంధార్ నహీం అజీజ్‌గా గుర్తించారు. దాడి జరిగిన నౌక భారతీయ పతాకంతో ఉందని, దానిని మోటరైజ్డ్ సెయిలింగ్ వెస్సెల్ (ఎంఎస్‌వీ) గుర్తించామని కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ ఎక్స్‌లో తెలిపారు. నౌకపై దాడి జరిగిన తర్వాత అజీజ్ తీవ్రంగా గాయపడ్డాడని, కాసేపటికే ఆయన ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. మృతుడి కుటుంబానికి సంతాపం వ్యక్తం చేశారు.

ఇక ప్రాణాలతో బతికి బయటపడిన 13 మందితో పాటు అజీజ్ డెడ్‌బాడీని కూడా స్వదేశానికి రప్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, ఈ విషయంపై ఒమన్‌లోని భారతీయ ఎంబసీతో పాటు విదేశాంగ శాఖ అధికారులు స్థానిక అధికారులతో మాట్లాడుతున్నారని సోనోవాల్ తెలిపారు. మరోవైపు నౌకపై దాడిని విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. ఇరాన్-అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకూ 22 మంది భారతీయులు చనిపోయారని తెలిపింది. వారిలో 14 మంది నావికులు ఉన్నారని వెల్లడించింది. కాగా.. ఈ ఏడాది మే నెలలో కూడా ఒక భారతీయ నౌకపై ఒమన్‌లో దాడి జరిగింది. దీంతో అది సముద్రంలో మునిగిపోయింది.

## దుబాయ్‌లో 'వర్క్ ఫ్రం పార్క్'!



వర్క్ ఫ్రమ్ హోమ్, హైబ్రిడ్ వర్క్.. కరోనా తర్వాత ఈ పదాలు జాబ్ మార్కెట్లో తరచూ వినిస్తున్నాయి. ఇప్పుడు కొత్తగా 'వర్క్ ఫ్రమ్ పార్క్' పదం ట్రెండ్ అవుతోంది. ఈ తరహా సౌకర్యాన్ని దుబాయ్ అందుబాటులోకి తీసుకువచ్చింది. అల్ బర్వా పాండ్ పార్క్ ఈ హబ్ ఏర్పాటైంది. ఫ్రీలాన్సర్లు, ఇంటి నుంచి, హైబ్రిడ్ పద్ధతిలో విధులు నిర్వర్తిస్తోన్న ఉద్యోగులు ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా పనిచేసేలా చూసేందుకు ఈ 'వర్క్ ఫ్రమ్ పార్క్' కాన్సెప్ట్‌ను దుబాయ్ నగరపాలక సంస్థ ఆవిష్కరించింది. పార్క్‌లో కూర్చొని పనిచేయడానికి వైఫై, పవర్ సాకెట్లు అందుబాటులో ఉన్నాయి. బయటి గాలి, వేడి తగలకుండా అనుకూల వాతావరణం కావాలని కోరుకునేవారి కోసం పార్క్‌లోనే కొన్ని ఇండోర్ సౌకర్యాలను ఏర్పాటు చేశారు. అవి వాడుకోవాలంటే ఒకరోజుకు 50 దిర్హామ్‌లు ( దాదాపు రూ.1300) పెట్టి ఒక పాస్ తీసుకోవాల్సి ఉంటుంది. అలాకాకుండా మామూలుగా పార్కు వచ్చి పనిచేసుకునేవారు ఎలాంటి రుసుములు చెల్లించాల్సిన పనిలేదు. దుబాయ్ నగరపాలక సంస్థ, ఫ్లెక్సిబుల్ వర్క్ స్పేస్ ప్లాట్‌ఫామ్ లెట్స్ వర్క్, నిర్మాణ సంస్థ అమనా కలిపి ఈ ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకువచ్చాయి. ఉద్యోగులకు తగ్గట్టుగా అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్న 'వర్క్ ఫ్రమ్ పార్క్' విధానం దుబాయ్‌లోనే తొలిసారి అని తెలుస్తోంది. సోమవారం నుంచే దీని సేవలు అందుబాటులోకి వచ్చాయి.

# రో-కో, గిల్ రాకతో ఉత్సాహంగా భారత్

**- పేస్ దళంలో అనుభవ లేమి, భారమంతా బ్యాటర్లపైనే**

**- నేటి నుంచి కివీస్‌తో వన్డే సమరం**

న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్ ను 3-2తో గెలిచిన టీమ్ ఇండియా ఇప్పుడు వన్డే సిరీస్‌పై కన్నేసింది. ఐదు వన్డేల సిరీస్ బుధవారం ఆక్లాండ్‌లో జరిగే తొలి మ్యాచ్‌తో ప్రారంభం కానుంది. స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ ఆడతుండటంతో ఈ సిరీస్‌పై మరింత ఆసక్తి పెరిగింది. కోహ్లి, రోహిత్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రాకతో బ్యాటింగ్ ఆర్డర్ బలంగా కనిపిస్తోంది.

తొలిమ్యాచ్‌కు ముందు భారత వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ జట్టు బ్యాటింగ్ ఆర్డర్‌పై కీలక ప్రకటన చేశాడు. టాప్-4 బ్యాటర్ల స్థానాలు ఖరారయ్యాయని, ఐదు, ఆరు స్థానాల్లో మాత్రం పరిస్థితులకు అనుగుణంగా మార్పులు ఉంటాయని వెల్లడించాడు. కాగా ఈ సిరీస్‌లో తొలి మూడు మ్యాచ్‌లకు మాత్రమే గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. చివరి రెండు వన్డేల్లో వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ జట్టుకు నాయకత్వం వహించనున్నాడు.

భారత జట్టు టాప్-4 బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎలాంటి మార్పు ఉండదు. నాతో పాటు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్ తొలి నాలుగు స్థానాల్లో బ్యాటింగ్ చేస్తారు. ఐదు, ఆరు స్థానాల విషయంలో మాది ఫ్లెక్సిబుల్ విధానం. టాప్-4లో అందరూ కుడిచేతి వాటం బ్యాటర్లే ఉంటారు. కాబట్టి ఎడమచేతి వాటం బ్యాటర్ అవసరమైతే అక్షర్ పటేల్ ముందుకు వస్తాడు. మ్యాచ్ పరిస్థితులను బట్టి కేఎల్ రాహుల్ కూడా ముందుగా బ్యాటింగ్‌కు రావచ్చు. అందుకే ఆ రెండు స్థానాల్లో పరిస్థితులను బట్టి నిర్ణయాలు తీసుకుంటామని గిల్ వెల్లడించాడు. గతంలో మెడ నొప్పితో ఇబ్బందిపడిన గిల్.. ప్రస్తుతం పూర్తిగా కోలుకున్నట్లు స్పష్టం చేశాడు.

ఇప్పటి వరకు రెండు జట్లు మొత్తమ్మీద 123 సార్లు తలపడగా భారత్ 63, కివీస్ 52 మ్యాచ్‌ల్లో గెలుపొందాయి. ఏడు మ్యాచ్‌ల్లో పలితం తేలలేదు. ఒక మ్యాచ్ టైగా ముగిసింది. న్యూజిలాండ్ గడ్డపై మాత్రం ఆ దేశానిదే పై చేయి. న్యూజిలాండ్‌లో



భారత్ 45 వన్డేలు ఆడగా 14 మ్యాచ్‌ల్లో గెలిచింది. 26 మ్యాచ్‌లో ఓడిపోయింది. ఒక మ్యాచ్ టై అవ్వగా, నాలుగు మ్యాచ్‌ల్లో ఫలితం తేలలేదు.

## పేస్ దళంపై ఆందోళన

50 ఓవర్ల ఫార్మాట్‌కు సంబంధించి భారత జట్టుకు బౌలింగ్ విభాగం.. ప్రధానంగా పేస్ దళం ఆందోళన కలిగిస్తోంది. ఈ విభాగం బాధ్యతలను మోసే అర్షదీప్ సింగ్‌కు 18 వన్డేల్లో ఆడిన అనుభవం ఉంది. ఇక గుర్నూర్ బ్రార్, అన్షుల్ కాంబోజ్, ఆకిబ్ నబీ, యశ్ ఠాకూర్ అంతా కలిపి ఆడింది కేవలం 11 వన్డేలే. పైగా ఆ పేసర్లందరికీ న్యూజిలాండ్ గడ్డపై ఇదే తొలి సిరీస్ కావడం గమనార్హం. అనుభవజ్ఞుడైన పేసర్ మహ్మద్ సిరాజ్ (51 వన్డేలలో 77 వికెట్లు) వన్డే జట్టులో ఉన్నా..టెస్ట్ సిరీస్‌కు సన్నద్ధమయ్యేందుకు మొదటి మూడు వన్డేల తర్వాత అతడు వైదొలగనున్నాడు. మరోవైపు జట్టులో ఉన్న ఏకైక ఆల్‌రౌండర్ నితీష్ రెడ్డి కూడా తొలివన్డే తర్వాత.. టెస్ట్ మ్యాచ్‌ల సన్నాహకం కోసం వెళ్లనున్నాడు. అక్షర్ పటేల్, నమన్‌ధీర్, కుల్‌దీప్ యాదవ్‌లు స్పిన్ భారాన్ని మోయాల్సి ఉంటుంది.

## భారత తుదిజట్టు అంచనా:

రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, నమన్ ధీర్, కుల్దీప్ యాదవ్ / గుర్నూర్ బ్రార్, మహ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్

మరో పక్క మ్యాట్ హెన్రీ, జాకబ్ డఫీ, మాథ్యూ ఫిషర్, నాథన్ స్మిత్‌తో వంటి అనుభవజ్ఞులతో పాటు కైల్ జెమిసన్, డారెల్ మిచిల్ వంటి ఆల్‌రౌండర్లతో న్యూజిలాండ్ పేస్ దళం బలంగా కనిపిస్తోంది. కెప్టెన్ మైఖేల్ శాంట్నర్, అల్‌రౌండర్ బ్రేస్‌వెల్‌తో స్పిన్ విభాగం కూడా ఫరవాలేదు. టామ్ లాథమ్, హెన్రీ నికోలస్, విల్‌యంగ్, టిమ్ సైఫర్ట్‌కు తోడు అద్భుత ఫామ్‌లో ఉన్న గ్లెన్ ఫిలిప్స్‌తో బ్యాటింగ్ విభాగం కూడా బలంగానే కనిపిస్తోంది. దీంతో టీ 20 సిరీస్ మాదిరిగానే వన్డే సిరీస్ కూడా పోటాపోటీగా సాగే అవకాశం ఉంది.

## న్యూజిలాండ్‌కు గాయాల బెడద

కివీస్ జట్టు స్టార్ ఓపెనర్ డెవాన్ కాన్వే తొలి వన్డేకు దూరమయ్యాడు. ఆక్లాండ్‌లోని మంగళవారం ప్రాక్టీస్ సమయంలో గాయపడ్డ కాన్వే తొలి వన్డే మ్యాచ్‌కు దూరమయ్యాడు. అతడి స్థానంలో వికెట్ కీపర్ బ్యాటర్ టిమ్ సీఫెర్ట్ జట్టులోకి వచ్చే అవకాశం ఉందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే రచిన్ రవీంద్ర, మార్క్ చాప్‌మన్, విలియం ఓరూర్కీ, బెన్ సియర్స్ వంటి కీలక ఆటగాళ్లు వివిధ గాయాలతో వన్డే సిరీస్‌కు దూరమయ్యారు.



## భారత్-పాక్ మ్యాచ్ క్రేజే వేరు!

**- వన్డే వరల్డ్‌కప్ మ్యాచ్ టికెట్ల కోసం 84 లక్షల అభ్యర్థనలు**

క్రికెట్‌లో భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా ఉమ్మడిగా 2027 అక్టోబర్ 2 నుంచి నిర్వహించనున్న వన్‌డే వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్‌ల టికెట్ల కోసం పేర్లు నమోదు చేసుకోవడానికి ఐసీసీ అవకాశం కల్పించగా.. అభిమానుల నుంచి అపూర్వ స్పందన లభిస్తోంది. అక్టోబర్ 10న జొహానెస్‌బర్గ్ లోని వాండరర్స్ స్టేడియంలో చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ తలపడనున్నాయి. ఈ హైవోల్టేజ్ మ్యాచ్ టికెట్ల కోసం విపరీతమైన పోటీ నెలకొంది. స్టేడియం సీటింగ్ సామర్థ్యం 34,000 కాగా.. టికెట్ల కోసం ఏకంగా 84 లక్షల అభ్యర్థనలు వచ్చాయని ఐసీసీ తెలిపింది. ఇదే వాండరర్స్ స్టేడియంలో నవంబర్ 21న ఫైనల్ మ్యాచ్ జరగనుండగా.. టికెట్ల కోసం 79 లక్షల వినతులు వచ్చాయని వెల్లడించింది. వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ కంటే దాయాదుల పోరుకు ఎక్కువ క్రేజ్ ఉందనేది దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. 2026 నవంబర్ 21 వరకు ఐసీసీ అధికారిక టికెటింగ్ వెబ్‌సైట్‌లో అభిమానులు టికెట్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. డిమాండ్‌కు మించి దరఖాస్తులు వచ్చిన మ్యాచ్‌లకు లాటరీ విధానంలో టికెట్లను ఎంపిక చేసిన అభిమానులకు కేటాయించనున్నారు.

వరల్డ్ కప్‌లో టీమ్ ఇండియా షెడ్యూల్ (గ్రూప్ స్టేజీ)

అక్టోబరు 7 - భారత్ - ఆస్ట్రేలియా, అక్టోబరు 10 - భారత్ - పాకిస్థాన్, అక్టోబరు 14 - భారత్ - అఫ్గానిస్థాన్, అక్టోబరు 17 - భారత్ - క్వాలిఫయర్, అక్టోబరు 24 - భారత్ - జింబాబ్వే.

## టెస్ట్ సిరీస్‌కు ముందు ఫామ్‌లోకి యశస్వి

టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ ఫామ్ అందుకున్నాడు. వరుస వైఫల్యాలతో ఇబ్బందిపడుతున్న ఈ ఎడమచేతి వాటం బ్యాటర్.. ఇండియా ఏ తరఫున అదరగొట్టాడు. న్యూజిలాండ్ ఏతో జరిగిన రెండో అనధికారిక టెస్టులో అజేయ శతకంతో చెలరేగాడు. నాలుగో రోజు మంగళవారం ఆట ముగిసే సమయానికి 162 బంతుల్లో 155 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఇందులో 15 ఫోర్లు, 5 సిక్సర్లు ఉన్నాయి. న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌కు ముందు సెలెక్టర్లకు గట్టి సందేశం పంపాడు. ఇటీవల కాలంలో జైస్వాల్ ఫామ్‌పై ఆందోళనలు వ్యక్తమవుతున్న సంగతి తెలిసిందే. జూన్‌లో అఫ్గానిస్థాన్‌పై వన్డే సెంచరీ చేసిన తర్వాత ఎనిమిది ఇన్నింగ్స్‌ల్లో కలిపి కేవలం 160 పరుగులే చేశాడు. ఇందులో రెండు డకౌట్లు కూడా ఉన్నాయి. న్యూజిలాండ్ ఏతో రెండో అనధికారిక టెస్టు తొలి ఇన్నింగ్స్‌లోనూ ఫ్రేజర్ షీట్ బౌలింగ్‌లో నాలుగు బంతులకే యశస్వి డకౌటయ్యాడు. దీంతో అతడి ఫామ్‌పై విమర్శలు వచ్చాయి. అయితే రెండో ఇన్నింగ్స్‌లో భారీ శతకంతో వాటన్నింటికీ బ్యాట్‌తోనే సమాధానం చెప్పాడు.



నవంబర్ 19 నుంచి న్యూజిలాండ్-భారత్ రెండు టెస్టుల సిరీస్ ప్రారంభం కానుంది. దీనికి ముందు జైస్వాల్ ఫామ్‌లోకి రావడం భారత జట్టుకు ఊరటనిచ్చే అంశం. న్యూజిలాండ్ గడ్డపై టెస్టు సిరీస్‌లో భారత జట్టుకు జైస్వాల్ కీలకంగా మారే అవకాశం ఉంది. కివీస్‌తో టెస్టుల్లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి అతడు ఓపెనర్‌గా దిగనున్నాడు.



## అంతర్జాతీయ క్రికెట్‌కు మ్యాక్స్‌వెల్ వీడ్కోలు

ఆస్ట్రేలియా విధ్వంసకర ఆల్‌రౌండర్ 38 ఏళ్ల మ్యాక్సీ గ్లెన్ మ్యాక్స్‌వెల్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించాడు. 'ది బిగ్ షో'గా అభిమానులు ముద్దుగా పిలుచుకునే మ్యాక్స్‌వెల్ 14 ఏళ్ల పాటు ఆసీస్ జట్టుకు ప్రాతినిధ్యం వహించి.. ఎన్నో అద్భుత విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. 149 వన్డేలు, 130 టీ20లు, 7 టెస్టులు ఆడిన అతడు.. 2015 వన్డే ప్రపంచకప్, 2021 టీ20 ప్రపంచకప్, 2023 వన్డే ప్రపంచకప్ విజేతగా నిలిచిన ఆస్ట్రేలియా జట్లలో సభ్యుడిగా ఉన్నాడు. 25 జూన్ 2న వన్డే క్రికెట్‌కు వీడ్కోలు పలికిన మ్యాక్సీ.. 2026 ఫిబ్రవరిలో ఒమన్‌తో జరిగిన టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లో చివరిసారిగా అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. మరోవైపు ఫస్ట్‌క్లాస్, లిస్ట్-ఏ క్రికెట్‌కు కూడా మ్యాక్స్‌వెల్ ఇప్పటికే రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తనదైన వినూత్న షాట్లు, మెరుపు ఇన్నింగ్స్‌లతో క్రికెట్ ప్రపంచాన్ని అలరించిన 'ది బిగ్ షో' అంతర్జాతీయ ప్రయాణానికి తెరపడింది. అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమైనా.. ఫ్రాంచైజీ క్రికెట్‌లో మ్యాక్స్‌వెల్ తన ఆటను కొనసాగించనున్నాడు.

## యూరప్ టూర్‌కు నిధులివ్వని సాయ్

**- సొంత ఖర్చులతో ఆడిన షట్లర్లు**

అంతర్జాతీయ వేదికపై దేశం కోసం పతకాలు సాధిస్తున్న భారత బ్యాడ్మింటన్ స్టార్లకు ఊహించని ఇబ్బందికర పరిస్థితి ఎదురైంది. యూరోపియన్ బ్యాడ్మింటన్ టూర్ లో భారత షట్లర్లు మెరుగైన ప్రదర్శన చేశారు. స్టార్ ఆటగాళ్లు పీవీ సింధు, లక్ష్య సేన్ పతకాలు సాధించి సత్తా చాటారు. అయితే, ఈ టూర్‌కు సంబంధించి తాజాగా వెలుగులోకి వచ్చిన ఓ కీలక విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. యూరప్ పర్యటనలో ఆటగాళ్ల ప్రయాణం, ఆహారం, వసతి ఖర్చుల కోసం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ఏఐ-సాయ్) నిధులు విడుదల చేయకపోవడంతో పలువురు షట్లర్లు సొంత డబ్బులతో టోర్నీల్లో పాల్గొనాల్సి వచ్చింది. పీవీ సింధు, లక్ష్యసేన్ సహా పలువురు ప్లేయర్లు నాలుగు టోర్నీల యూరప్ పర్యటనలో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయినప్పటికీ అద్భుత ప్రదర్శనలతో టైటిళ్లు సాధించి సత్తాచాటారు.

ఫిన్లాండ్, డెన్మార్క్, ఫ్రాన్స్, జర్మనీల్లో జరిగిన నాలుగు టోర్నీలకు భారత బ్యాడ్మింటన్ బృందం హాజరైంది. అయితే ఈ పర్యటనకు సంబంధించి ఎస్ఏఐ నిధులు విడుదల చేయలేదు. అక్టోబర్ 6న ఫిన్లాండ్‌లోని వాంటాలో ప్రారంభమైన ఆర్కిటిక్ ఓపెన్‌కు కొద్ది రోజుల ముందే ఈ విషయాన్ని ప్లేయర్లకు తెలియజేసినట్లు సమాచారం. దీంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకునేందుకు కూడా తగిన సమయం లేకుండా పోయింది. ఒలింపిక్ పతక విజేత, బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు కూడా ఈ పరిణామంపై ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఫ్రెంచ్ ఓపెన్‌లో ఫైనల్‌కు చేరిన ఆమె.. కొన్ని ఖర్చులను సొంతంగా భరించాల్సి వచ్చిందని తెలిపింది. నిధుల రాలేదని టోర్నీలో పాల్గొనకుండా ఉండలేం కదా అని వెల్లడించింది. ఈ టోర్నీ ఆరంభంలో జరిగిన ఫ్రెంచ్ ఓపెన్‌లో ఆమె ఫైనల్‌కు చేరిన సంగతి తెలిసిందే. ఇక జర్మనీలో జరిగిన హైలో ఓపెన్లో పీవీ సింధు, లక్ష్యసేన్ విజేతలుగా నిలిచారు.



చైతన్య రథం
# సినిమా
బుధవారం 4 నవంబరు 2026 X

## ‘రామాయణ’ ఐమాక్స్ ట్రైలర్ విడుదల





రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, సీతగా సాయి పల్లవి నటించిన భారీ బడ్జెట్ చిత్రం ‘రామాయణ’. నితీష్ తివారి దర్శకత్వంలో నమిత మల్హోత్రా నిర్మించారు. ఈ నెల 5న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్న పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులు ఆతురతగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలపై ప్రశంసలు, విమర్శలు రెండు వచ్చాయి. తాజాగా ఈ సినిమా ఐమాక్స్ ట్రైలర్‌ను నిర్మాతలు విడుదల చేశారు. సరికొత్త హంగులతో రూపొందిన ఈ సినిమా ట్రైలర్ విజువల్ గా అత్యంత గ్రాండ్‌గా ఉండి విపరీతంగా ఆకట్టుకుంటోంది.

## హారర్ థ్రిల్లర్‌తో వస్తున్న ‘ఓజీ’ విలన్




పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన ‘ఓజీ’ సినిమాలో విలన్‌గా మెప్పించి తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ మరోసారి టాలీవుడ్‌ను పలకరించేందుకు సిద్ధమవుతున్నారు. ‘ఓజీ’లో ప్రతినాయకుడిగా కనిపించి ఆకట్టుకున్న ఆయన.. ఈసారి పూర్తి భిన్నమైన పాత్రతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. తాను ప్రధాన పాత్రలో నటిస్తున్న హారర్ థ్రిల్లర్ ‘రూహ్’తో మరోసారి తెలుగు ప్రేక్షకుల ముందుకు రానున్నారు. మయాంక్ శర్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికరమైన పోస్టర్‌ను చిత్ర బృందం తాజాగా విడుదల చేసింది. హారర్ నేపథ్యంలో సాగే ఈ సినిమా ద్వారా ఇమ్రాన్ మరో కొత్త జానర్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. ఇందులో నటించడంతో పాటు సంగీతం విషయంలోనూ ఇమ్రాన్ ప్రత్యేకంగా భాగం కానున్నట్లు వెల్లడించారు. ‘రూహ్’ ఆయన కెరీర్‌లో ప్రత్యేకమైన ప్రాజెక్ట్‌గా నిలవనుందని పేర్కొన్నారు. సినిమా వార్తలు ఈ చిత్రాన్ని కేవలం హిందీలోనే కాకుండా తెలుగు, తమిళ భాషల్లోనూ డబ్బింగ్ చేసి విడుదల చేయాలని మేకర్స్ నిర్ణయించారు. ‘ఓజీ’ సినిమాలో విలన్‌గా మెప్పించిన ఇమ్రాన్.. ఈసారి హీరోగా హారర్ కథతో ఎలాంటి అనుభూతిని అందిస్తారో అని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## గేమింగ్ రంగంలోకి మహేష్



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు మరో కొత్త రంగంలోకి అడుగు పెట్టారు. ముంబైకి చెందిన ఇంటరాక్టివ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ షార్ట్ గన్ గేమ్స్‌లో వ్యూహాత్మక పెట్టుబడిదారుగా చేరారు.దీంతో మహేష్ బాబు వ్యాపార ప్రయాణంలో మరో ఆసక్తికరమైన అధ్యాయం మొదలైంది. ఈ భాగస్వామ్యంలో భాగంగా షార్ట్ గన్ గేమ్స్ ‘టేక్‌డౌన్: జెనెసిస్’ పేరుతో ఓ యాక్షన్ అడ్వెంచర్ గేమ్‌ను అభివృద్ధి చేయనుంది. ఈ గేమ్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, విడుదల తేదీ వంటి అంశాలు ఇంకా వెల్లడించలేదు. అలాగే మహేష్ బాబు ఈ సంస్థలో ఎంత మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టారనే విషయాన్ని కూడా సంస్థ అధికారికంగా ప్రకటించలేదు. సినిమాలతోపాటు ఇతర వ్యాపార రంగాలపై ఆసక్తి చూపిస్తున్న మహేష్ బాబు.. ఇప్పుడు గేమింగ్ పరిశ్రమలోకి రావడం ఆసక్తికరంగా మారింది. ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న గేమింగ్ మార్కెట్‌లో ఈ భాగస్వామ్యం ఎలాంటి ఫలితాలను అందిస్తుందో చూడాలి. ముఖ్యంగా ‘టేక్‌డౌన్: జెనెసిస్’ గేమ్‌కు మహేష్ బాబు భాగస్వామ్యం ఎంతవరకు గుర్తింపును తీసుకొస్తుందనేది ఆసక్తిగా మారింది.

## పైరసీ నుంచి ‘రామాయణ’కు రక్షణ

**- బాంబే హైకోర్టు కీలక ఆదేశాలు**



నితీష్ తివారీ దర్శకత్వంలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ‘రామాయణ’ చిత్రానికి పైరసీ ముప్పు లేకుండా బాంబే హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పైరసీ నుంచి రక్షణ కల్పించాలంటూ గాడ్‌పవర్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు ఈ ఆదేశాలిచ్చింది. అత్యంత భారీ వ్యయంతో నమిత మల్హోత్రా ఈ చిత్రాన్ని నిర్మించారు. పైరసీ కారణంగా సినిమా హక్కులకు, ఆదాయానికి నష్టం వాటిల్లకుండా రక్షణ కల్పించాలని కోరుతూ నిర్మాణ సంసథ& దాఖలు చేసినప పిటిషన్‌ను విచారించిన జస్టిస్ మాధవ్ జమ్దార్ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. సినిమా దృశ్యాలను అక్రమంగా రికార్డు చేయడం, వాటిని ఇంటర్నెట్‌లో అప్‌లోడ్ చేయడం, అనధికారికంగా స్ట్రీమింగ్ చేయడంపై న్యాయస్థానం నిషేధం విధించింది. సినిమా కంటెంట్‌ను అక్రమంగా ప్రసారం చేసే వెబ్‌సైట్లు, మిర్రర్ సైట్లను గుర్తించి తొలగించాలని ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు, సోషల్ మీడియా సంస్థలకు స్పష్టం చేశారు. పైరసీకి సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత లింకులను బ్లాక్ చేయడం, కంటెంట్‌ను తొలగించడం వంటి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**రెండు భాగాలకు రూ.4వేల కోట్ల వ్యయం..**

పిటిషన్‌పై విచారణలో ‘రామాయణ’ నిర్మాణ వ్యయం కూడా చర్చకు వచ్చింది. సినిమా తొలి భాగం కోసం సుమారు రూ.2 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు నిర్మాతలు కోర్టుకు వివరించారు. రెండు భాగాలకు కలిపి మొత్తం రూ.4 వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించినట్లు వెల్లడించారు. ఇంతటి భారీ ప్రాజెక్ట్ కావడంతో పైరసీ వల్ల కలిగే నష్టాన్ని నివారించడం అత్యంత కీలకమని మేకర్స్ భావిస్తున్నారు. ప్రివ్యూల సమయంలోనూ కఠినమైన నిబంధనలు అమలు చేసినట్లు నిర్మాతలు తెలిపారు. అయినప్పటికీ, రెండు ట్రైలర్లను కొందరు రహస్యంగా రికార్డు చేసి సోషల్ మీడియాలో షేర్ చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. భవిష్యత్తులోనూ ఇలాంటి ఘటనలు పునరావృతమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సినిమా కంటెంట్‌కు డిజిటల్ రక్షణ కల్పించేలా హైకోర్టు ఆదేశాలు జారీ చేయడం చిత్ర బృందానికి ఊరటనిచ్చింది. ఈ కేసులో తదుపరి విచారణ డిసెంబర్ 16న జరగనుంది.

## నా పేరుతో.. నాకు తెలియకుండానే ఖాతా!

**- అత్యంత ప్రమాదకరంగా ఏఐ: రితికా సింగ్**



కృత్రిమ మేధ (ఏఐ) అత్యంత ప్రమాదకరంగా మారిందని యువ నటి రితికా సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆమె పేరుతో కొందరు సోషల్ మీడియాలో ఖాతాలు ఓపెన్ చేసి, ఏఐ సాంకేతికతో ఆసభ్యకర ఫొటోలు క్రియేట్ చేసి వాటిని పోస్ట్ చేస్తున్నారు. దీనిపై ఆమె స్పందిస్తూ, ఫేస్ బుక్‌లో తన పేరుమీద ఒక పేజీ ఓపెన్ చేసి, సబ్‌స్క్రిప్షన్ కింద నెలకు రూ.400 వసూలు చేస్తున్నారని తెలిసిందన్నారు. ఈ విషయంలో నా అభిమానులు జాగ్రత్తగా ఉండాలి. ఇన్‌స్టాగ్రామ్‌లో మాత్రమే నాకు ఖాతా ఉంది. అందులోనే నాకు సంబంధించిన సమాచారం పోస్ట్ చేస్తున్నాను. కానీ, ఫేస్ బుక్‌లో నా పేరుమీద పేజీ ప్రారంభించి, నెలకు రూ.400 మంత్లీ సబ్ స్క్రిప్షన్ వసూలు చేస్తున్నట్టు నా దృష్టికి వచ్చింది. పైగా ఈ పేజీలో ఏఐతో సృష్టించిన అసభ్యకర ఫొటోలు, వీడియోలను పోస్ట్ చేస్తున్నారు. ఇది నన్ను అవమానించే స్థాయికి చేరింది. ఏఐ సాంకేతికత అభివృద్ధి నమ్మశక్యం కానిది. ఇది అత్యంత ప్రమాదకరంగా మారింది. ఒక వ్యక్తి ప్రతిష్టను దెబ్బతీసేలా వీడియోలు సృష్టిస్తున్నారు. నా కుటుంబ సభ్యులు లేదా స్నేహితులు చూసినా కూడా అది నేను కాదని గుర్తుపట్టలేనంతగా ఉన్నాయి. ఈ నిజాన్ని అందరికీ తెలియజెప్పాలనే ఈ వీడియో పోస్ట్ చేస్తున్నాను. సోషల్ మీడియాలో నా పేరు మీద ఏదైనా ఖాతాలున్నా, అసభ్యకర ఫొటోలు, వీడియోలు కనిపించినా వాటిని నమ్మొద్దు. దయచేసి ఆ పేజీని రిపోర్ట్ చేసి వాటిని తొలగించడంలో మాకు సహకరించండి’ అని విజ్ఞప్తి చేశారు.

**టైగర్ ష్రాఫ్‌పై కాల్పుల కేసు:**

## మరో యువతి అరెస్ట్

బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్‌పై కాల్పుల కేసుకు సంబంధించి ముంబయి క్రైమ్ బ్రాంచ్ పోలీసులు హర్యానాలోని కర్నాల్‌కు చెందిన 22 ఏళ్ల యువతిని అరెస్టు చేశారు. దీంతో ఇప్పటివరకు అరెస్టయిన వారి సంఖ్య 13కు చేరింది. అరెస్టయిన యువతిని సునేహా పండిట్‌గా గుర్తించారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన రాధ, బబిత తర్వాత నిందితుల జాబితాలో చేరిన మూడో మహిళ ఈమె. గతంలో అరెస్టయిన ఇద్దరు మహిళలు నిందితులకు ఆయుధాలు సరఫరా చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. నేర కార్యకలాపాల్లో సునేహా పండిట్ కూడా భాగస్వామిగా ఉన్నట్లు క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తులో గుర్తించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో నవంబర్ 1న హర్యానా పోలీసుల సహకారంతో కర్నాల్‌లో ఆమెను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. ఈ కేసులో మరిన్ని వివరాల కోసం దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

అక్టోబర్ 18న జుహుప్రాంతంలోని ఓ ఫుట్బాల్ మైదానం నుంచి కారులో వెళుతుండగా.. ముగ్గురు దుండగులు బైక్‌పై వచ్చి టైగర్ కారుపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో నటుడికి స్వల్ప గాయాలు కాగా.. ఆయన డ్రైవర్, ఉమేశ్ అనే ఓ అభిమాని తీవ్రంగా గాయపడ్డారు.దుండగులు మరో బాలీవుడ్ స్టార్‌ను కూడా టార్గెట్ చేశారని.. అక్కడ భద్రత ఎక్కువగా ఉండటంతో ప్లాన్ మార్చి టైగర్‌పై కాల్పులకు పాల్పడ్డారని విచారణలో తేలింది.

## ఇలాగే యవ్వనంతో ఆరోగ్యంగా ఉండాలి

**- షారుక్‌కు ప్రముఖుల జన్మదిన శుభాకాంక్షలు**

ప్రముఖ బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్ 61వ పుట్టినరోజు సందర్భంగా సినీ ప్రముఖులు ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. వీరిలో స్నేహితులు, సహనటులు, సినీ పరిశ్రమకు చెందిన పలువురు ఉన్నారు. వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ షారుక్ కూడా వీడియో విడుదల చేశారు.



హ్యాపీ బర్త్ డే షారుఖ్.. మీరు ఎల్లప్పుడూ సంతోషంగా, ఇలాగే యవ్వనంగా ఉండాలి కింగ్. ఇదే నా కోరిక – సల్మాన్ ఖాన్

పుట్టినరోజు శుభాకాంక్షలు కింగ్. మీతో కలిసి డ్యాన్స్ చేసే ఆ రోజు కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను – కరీనా కపూర్

నా మిత్రుడు, సహ నటుడు, వ్యాపార భాగస్వామి షారుక్‌కి జన్మదిన శుభాకాంక్షలు. ప్రపంచానికి నువ్వు కింగ్‌వి. అయినా ఎంతో సాధారణంగా ఉంటావు. ఇన్నేళ్ల ఈ స్నేహంలో.. మీతో చాలా జ్ఞాపకాలు ఉన్నాయి. మా ప్రేమాభిమానాలు మీకు ఎప్పుడూ ఉంటాయి– జుహి చావ్లా

ఫొటోతో పాటు.. స్నేహం కూడా పాతదే. పుట్టినరోజు శుభాకాంక్షలు షారుక్– అజయ్ దేవ్ గణ్

భాయ్.. మా అందరి హృదయాల్లో ఎప్పటికీ నువ్వే కింగ్‌వి. నవ్వులు, ప్రేమతో నీ పుట్టినరోజు ఆనందంగా సాగాలి. త్వరలో రానున్న ‘కింగ్’ బ్లాక్‌బస్టర్ కావడం ఖాయం. డిసెంబర్ 24న థియేటర్లలో ఆ మ్యాజిక్ చూసేందుకు ఎదురుచూస్తున్నా. లవ్ యు.. – రితేశ్ దేశముఖ్

జన్మదిన శుభాకాంక్షలు షారుక్. నా ఫేవరెట్ బాజీగర్. ప్రతిసారీ మనసులు గెలుచుకుంటూనే ఉంటావు. నీకు అంతులేని ప్రేమ, ఆనందం, మంచి ఆరోగ్యం లభించాలి – శిల్పా శెట్టి